
www.andhrajyothy.com srikakulam

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



16

శ్రీకాకుళం

ఆదివారం 13 ఆగస్టు 2017

నగరానికి.. ఎన్నికళ

శ్రీకాకుళం నగరానికి ఎన్నికల కళ వస్తోందా? దీర్ఘకాలికంగా ప్రత్యేకాధికారుల పాలనలో సాగుతున్న పురపాలక సంఘాలు, కార్పొరేషన్లకు సత్వరం ఎన్నికలు నిర్వహించే దిశగా ప్రభుత్వం యోచిస్తోందా? రాజకీయ పార్టీల సమావేశాలు.. వ్యూహాలు ఈ ప్రశ్నలకు ఊతమిస్తున్నాయి. స్థాయి పెరిగిన శ్రీకాకుళం కార్పొరేషన్, రాజాం నగర పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. తొలిసారి మేయర్ స్థానం చేజిక్కించుకునే దిశగా ప్రధాన పార్టీలు టీడీపీ, వైసీపీ రంగం సిద్ధం చేసుకుంటున్నాయి.

\- శ్రీకాకుళం సిటీ

- రంగం సిద్ధమవుతోందని ప్రచారం
- అప్రమత్తమైన ప్రధాన రాజకీయ పార్టీలు
- ఏర్పాట్లలో తలమునకలైన యంత్రాంగం



శ్రీకాకుళం నగరం

14 లో

నీటిలో తలుపులు గాలిలో ఆశలు!

ఓవైపు ఆధునికీకరణ మంత్రం జపిస్తున్నారు. మరోవైపు రైతులకు బెంగ లేదంటున్నారు. కానీ ఆ ఏడు మండలాల రైతులు ఎప్పుడూ ధైర్యంగా సాగుకు సిద్ధమైంది లేదు. ఆ 40 వేల ఎకరాల్లో ఒడుదొడుకులకు తావులేకుండా పంట పండింది లేదు. తలుపులు లేవు. సిబ్బంది లేరు. వచ్చిన నీరు వచ్చినట్టుగానే చేతినుంచి జారిపోతోంది. ఏటా ఖరీఫ్‌లూ...రబీలు వెళ్లిపోతున్నా.. బెంగ తీరడం లేదు. ఇదీ నారాయణపురం ఆనకట్టపై ఆధారపడిన అన్నదాతల దుస్థితి. - సంతకవిటి

14 లో

- దయనీయ స్థితిలో నారాయణపురం ఆనకట్ట
- కుడి, ఎడమ కాలువల పరిధిలో సాగు ప్రశ్నార్థకం
- ఆందోళనలో అన్నదాతలు
- వేధిస్తున్న సిబ్బంది కొరత
- నిర్వహణ లోపం
- పట్టించుకోని యంత్రాంగం



నారాయణపురం ఆనకట్ట (ఇన్‌సెట్‌లో) దెబ్బతిన్న తలుపులు

తప్పిన ముప్పు



ఆంధ్రా-ఒడిశా సరిహద్దులోని గుడ్డిభద్ర వద్ద శనివారం ప్రైవేటు బస్సు అదుపు తప్పి పొలాల్లోకి దూసుకుపోయింది. 20 మంది గాయపడ్డారు. అదృష్టవశాత్తూ ఎటువంటి ప్రాణనష్టం సంభవించలేదు.

3లో

ఇంకా బలగాల నీడలోనే...

వంశధార పనులు యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నారు. స్థానికుల నుంచి ఎటువంటి ప్రతిఘటనా లేకపోయినా...పోలీసు బందోబస్తు కొనసాగుతోంది. నిర్వాసిత గ్రామాల్లో ఇప్పటికీ పెద్ద సంఖ్యలో పోలీసులు మోహరించారు. తులగాంలో సీపీఎం నాయకులను అదుపులోకి తీసుకోవాలని ఎస్ఐ వెంకటేశ్వరరావు ప్రయత్నించారు. స్థానికులు ఆయనను అడ్డుకోవడంతో వెనుదిరిగారు.

2 లో



కుడి.. ఎడమైతే!

నేడు లెఫ్ట్‌హ్యాండర్స్ డే

ఎడమ చేతి రాతగాళ్ల స్టైలే వేరు..

గొప్పవాళ్లుగా స్థిరపడతారని నానుడి



ఎడమచేతితో రాస్తున్న స్వాతి

(పాత శ్రీకాకుళం)

సహజంగా ఏ పనైనా చేసేందుకు కుడి చేతికే ప్రాధాన్యం ఇస్తారు. అయితే కొందరు మాత్రం ఎడమ చేతిని వినియోగిస్తూ ప్రత్యేకంగా కనిపిస్తారు. అలాగే ఎడమ చేతితో రాసేవారినీ చూస్తుంటాం. అయితే ఇవన్నీ వారి చిన్నతనం నుంచి వచ్చే అలవాట్లే. ఇవి వారు పెద్ద వారైనా అలాగే ఉంటాయి. కొంత మంది ఎడమ చేతితో రాయడం, భోజనం చేయడం, పనులు చేయడం వంటివి చూస్తుంటాం. ఇవి కొంతమందికి చక్కగా అబ్బుతాయి. మరి కొంతమందికి కుడిచేతికి ఏదైనా ప్రమాదవశాత్తు గాయాలైతే వారు ఎడమ చేతితో పని చేయాల్సి వస్తుంది. అయితే ఎడమ చేతితో పనులు చేయడం, రాసే వారు అదృష్టవంతులవుతారని, ఎన్నో సందర్భాల్లో వారు గర్వించదగ్గ విజయాలను సాధిస్తారని పెద్దల నుంచి వింటుంటాం. రాతల్లో, చేతల్లో ఎడమచేయి వాటంవారు ప్రపంచంలో ఎందరో ప్రముఖులు ఉండడం విశేషం.

వీరిలో అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్, క్రికెట్‌లో ప్రపంచ రికార్డులు సృష్టించిన సచిన్ టెండూల్కర్, రవిశాస్త్రి, సౌరవ్ గంగూలీ, సినీస్టార్ బిగ్‌బాస్‌గా పేరుపొందిన అమితాబచ్చన్, తెలుగు సినిమాల్లో ప్రముఖ సినీనటులు స్వర్గీయ సూర్యాకాంతం, సావిత్రి ఇలా పలు రంగాల్లో రాణించిన వారు ఎందరో ఉన్నారు.

● భోజనానికే కుడిచేతిని ఉపయోగిస్తాను



నా చిన్నతనం నుంచి ఎడమ చేతిని ఉపయోగించడం వల్ల అది అలవాటుగా మారింది. ఒక్క భోజనం తప్పించి మిగతా పనులన్నీ ఎడమ చేతితో చేస్తాను. ముగ్గులు వేయడం, రాయడం ఇతరత్ర కార్యకలాపాలు ఎడమ చేతితోనే చేయడం అలవాటుగా మారింది. శుభకార్యాల్లో జాగ్రత్తపడుతూ కుడిచేత్తో నెమ్మదిగా కొన్ని పనులు చేస్తుంటాను. మా నానమ్మ సావిత్రమ్మ కూడా ఎడమ చేతితోనే రాసేవారు, పనిచేసే వారు.

బుడుమూరు స్వాతి, బ్యూటీషియన్ పుణ్యపువీధి

● ఇబ్బందులు..

హిందూ సంప్రదాయంలో ఎడమచేతిని ఉపయోగించి పనులు చేస్తే అశుభంగా భావిస్తుంటారు. శుభకార్యాల్లో ఎడమ చేతి తో పనులు చేస్తే పెద్దల నుంచి ఇబ్బం దులు ఎదుర్కొంటారు. అలాంటప్పుడు ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు చేసుకుంటారు. ఎడమ చేయి అలవాటు ఉన్నవాళ్లు పెద్దలు ఎంత మందలించినా రాయడం, తినడం, వస్తువులు అందుకోవడం తదితర పనులన్నీ వారి అలవాటు ప్రకారం చేస్తూ ఉంటారు.



ఎడమచేతితో రాస్తున్న అన్నదమ్ములు అక్షయ్, లోకేష్

● పరీక్షలు కూడా ఎడమచేతితోనే రాస్తాం.

మా ఇద్దరు అన్నదమ్ములు ఇద్దరం ఎడమ చేతితోనే పరీక్షలు రాస్తుంటాం. ఏపని చేసినా ఎడమ చేతితోనే చేస్తుంటాం. గత కొన్నేళ్ల వరకూ ఎడమ చేతితోనే భోజనం చేసే వాళ్లం. ప్రస్తుతం కుడిచేత్తోనే తింటున్నాం.

బి. అక్షయ్, బి. లోకేష్, విద్యార్థులు

న్యాయం కోసం పోరాడుదాం

వంశధార నిర్వాసితులతో మానవ హక్కుల వేదిక ఉపాధ్యక్షుడు జగన్నాథం

హిరమండలం: వంశధార నిర్వాసితులకు న్యాయం జరిగేలా న్యాయం స్థానం ద్వారా పోరాడతామని మానవ హక్కుల వేదిక ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ఉపాధ్యక్షుడు కేవీ జగన్నాథం పేర్కొన్నారు. మండలంలోని వంశధార ముంపు గ్రామాలైన గార్లపాడు, దుగ్గుపురం, పాడలి తదితర గ్రామాల్లో ఆయన శనివారం పర్యటించి నిర్వాసితులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాసితులు మాట్లాడుతూ, సమస్యలు పరిష్కరించకుండా పోలీసు బందోబస్తు మధ్య పనులు ఎలా చేస్తున్నారన్నారు. అధికారులను ప్రశ్నించేందుకు వెళ్తే రెవెన్యూ అధికారులతో మాట్లాడండి అని తీసుకు వెళ్లి అన్యాయంగా అరెస్టులు చేసి కేసులు నమోదు చేశారని వాపోయారు. దీనిపై స్పందించిన జగన్నాథం మాట్లాడుతూ నష్టపరిహారాల పంపిణీ సమయంలో అధికారులు అక్రమాలకు పాల్పడటం, పక్షపాత వైఖరి కారణంగానే నేడు సమస్యలు ఉత్పన్నమయ్యాయన్నారు. గ్రామాల్లో పోలీసులను మోహరించి ప్రభుత్వం నిర్వాసితులను భయాందోళనకు గురిచేయడం అప్రజాస్వామికమన్నారు. 2013 ఆర్‌అండ్‌ఆర్ చట్టం ప్రకారం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అత్యున్నత న్యాయ స్థానం రిజర్వాయర్ పనులు పలు గ్రామాల్లో యథావిధిగా కొనసాగించాలని సూచించినప్పటికీ కోర్టు ఆదేశాలను దిక్కరిస్తు పనులు చేయడం సరికాదన్నారు. ఈయనతోపాటు చౌదరి లక్ష్మణరావు తదితరులున్నారు.



నిర్వాసితుల నుంచి సమస్యలు తెలుసుకుంటున్న జగన్నాథం

తీవ్రవాదుల్లా చూస్తున్నారు..

ఇదిలా ఉండగా గ్రామాలకు వచ్చే వారిని అడ్డుకుని వివరాలు సేకరిస్తున్నారు. దీంతో నిర్వాసిత గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చుట్టం చూపుగా వచ్చిన వారి ని, మృతుల కుటుంబాలకు పలకరించేందుకు వచ్చిన వారిని పోలీసులు అడ్డుకుని వివరాలు సేకరించడం దారుణమని వాపోతున్నారు. దీంతో గ్రామాలకు ఎవరైనా బయటవారు రావాలంటే భయపడుతున్నారన్నారు. పోలీసులు మమ్మల్ని తీవ్రవాదుల్లా చూడటం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

'వారేమి చేశారు నేరం?

వారేమి నేరం చేశారని సీపీఎం నేతలను అదుపులోకి తీసుకుంటున్నారని ఎస్ఐ ఎం. వెంకటేశ్వరరావును తులగాం గ్రామ నిర్వాసితులు నిలదీశారు. సీపీఎం నాయకులు పి.ప్రసాదరావు, ఎం.తిరుపతిరావు గ్రామానికి వెళ్లారన్న సమాచారం అందడంతో ఎస్ఐ వారిని అదుపులోకి తీసుకోవడానికి వెళ్లారు. దీంతో గ్రామస్థులు ఎస్ఐ చుట్టుముట్టి నిలదీశారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం, అధికారులతో తమ తరఫున పోరాడడమే వారు చేసిన తప్పా అని ప్రశ్నించారు. సమస్య పరిష్కరించమంటే పోలీసు బలగాలతో భయపెట్టడమే న్యాయమా అని నిలదీశారు.

అడుగడుగునా పోలీసులు

వంశధార రిజర్వాయర్ ముంపు గ్రామాల్లో అడుగడుగునా పోలీసు పహారా కొనసాగుతోంది. ఈ నెల పదో తేదీన గార్లపాడు గ్రామం వద్ద జరుగుతున్న రిజర్వాయర్ పనులను అడ్డుకునేందుకు వచ్చిన నిర్వాసితులను పోలీసులు అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. పది రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామని అధికారులు చెప్పడంతో మిన్నకున్నారు. అయితే గ్రామాల సమీపంలో పోలీసు బలగాలను మాత్రం మరికొన్ని రోజులు కొనసాగించే పరిస్థితులు కనిపిస్తున్నాయి. స్పిల్‌వే, గార్లపాడు వద్ద రిజర్వాయర్ గట్టు నిర్మాణ పనులు మూడు రోజులుగా యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి. ఉదయం ఎనిమిది గంటలకే భారీగా పోలీసు బలగాలు మోహరిస్తున్నాయి.



గ్రామాల సమీపంలో మోహరించిన పోలీసులు

పంద్రాగస్టు అవార్డులకు 285 మంది ఉద్యోగులు

ఇప్పటికే కసరత్తు పూర్తి చేసిన జేసీ చక్రధరబాబు

జిల్లా అధికారుల ఎంపికపై కొనసాగుతున్న ఉత్కంఠ

నేటి సాయంత్రానికి ఖరారయ్యే అవకాశం

(శ్రీకాకుళం సిటీ)

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచే ఉద్యోగులకు అవార్డుల ఎంపిక చేసే ప్రక్రియ జిల్లా యంత్రాంగానికి పెద్ద సవాల్‌గా మారింది. ఈ ఏడాది వీలైనంత తక్కువ ఉద్యోగులు, అధికారులతో కూడిన జాబితాను రూపొందించాలని కలెక్టర్ ధనుంజయరెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారు. ఈ క్రమంలోనే అన్ని శాఖల అధిపతులకు ఉద్యోగుల జాబితాను కుదించి పంపాలని, ప్రతిభ ఆధారంగా మాత్రమే ఎంపిక చేయాలని స్పష్టమైన ఆదేశాలిచ్చారు. దీంతో శనివారం సాయంత్రానికి ఉద్యోగులకు సంబంధించి ఒక స్పష్టత వచ్చింది. జాయింట్ కలెక్టర్ కేవీఎన్ చక్రధరబాబు తుది జాబితా రూపొందించి 285 మందిని ఎంపిక చేస్తూ ప్రతిపాదించారు. ఈ జాబితా ఇంకా కలెక్టర్ ఆమోదం పొందాల్సి ఉంది. అయితే కుదింపు, మదింపు చేయాలని ఎంత సంకల్పించినా ఉద్యోగుల సంఖ్య దాదాపు 300 వరకు ఉండడంతో కలెక్టర్ ఎలా స్పందిస్తారో వేచి చూడాలి. ఇదిలా ఉండగా ఉత్తమ పనితీరు కనబరిచే జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారుల జాబితా ఇంకా కసరత్తు దశలోనే ఉంది. కలెక్టర్ ఈ ఎంపిక కచ్చితంగా, పారదర్శకంగా జరపాలని నిర్ణయించడంతో జాప్యం జరుగుతోంది. ఏది ఏమైనా ఆదివారం సాయంత్రం నాటికి అవార్డు ఎంపిక జాబితా పూర్తి స్థాయిలో ఖరారయ్యే అవకాశాలున్నాయి. ఈ అవార్డులకు రాజకీయ నాయకుల సిఫార్సులు కూడా పెరగడంతో అధికారులకు తలనొప్పి వ్యవహారంగా మారింది.



బంగారు విగ్రహం లభ్యతపై ఆరా


ఈ పొలంలోనే బంగారు విగ్రహం లభ్యమైందని ప్రచారం

టెక్కలి : మేఘవరం పంచాయతీ జక్కరపేట జంక్షన్ దుర్గమ్మ ఆలయ సమీపంలో కొండపక్కన గల పొలం వద్ద బొరిగిపేటకు చెందిన కౌలు రైతు రోణంకి వెంకట్రావుకు బంగారు విగ్రహం లభ్యమైందని సమాచారం అందడంతో ఎస్ఐ జి.రాజేష్ తన సిబ్బందితో సహా శనివారం ఆ ప్రాంతానికి వెళ్లి విగ్రహం దొరికిందని అనుమానిస్తున్న పొలాన్ని పరిశీలించారు. ఇప్పటికే వెంకట్రావు పరారీలో ఉండడం, ఆయన బంధువులను సైతం ఇప్పటికే పోలీసులు విచారించారు. ఈ విషయమై పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో మాత్రం ఈ పొలంలో బంగారు విగ్రహం దొరికిందనేది మాత్రం నిజమని ఆనోటా, ఈనోటా చర్చనీయాంశంగా మారింది. వెంకట్రావు పోలీసులకు దొరికితే తప్ప వాస్తవాలు బయటకు తెలిసే పరిస్థితి లేదని పోలీసులు చెబుతున్నారు.

గ్యాస్‌లీక్ ప్రమాద బాధితులు మృతి

చికిత్స పొందుతూ తాత, మనవరాలు కన్నుమూత



గ్యాస్ లీకైన సంఘటనలో తీవ్ర గాయాలతో ఉన్న ప్రతీక్ష, అప్పారావు (ఫైల్ ఫొటో)

నర్సిపురం (పలాస): పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ 10 వార్డు నర్సిపురం గ్రామంలో ఈ నెల ఏడో తేదీన గ్యాస్ లీకై తాత, మనవరాలు ప్రతీక్ష, రీసు అప్పారావు, మెకానిక్ కిల్లి నాగభూషణరావు తీవ్రంగా గాయపడిన విషయం పాఠకులకు విధితమే. మెకానిక్ నాగభూషణరావు పలాస సీహెచ్‌సిలో చికిత్స పొందుతుండగా, తాత, మనవరాలైన అప్పారావు, ప్రతీక్షను మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం కేజీహెచ్‌కు తరలించారు. వీరిలో మనవరాలు ప్రతీక్ష గురువారం రాత్రి మృతి చెందగా, అప్పారావు శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందారు. దీంతో నర్సిపురం గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి.

పోస్టుమార్టం అనంతరం అప్పారావు మృతదేహాన్ని నర్సిపురం శనివారం సాయంత్రం తీసుకువచ్చి దహనం చేయగా, ప్రతీక్ష మృతదేహాన్ని విశాఖపట్నంలో ఖననం చేశారు. కాశీబుగ్గ ఎస్ఐ సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యానును తప్పించబోయి..

ఇచ్ఛాపురం/కవిటి రూరల్ : ఒడిశా ఆంధ్రా సరిహద్దు ప్రాంతం జాతీయ రహదారి పక్కనే ఉన్న గుడ్డిపద్ర గ్రామం వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒడిశా గ్రామానికి చెందిన 18 మందికి తీవ్రంగా గాయపడ్డారు. ఒడిశా రాష్ట్రంలోని పర్లాకిమిడి నుంచి బరంపురం వెళ్తున్న కోణార్క్ ఎక్స్‌ప్రెస్ ఎదురుగా ఉన్న వ్యాన్‌ను తప్పించబోయి పక్కనే ఉన్న పొలాల్లోకి అతి వేగంగా దూసుకుపోవటంతో బస్సులో ప్రయాణిస్తున్న 50 మందిలో 18 మందికి తలకు, కాళ్లకు గాయాలవడంతో 108లో ఇచ్ఛాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. డాక్టర్ ప్రధాన్, డాక్టర్ పి.శ్రీనువాసరావు వైద్య సేవలందించారు. ఆసుపత్రికి చేరుకొన్న ఇచ్ఛాపురం టౌన్‌ఎస్సై మంగరాజు, కవిటి ఎస్ఐ ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.


క్షతగాత్రులకు చికిత్స చేస్తున్న వైద్యుడు

గాయపడిన బాధితులు వీరే..

ముండాలా గ్రామానికి చెందిన శకుంతలా రాణా (72) మమస్మితాసాహు (27), బరంపురం, సంజుబత మహర్నా(32) కాశీనగర్, మధుసూదన్(13) కాశీనగర్, మంజులాశెట్టి (35), కోట్లింగి, పితాంబర్‌శెట్టి (40) డెంగాపాడూర్, శబితా బెహరా (34), పర్లాఖిమిడి, మనోజ్‌కుమార్ బిసాయి (22) జైపూర్, కైలాస్ శెట్టి (20), జైపూర్, దుర్గాప్రసాద్‌దాస్ (33) దరకోట, అనితి బెహరా(30), కె.సుమాండి, బబితా అంకులో (11), పర్లాఖిమిడి, దుదిష్టి బెహరా (7) కె.సుమాండి, ఇటనో సబరో (65) కోల్‌కతా, హేమలతా బెహరా (11) కె.సుమండి, సత్యరాణ (45), బిస్మగిరి, దుర్యోధన బెహరా (45), పర్లాఖిమిడి, దొలబో బెహరా (35) కె.సుమండి.

పొలాల్లోకి దూసుకు వెళ్లిన ప్రైవేటు బస్సు
20 మందికి గాయాలు
ఇచ్ఛాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు

బాధితులకు పాలు, రొట్టెలు అందజేత

ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు ఇచ్ఛాపురం టీడీపీ యూత్ అధ్యక్షుడు చాట్ల లోహిదాస్‌రెడ్డి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు చాట్ల తులసీదాస్‌రెడ్డి పాలు, రొట్టెలు, బిస్కెట్లు అందజేశారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరి మృతి


చెరువులో పడి..


చెరువులోపడి మృతి చెందిన ధర్మారావు

లొద్దభద్ర (పలాస): చెరువులోకి స్నానానికి వెళ్లిన కిల్లి ధర్మారావు (58) అనే వృద్ధుడు ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. పలాస మండలం లొద్దభద్ర గ్రామానికి చెందిన ఆయన నందిగాంలో ఓ వివాహానికి వెళ్లేందుకు శనివారం వేకువజాము 4 గంటల ప్రాంతలో గ్రామ సమీపంలో ఉన్న బర్రుమర్రి చెరువులోకి స్నానానికి వెళ్లాడు. లోతు ఎక్కువగా ఉండడంతో కాలుజారి పడడంతో చెరువు వద్ద ఉన్న మెట్లు తలకు తగడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఉదయం 5 గంటలకు ధర్మారావు కుమారుడు స్నానానికి చెరువుకు వెళ్లగా కిందపడివున్న తన తన తండ్రి ధర్మారావును గుర్తించాడు. కాశీబుగ్గ ఎస్ఐ సురేష్ సంఘటన స్థలానికి చేరుకొని శవపంచనామా చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

విద్యుత్ షాక్‌తో..

పొన్నాడ(ఎచ్చెర్ల): అంత వరకు కుటుంబ సభ్యులతో గడిపిన ఆయన అంతలోనే దుర్మరణం చెందాడు. ఎచ్చెర్ల మండలం పొన్నాడ పంచాయతీ తెప్పరేవు గ్రామానికి చెందిన సాదు లక్ష్మణ (51) అనే రైతు శనివారం సాయంత్రం విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. ఇంటి డాబాపై ఎక్కిన ఆయన ఎల్‌టీ లైన్ తాకడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య సరస్వతి, ఇద్దరు కుమారులు ఉన్నారు. సంఘటన తీరును ట్రాన్స్‌కో ఏఈ ఈశ్వరరావు పరిశీలించారు. ఎస్ఐ కె.రామచంద్రరావు సంఘటన స్థలాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



షాక్‌తో మృతి చెందిన లక్ష్మణ (అంతర చిత్రం ఫైల్ ఫొటో)

సీఆర్పీఎఫ్ జవాన్ మృతదేహానికి అంత్యక్రియలు

విషాదంలో మెట్టపేట

జలుమూరు: మండలం మెట్టపేట గ్రామానికి చెందిన సీఆర్పీఎఫ్ జవాను సీపాన ఎర్రయ్య (37) అనారోగ్యంతో గురువారం హైదరాబాదులో మృతిచెందగా శనివారం ఉదయం మెట్టపేట గ్రామంలో అధికార లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం..

భద్రాచలం బెటాలియన్‌లో పనిచేస్తున్న సీపాన ఎర్రయ్య విధి నిర్వహణలో గుండెనొప్పి, దగ్గు రావడంతో అక్కడనే వైద్య సేవలందించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాదు తరలిస్తుండగా మార్గ మధ్యంలోనే మృతి చెందాడు. శుక్రవారం మధ్యాహ్నం హైదరాబాదు ఉస్మానియా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని విమానంలో విశాఖకు తరలించారు. విశాఖపట్టణం 198వ కైలాసగిరి కమాండెంటు బీవీరావు మృతదేహాన్ని ప్రత్యేక వాహనంలో మెట్టపేటకు తీసుకువచ్చి అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఎర్రయ్య మృతదేహంపై పుష్పగుచ్చాలుంచి గౌరవ సూచకంగా నివాళులర్పించారు. ఎర్రయ్యకు భార్య లీలాకుమారి, కుమార్తె జ్యోత్స్న, కుమారుడు తరుణ్ ఉన్నారు. తల్లి అప్పలనర్సమ్మ రెండు నెలల క్రితమే మృతి చెందింది. దహన సంస్కారం ఖర్చులు నిమిత్తం ప్రభుత్వం అందించిన రూ.50 వేలను సీఆర్పీఎఫ్ అధికారులు తహసీల్దార్ కె.ప్రవల్లికప్రియ చేతులు మీదుగా ఎర్రయ్య భార్య లీలాకుమారికి అందచేశారు. ఎర్రయ్య మృతితో మెట్టపేట గ్రామంతో పాటు స్థిరనివాసం ఏర్పర్చుకున్న ఆమదాలవలసలోనూ విషాదం అలముకుంది.


ఎర్రయ్య మృతదేహానికి గౌరవ సూచికంగా నివాళుర్పిస్తున్న జవానులు

బ్రెయిన్ ట్యూమర్‌తో బాలుడి మృతి

● ఆపరేషన్ చేయించినా దక్కని కుమారుడు ● పట్టించుకోని భర్త
● న్యాయం చేయాలని పోలీసులకు వేడుకోలు

శ్రీకాకుళం రూరల్: పట్టణంలోని ఇల్లిసిపురానికి చెందిన దాసరి స్వాతికి విశాఖపట్టణానికి చెందిన దాసరి రాజుతో 2014 ఫిబ్రవరి 20న పెళ్ళైంది. భర్త రోజూ తాగి వచ్చి ఇబ్బందులు పెట్టడంతో భార్యాభర్తల మధ్య తగాదాలు మొదలయ్యాయి. గర్భవతియైన స్వాతి పుట్టింటికి వచ్చింది. కుమారుడు చరణ్‌ప్రీత్ పుట్టినా భర్త పట్టించుకోలేదు. ఈ ఏడాది మే నెలలో చరణ్ అనారోగ్యానికి గురయ్యాడు. వైద్యులను సంప్రదించగా బ్రెయిన్ ట్యూమర్‌గా నిర్ధారించారు. శస్త్ర చికిత్స చేయించినా ఫలితం లేకపోయింది. చికిత్స పొందుతూ రామచరణ్ శనివారం మృతి చెందాడు. పెళ్ళిన కొద్ది రోజులకే భర్తతో ఇబ్బందుల పడిన స్వాతి తీరా ఇప్పుడు కుమారుడు మృతితో కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది. తన భర్త ఆమెను పట్టించుకోకపోవడంపై రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు స్పందించి తన భర్త ద్వారా తనకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతోంది.


మృతి చెందిన చరణ్ ప్రీత్

యువతి అదృశ్యం..

మందస: మందస మేజరు పంచాయతీలో బోయవీధిలో నివాసముంటున్న ఎ.మహాలక్ష్మి అనే యువతి అదృశ్యమైనట్టు ఆమె తండ్రి ధర్మారావు మందస పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు. ఈ నెల 8న ఇంటి నుంచి వెళ్లిన యువతి ఇంతవరకూ తిరిగి రాకపోవడంతో ఫిర్యాదు చేశారని పోలీసులు తెలిపారు. కాగా ఈ నెల 16న కోల్‌కతాకు చెందిన యువకుడితో ఆమెకు వివాహం జరగాల్సి ఉంది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవికిరణ్ తెలిపారు.

పర్యావరణాన్ని పరిరక్షించండి

పెదబాడం(వజ్రపుకొత్తూరు): మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జడ్పీటీసీ సభ్యురాలు ఉప్పరపల్లి నీలవేణి పిలుపునిచ్చారు.శనివారం వనం-మనం కార్యక్రమంలో భాగంగా పెదబాడం పాఠశాల, శివాలయ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో తిరుమలరావు, ఎంఈవో పి.కృష్ణప్రసాద్, టీడీపీ ప్రధాన కార్యదర్శి కె.గోపి, ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న నీలవేణి



చిన్నమ్మ కుటుంబాన్ని పరామర్శిస్తున్న అప్పలరాజు

మృతురాలి కుటుంబానికి 'సీదిరి' పరామర్శ

గుణుపల్లి(వజ్రపుకొత్తూరు): మండలంలోని గుణుపల్లి గ్రామానికి చెందిన వాసుపల్లి చిన్నమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వైసీపీ పలాస నియోజకవర్గ సమన్వయకర్తడాక్టర్ సీదిరి అప్పలరాజు శనివారం పరామర్శించారు. కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు లక్ష్మీనారాయణ, నిరంజన్ పాల్గొన్నారు.

దోకులపాడులో వైసీపీ బూత్ కమిటీ ఏర్పాటు

దోకులపాడు(వజ్రపుకొత్తూరు): దోకులపాడులో వైసీపీ బూత్ కమిటీని పార్టీ మండలాధ్యక్షులు మరడ భాస్కరరెడ్డి అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు కె.ఢిల్లేశ్వరరావు, బి.కరుణకుమార్,కుసమన్న, పి.రాజేంద్ర పాల్గొన్నారు.

ఇరుకు గదులు..పూరిపాకలు

- అర్ధాంతరంగా నిలిచిన నిర్మాణాలు
- పూర్తయినా ప్రారంభానికి నోచుకోని వైనం
- అద్దెభవనాలతో తప్పని అవస్థలు
- అన్న అమృతహస్తం పథకానికి తూట్లు
- ఇదీ పలాస నియోజకవర్గంలో అంగన్‌వాడీ కేంద్రాల దుస్థితి



సింగుపురంలో ప్రారంభానికి నోచుకోని భవనం

హరిపురం:చిన్నారులు, బాలింతలకు పౌష్టికాహారం అందించేందుకు, ఐదేళ్లలోపు చిన్నారులకు ప్రీస్కూల్ ఏర్పాటు చేసి ఆలనాపాలనకోసం ఏర్పాటుచేసిన అంగన్‌వాడీ కేంద్రాలకు సొంతగూడు కరువైంది. దీంతో అద్దె భవనాలు, పాఠశాల వరండాలు, పూరిపాకలు, ఇరుకు గదుల్లో నిర్వ హించాల్సివస్తోంది. ఈ నేపథ్యంలో చిన్నారులకు సేవలందకపోవడంతోపాటు అన్న అమృతహస్తం పథకం లక్ష్యానికి దూరంలో నిలుస్తోంది.

పలాస నియోజకవర్గం పరిధిలో 18 అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త భవనాలు మంజూరుకాగా, వీటిలో సగం పూర్తయి ప్రారంభానికి సిద్ధం కాగా మరో సగం భవనాలు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. మందస మండలంలోని సింగుపురం, మఖరజోల, పితాతొళి, గంఢ్రుగాం తదితర గ్రామాల్లో భవనాలు పూర్తయి ప్రారంభోత్సవానికి ఎదురుచూస్తుండగా.. ఎం.గంగువాడ, అచ్యుతాపురం, మర్రిపాడు తదితర కేంద్రాలు నిర్మాణాలకు నోచుకోలేదు. దీంతో మొండిగోడలతో అర్ధాంతరంగా నిలిచిపోయాయి. వీటిని నిర్మించిన కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరుకాకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. వజ్రపుకొత్తూరు మండలంలో 72, పలాస-కాశీబుగ్గ పరిధిలో 70 కేంద్రాలకుగాను దేవునల్తాడ, ఎస్ఎంపురం, పీజేపురం, కొత్తపేట, పీఎంపురం, యూజీపురం తదితర గ్రామాల్లో సగం నిర్మాణాలతో వినియోగంలోకి రాక పూరిగుడిసెలు, పాఠశాల వరండాల్లో కేంద్రాలను నిర్వహిస్తున్నారు. అధికారులు స్పందించి నిర్మాణాలు పూర్తిచేసి, కొత్తవి మంజూరుచేసి చిన్నారులను ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



మందసలో ఇరుకు గదిలో అంగన్‌వాడీ కేంద్రం నిర్వహిస్తున్న దశ్యం

వంటకు ఇక్కట్లు..

అన్న అమృతహస్తం పథకం కింద గర్భిణులు, బాలింతలకు వంటచేసి అన్నం, గుడ్లు పెట్టాలి. కాగా అంగన్‌వాడీ కేంద్రాలకు గూడు లేక వంట నిర్వహణకు అవస్థలు తప్పడంలేదు. చెట్లకింద, పరాయి పంచన వంటచేస్తూ నెట్టుకొస్తున్నారు. దీంతో పలు గ్రామాల్లో ఈ పథక లక్ష్యానికి తూట్లు పడుతున్నాయి.

శాశ్వత భవనాలు లేక..



అంగన్‌వాడీ కేంద్రాల్లో లక్షలాది రూపాయల వ్యయంతో పలు కార్యక్రమాలు ప్రభుత్వం చేపడుతున్నా.. వారికిశాశ్వత భవనాలులేక బిక్కుబిక్కుమని పూరిగుడిసెలు, ఇరుకుగదుల్లో కొనసాగిస్తున్నారు.దీంతో చిన్నారుల మెదడుపై ఒత్తిడి పడుతోంది.

-సవర చంద్రమ్మ, సర్పంచ్, కొండలోగాం

ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు..



చిన్నారులకు పాఠశాలకు వెళ్లేముందు ప్రీస్కూల్ పేరుతో ఎన్నో ప్రకటనలు చేసిన ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవడంలేదు. భవనాలు మంజూరుచేసినా పూర్తికాక, పిల్లలు శిథిలావస్థకు చేరిన గదుల్లో దినదినగండంగా గడుపుతున్నారు. దీంతో ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పడుతున్నాయి.

-చంద్రశేఖర్, ఎంపీటీసీ, పిడిమందస

సొంతభవనాలకు కృషి



అన్ని కేంద్రాలకు సొంత భవనాలు మంజూరయ్యేలా కృషి చేస్తాం. ఇప్పటికే సగం భవనాలు మంజూరయ్యాయి. కొన్నింటిలో స్థలాభావం వల్ల నిర్మాణాలు చేపట్టలేకపోతున్నాం. హరిపురంలో రెండు భవనాలు మంజూరైనా స్థలం లేక నిధులు వృథాగా మారుతున్నాయి. స్థానికులు భవనాలకు సహరించాలి.

-రంగలక్ష్మి, ఐసీడీఎస్ పీవో, మందస

త్వరితగతిన నిర్మాణాలు



ప్రభుత్వం మంజూరు చేసిన అంగన్‌వాడీ భవనాలను త్వరితగతిన పూర్తిచేసేందుకు అన్నిచర్యలు చేపడుతున్నాం. నిర్మించిన వాటికి బిల్లులు అయ్యేలా చూస్తున్నాం. ప్రారంభోత్సావాలుకాకపోయిన అనధికారికంగా వాటిలో కేంద్రాల నిర్వహణకు చర్యలుతీసుకుంటున్నాం.

-సీహెచ్ తవిటినాయుడు, ఏఈ, ఐటీడీఏ, మందస

స్పీడ్‌బ్రేకర్లు లేక ప్రమాదాలు

బహడపల్లి రోడ్డు మలుపుల వద్ద భయం..భయం

హరిపురం:మందస మండలంలోని బహాడపల్లి రహదారిలో మలుపులు ప్రయాణికులను భయాందోళన కలిగిస్తున్నాయి.నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే ఈ మార్గం సుమారు 34 గ్రామాలకు ప్రధాన రహదారి. రోడ్డుకు ఇరువైపులా చెట్లు, ముళ్లపొదలతో ఉండడం వల్ల,ఎదురుగా వచ్చే వాహనాలు దగ్గరకు వచ్చేవరకు కనిపించకపోవడంతో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. దీంతో పాటు రోడ్డులో స్పీడ్‌బ్రేకర్లు కూడా లేకపోవడంతో ఎప్పుడు ఎటువంటి ప్రమాదాలు జరుగుతాయోనని వాహనచోదకులు ఆందోళన చెందుతున్నారు. ఈ రోడ్డులో నారాయణపురం నుంచి బహడపల్లి వరకు ఉన్న ఎనిమిది మలుపులు ప్రయాణికులను భయాందోళన కలిగిస్తున్నాయి. అధికారులు స్పందించి మలుపులు వద్ద కనీసం హెచ్చరిక బోర్డులు, స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటుచేసి రక్షణ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



బహడపల్లి వద్ద ప్రమాదకర రోడ్డు మలుపు

వాణిజ్య బ్యాంకులకు దీటుగా సేవలు

విశాఖ కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ ఏజే స్టాలిన్

పలాస: వాణిజ్యబ్యాంకులకుదీటుగా సహకార బ్యాంకులు సేవలు అందిస్తున్నాయని ది విశాఖ కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ ఏజే స్టాలిన్ తెలిపారు. శనివారం పలాసలోని ఆ బ్రాంచ్ కార్యాలయంలో జరిగిన మహాసభలో ఆయన మాట్లాడుతూ సహకార సిద్ధాంతాలకు అనుగుణంగా భద్రత, సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తుండడం వల్లే తమ బ్యాంకుకు విశేష ప్రజాదరణ ఉందన్నారు. 1916లో ఏర్పాటుచేసిన తమ బ్యాంకుకు ప్రస్తుతం 45 బ్రాంచీల ద్వారా రూ.2539 కోట్లతో వ్యాపార లావాదేవీలు జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు డైరక్టర్లు ఆదినారాయణశాస్త్రి, టి.పద్మ, కృష్ణకుమారి, బ్రాంచ్ మేనేజర్ సుబ్బారావు, గోపాల్, దిలీప్, దేవరాజ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏజె స్టాలిన్

మొక్కలు నాటితేనే మనిషికి మనుగుడ

హరిపురం:ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క మొక్క నాటితేనే మనిషికి మనుగుడ ఉంటుందని ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో శ్రీనివాసరావు తెలిపారు. మందస మండలంలోని సరియాపల్లి పంచాయతీ పరిధిలో రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు. ఈసందర్భంగా మొక్కలకోసం తీస్తున్న గోతులను ఆయన పరిశీలించారు. అనంతరం సర్పంచ్ నౌరియా జ్యోతి ఆధ్వర్యంలో యువత శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో యువత ఒక్కో మొక్కను దత్తత తీసుకొని సంరక్షణ బాధ్యతలను చేపట్టాలని కోరారు. వెలుగు ఏపీవో లలిత మాట్లాడుతూ రోడ్లకు ఇరువైపులా ఐదువేల మొక్కలు నాటే కార్యక్రామాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు వెలుగు సీసీ నాయుడు, హరిబందు, ఎంపీటీసీ ఈశ్వరి, రాముడు పాల్గొన్నారు.



మొక్కలు నాటే కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఏపీవో శ్రీనివాసరావు

సాయికాలనీలో సమస్యల పాగా

హరిపురం: హరిపురం సాయికాలనీలో సమస్యలు తిష్ఠవేశాయి. కాల నీకి వెళ్లేందుకు సరైన రోడ్డు సౌకర్యం లేదని, చిన్నపాటి వర్షం కురిస్తే అడుగడుగునా నీరు చేరడంతో అవస్థలు తప్పడంలేదని పలువురు వాపోతున్నారు.ఇక్కడ గుడిసెలు దర్శనమిస్తున్నాయి. కాలువలు లేకపోవడంతో ఇళ్ల నుంచి వెళ్లే వాడుక నీరు రోడ్డుపైనే చేరడంతో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి.తాగునీటికి సైతం అవస్థలు తప్పడంలేదని పలు వురు వాపోతున్నారు. ఇక్కడ 60 నివాస గృహాలుఉన్నా కనీసం ఒక్కబోరు కూడా ఏర్పాటుచేయలేదని,దీంతో పక్క వీధుల్లోని బోర్లు, బావుల వద్ద నీటిని తీసుకువస్తున్నామని వాపోతున్నారు.అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్లు, కాలువలు, తాగునీటి సౌకర్యం కల్పించాలని పలువురు కోరుతున్నారు.



అధ్వానంగా ఉన్న సాయికాలనీలో రోడ్డు

ఆంధ్రజ్యోతి 5 పలాస
ఆదివారం 13 ఆగస్టు 2017
।పలాస । పలాస రూరల్ । కాశీబుగ్గ

చంద్రన్న బీమా పంపిణీ

అన్నపూర్ణాశ్రమం(పలాస):స్థానికఅన్నపూర్ణశ్రామం వీధిలో నివాసముంటున్న శ్రీనివాస్ కుటుంబానికి మున్సిపల్ ఛైర్మన్ కోత పూర్ణచంద్రరావు శనివారం చంద్రన్నబీమా రూ.ఐదువేలు అందించారు. ఆయన భార్య డి.గౌరమ్మ ఇటీవల మృతిచెందడంతో చంద్రన్నబీమా మంజూరైంది. కార్యక్రమం లో బల్లయ్య, ఐ.నర్సయ్య, పాపారావు, పృధ్వీ, భాస్కరరావు, స్వప్న, జ్యోతి పాల్గొన్నారు.



చంద్రన్నబీమా అందజేస్తున్న పూర్ణచంద్రరావు

కిడ్నీవ్యాధులపై వైద్యుల సలహా తీసుకోండి

కలెక్టర్‌కు కళింగ సంక్షేమసంఘ నాయకుల వినతి

పలాస:ఉద్దానంలోని ఇచ్ఛాపురం, కవిటి, మందస, సోంపేట,కంచిలి, పలాస, వజ్రపుకొత్తూరు మండలాల్లో పలు గ్రామాల్లో కిడ్నీ వ్యాధిగ్రస్థులు ఉన్నారని, 25 సంవత్సరాలుగా ఇక్కడి వైద్యులు వారందరికి సేవలు అందిస్తుండడంతో ఈ ప్రాంత వైద్యుల సలహాలను ప్రభుత్వం ఎందుకు తీసుకోవడంలేదని కళింగ సంక్షేమసంఘం నాయకులు డాక్టర్ దువ్వాడ జీవితేశ్వరరావు కలెక్టర్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఉద్దానం ప్రాంతంలో 150 మందికిపైగా వైద్యులు ఉన్నారని, కిడ్నీవ్యాధి మూలాలు అన్వేషణ కోసం అనేక వైద్య బృందాలు పర్యటించాయని, కాని ఈ ప్రాంతంలో ఉన్న వైద్యుల సూచనలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ ప్రాంతంలో ఉన్న మేధావులు, ప్రజాసంఘాలు, కిడ్నీ బాధిత కుటుంబాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి స్థానిక వైద్యుల సలహాలు పరిగణలోకి తీసుకొని మూలాలపై శోధించాలన్నారు. ప్రత్యేక నెఫ్రాలజీ విభాగం పలాసలో ఏర్పాటుచేసి విశాఖపట్నంలో గల ఆంధ్ర వైద్యకళాశాలను నోడల్ సెంటర్‌గా ఏర్పాటు చేయాలనిడిమాండ్ చేశారు. ఆయనతో మెట్ట కుమారస్వామి, హనుమంతు రామ్మోహన్‌దొర, మన్మథరావు కలెక్టర్‌ను కలుసుకున్నారు.

బాల్య వివాహం నిలిపివేత



బాలిక తల్లిదండ్రులతో చర్చిస్తున్న చైల్డ్‌లైన్ బృందం

ఇంగిలిగాం(పలాస):మున్సిపాల్టీలోని ఇంగిలిగాం పారిశ్రామికవాడ వద్ద బాల్య వివాహాన్ని చైల్డ్‌లైన్, ఐసీడీఎస్, రెవెన్యూ అధికారులు, పోలీసు శనివారం అడ్డుకున్నారు. పారిశ్రామికవాడ ప్రాంతంలో నివాసముంటున్న బాలికను కోటబొమ్మాళి మండలంలోని కొత్తపేటకి చెందిన శంకర్‌తో వివాహం చేయడానికి బంధువులు ప్రయత్నం చేశారు. విషయం తెలుసుకున్న చైల్డ్‌లైన్ బృందం వెళ్లి వివాహాన్ని అడ్డుకొంది. ఇరువర్గాలకు చెందిన వారితో పాటు వధువు, వరుడు తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించింది.చట్టప్రకారం బాల్య వివాహాలు నేరమని వివరించడంతో తగిన వయస్సు వచ్చాక వివాహం చేసేందుకు ఇరువర్గాలు అంగీకరించాయి.

ప్రధాన రైళ్లకు హాల్ట్ ఇవ్వండి

డీఆర్‌ఎంకు బీజేపీ నాయకుల వినతి

పలాస:ప్రధానరైళ్లకు పలాస రైల్వేస్టేషన్‌లో హాల్ట్‌ఇవ్వాలని ఖుర్దారోడ్డు డివిజనల్ రైల్వే మేనేజర్(డీఆర్‌ఎం) అగర్వాల్‌కు నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి కొర్రాయి బాలకృష్ణయాదవ్,బీజేపీ నాయకులు పాలవలస వైకుంఠరావు, కంచరాన భాస్కరరావు, సీరపు జోగారావు, మీల జోగారావు, జగన్ శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనేశ్వర్-రామేశ్వరం, చెన్నై-దిబ్రూఘర్, చెన్నై-గౌహతి, హౌరా- తిరువనంతపురం, హౌరా-కన్యాకుమారి, బెంగుళూర్-దిబ్రూగర్, భువనేశ్వర్-పూనె రైళ్లు పలాస రైల్వేస్టేషన్‌లో నిలుపుదల చేస్తే రద్దీ తగ్గడంతో పాటు ప్రయాణికులకు ఎంతో అనువుగా ఉంటుందని తెలిపారు.

ఎండీఎం ప్రైవేటీకరణ ప్రతిపాదన విరమించుకోండి

పలాస: మధ్యాహ్న భోజన పథకం(ఎండీఎం) నిర్వహణ ప్రైవేటీకరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడానికి ప్రయత్నిస్తుందని, ఈ ప్రతిపాదనను తక్షణమే విరమించుకోకపోతే ప్రతిఘటిస్తామని అంగన్‌వాడీ మధ్యాహ్న భోజన పథకం జిల్లా కార్యదర్శి మహాలక్ష్మి హెచ్చరించారు. శనివారం పలాస సీఐటీయూ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు, మధ్యాహ్న భోజన పథకం సిబ్బందితో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఈ పథకాన్ని నీరుగార్చేందుకు ఇస్కాన్, అక్షయపాత్ర, నాందీ ఫౌండేషన్ వంటి సంస్థలతో ఒప్పందం కుదుర్చుకోవడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. సమావేశంలో కె.పార్వతి, పి.పార్వతి, కె.జ్యోతి, పి.శశిరేఖ,పి.భూదేవి, బి.జగ్గమ్మ,డి.పద్మ పాల్గొన్నారు.

అధికారుల అనాలోచిత నిర్ణయం... ● ఒకే ప్లాట్‌ఫాంపై రెండు రైళ్లు

ప్రయాణికుల పాట్లు

ఇదీ పలాస రైల్వేస్టేషన్ దుస్థితి



పలాస రైల్వేస్టేషన్‌లో ఒకటో నెంబరు ఫ్లాట్‌ఫారం

అధికారులు అనాలోచిత నిర్ణయం పుణ్యమాని పలాస రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులు అవస్థలు పాలవుతున్నారు. ఈ స్టేషన్‌లో ఒకే ప్లాట్‌ఫాంపై రెండు డీఎంయూ రైళ్లు ఆగుతున్నాయి. దీంతో విశాఖ, భువనేశ్వర్ వైపు వెళ్లే ప్రయాణికులు అయోమయానికి గురై ఒక రైలు బదులు మరో రైలెక్కి ఇబ్బందిపడుతున్నారు.

పలాస:పలాస రైల్వేస్టేషన్‌లో ఒకటో నెంబర్ ప్లాట్‌ఫాం పేరు వింటేనే ప్రయాణికులు హడలెత్తిపోతున్నారు. ఈ ప్లాట్‌ఫాంపై నిబంధనలకు విరుద్ధంగా ఒకే వరుసలో రెండు డీఎంయూ రైళ్లు ఆగుతుండడంతో విశాఖపట్నం వెళ్లాల్సిన వారు భువనేశ్వర్ వెళ్లే రైలులో, భువనేశ్వర్ వెళ్లాల్సిన వారు విశాఖ రైలులో ఎక్కుతున్నారు. రైలు కదిలితే గాని ఆ రైళ్లు ఏ వైపు వెళ్తుందో తెలియని దుస్థితి నెలకొందని ప్రయాణికులు వాపోతున్నారు.

పలాస రైల్వేస్టేషన్‌లో మొత్తం మూడు ప్లాట్‌ఫారాలు ఉన్నాయి. రెండు, మూడు ప్లాట్‌ఫారాలపై ఎక్స్‌ప్రెస్, సూపర్‌ఫాస్ట్ రైళ్లు వెళ్తుంటాయి. ఒకటో నెంబర్ ప్లాట్‌ఫారంపై పాసింజర్ రైళ్లు ఆగుతాయి. ఒకటో ప్లాట్‌ఫారంపై రెండు వైపులా రైళ్లు నిలుపుదల చేయడానికి అవకాశంఉంది. అధికారులు మాత్రం వేకువజామున వెళ్లే విశాఖ, భువనేశ్వర్ డీఎంయూలు ఒకే వరుసలో నిలుపుదల చేస్తున్నారు.మరో వైపు రైళ్లు నిలుపుదల చేయడానికి అవకాశం ఉన్నా ఆ దిశగా అధికారులు చర్య తీసుకోవడం లేదు. డీఎంయూలకు ఇంజన్ లేకపోవడంతో రెండు రైళ్లు కలిసి ఒకే ప్లాట్‌ఫారంపై ఆగడం వల్ల ప్రయాణికులు ఏ రైలు ఎక్కాలోనని అయోమయానికి గురవుతున్నారు. నిత్యం ప్రయాణించే వారు తప్పా కొత్తవారు ఎవరైనా రైలెక్కితే అవస్థలకు గురవుతున్నారు. విశాఖపట్నం వెళ్లే రైలు ఒకటో నెంబరు ప్లాట్‌ఫారం ఆవలి వైపు, భువనేశ్వర్ వైపు వెళ్లే రైలు ఒకటో నెంబరులో పెట్టి ప్రచారం చేస్తే ఇబ్బందులు ఉండవని పలువురు ప్రయాణికులు చెబుతున్నారు.ప్లాట్‌ఫారంపై రెండువైపులా ఏ రైలు ఎటువెళ్తుందో అన్న సూచికలు పెట్టినా ఇబ్బందులు ఉండవని అభిప్రాయపడుతున్నారు.

అధికారులు స్పందించి...



ఒకే ప్లాట్‌ఫారంపై రెండు రైళ్లు నిలపడం వల్ల ప్రయాణికులు అయోమయానికి గురవుతున్నారు. ఏ రైలు ఎక్కాలో తెలియని పరిస్థితి నెలకొంది. రైల్వే అధికారులు స్పందించి వేర్వేరు ప్లాట్‌ఫారాలపై రైళ్లు ఆపాలి.

-సవర రాంబాబు, 10 వార్డు కౌన్సిలర్

ప్రయాణికుల క్షేమం పట్టదా



పలాస రైల్వే అధికారులకు ప్రయాణికులు క్షేమం పట్టదా. దేశంలో ఎక్కడా లేని విధంగా ఒకే ప్లాట్‌ఫారంపై రెండు వేర్వేరు దిశల్లో వెళ్లే రైళ్లు నిలపడం దారుణం. ఫ్లాట్‌పారం పక్కనే ఉన్న మరో పేరుపెట్టని ఫ్లాట్‌పారంపై మరో రైలు నిలిపి కచ్చితమైన ప్రకటన చేస్తే అందరికి వినియోగంగా ఉంటుంది.

-శంకర్, జిఎంఈ, కోసంగిపురం

యథేచ్ఛగా జీడిపొట్టు రవాణా

- చెలరేగుతున్న కల్తీ మాఫియా
- ప్రాణాలతో చెలగాటమాడుతున్న వైనం...
- చోద్యంచూస్తున్న అధికారులు



కల్తీలకు వినియోగించే జీడిపొట్టు

పలాస:పలాస-కాశీబుగ్గ జంటపట్టణాల్లో జీడిపొట్టు కల్తీ మాఫియా చెలరేగుతోంది.కేవలం పారబోయడానికి తప్పా ఎందుకు పనికిరాని జీడిపొట్టు యథేచ్ఛగా అక్రమ రవాణా జరుగుతోంది. కొంతమంది వ్యాపారుల పాలిటి జీడిపొట్టు కల్పతరువుగా మారింది. ప్రతిరోజూ 20 టన్నుల వరకూ ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. పొట్టు రవాణాపై ఎటువంటి ఆంక్షలు లేకపోవడంతో ఈ వ్యాపారం మూడుపువ్వులు- ఆరు కాయలుగా సాగుతోంది.

ఆరోగ్యానికి ...

జీడిపప్పుపై సన్నని రేపరుగా జీడిపొట్టు ఉంటుంది. చేదుగా ఉండే ఈ పొట్టు ఆరోగ్యానికి హానికరం. విషతుల్యమైన రసాయనం ఇందులో ఉంటుంది. దీనిని వేడినీటిలో కరిగిస్తే కాఫీరంగులో ఉండే ద్రవం వస్తుంది. ఈ కషాయం దుస్తులపై పడితే మరక వదల దు. శరీరంపై పడితే తొక్క ఊడిపోతుంది. ఈ పొట్టు లో ప్రధానంగా గుట్కా, పాన్‌పరాగ్, ఖైనీల్లో కల్తీ చేసేందుకు ఒడిశా వ్యాపారులు లారీల్లో తరలిస్తున్నారు. బరంపురం, కటక్, పశ్చిమబెంగాల్‌లో కోల్‌కొతా వంటి ప్రాంతాల్లో విచ్చలవిడిగా గుట్కా తయారీ కేంద్రాలు ఉండడంతో అక్కడికి చేరవేస్తున్నారు. దీంతో పాటు టీ, కాఫీలు కూడా జీడిపొట్టు మిశ్రమాన్ని కలుపుతుండడం సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. టీ,కాఫీ రంగులోనే ఉండే ఈ పొట్టు త్వరగా అందులో కలిసి పోతుండడంతో పొట్టు ఎక్కువగా వినియోగిస్తున్నారు.ఒడిశా, పశ్చిమబెంగాల్ నుంచి సరఫరా అవుతున్న సరుకుల్లో వీట్ని ఎక్కువగా వాడుతున్నారు.

జీడిపిక్కలు, పప్పుపైనే దృష్టి

పలాసలో గతంలో జీడిపొట్టును పొడరుగా చేసే పరిశ్రమలు ఉండేవి. ప్రజలు ఆందోళనలు, పత్రికల్లో కథనాలు ప్రచురితంకావడంతో వాట్ని మూసివేశారు. ఇక్కడ పొడరు తయారుచేయడం సాధ్యం కాకపోవడంతో అప్పటి నుంచి రవాణాచేస్తున్నారు. ప్రాణాంతంగా ఉన్న జీడిపొట్టు రవాణా అరికట్టాల్సిన వాణిజ్యపన్నుల శాఖ అధికారులు, పోలీసులు చోద్యంచూస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కేవలం జీడిపిక్కలు, పప్పుపైనే దృష్టిపెట్టిన వాణిజ్యపన్నులశాఖ పొట్టుపై ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తోందని పలువురు చెబుతున్నారు.కిలో పొట్టు రూ.10 నుంచి రూ.20 వరకూ అమ్ముడవుతోంది. ఈ లెక్కన బస్తాల కొద్దీ రవాణా అవు తున్నా ఎందుకు పన్నులు విధించడం లేదోనన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

వైద్యులు హెచ్చరిస్తున్నా...

పలాస-కాశీబుగ్గ పట్టణాలతో పాటు మందస, వజ్రపుకొత్తూరు, మెళియాపుట్టి ప్రాంతాల్లో గల 300 జీడిపరిశ్రమలకు చెందిన జీడిపొట్టంతా పలాస చేరుతుంది. జీడిపొట్టు కల్తీ వల్ల ప్రజల ప్రాణాలకు తీవ్ర ముప్పు వాటిల్లే ప్రమాదముందని, ఈ పొట్టు కలిపిన టీ, కాఫీ సేవించడం వల్ల అందులో ఉన్న రసాయనాలపై తీవ్ర ప్రభావం చూపిస్తోందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

బూట్‌పాలిష్ రంగుల్లో...

గుట్కాలో నేరుగా కలియడం వల్ల దేహానికి ముప్పు ఏర్పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇంతటి ప్రమాదకరమైన జీడిపొట్టును పూర్తిగా నిషేధించాలన్నది స్థానికుల డిమాండ్ అటకెక్కుతోంది.ఈ పొట్టు బూట్‌పాలిష్ రంగుల్లో కలపడానికి ఇతర రాష్ట్రాలకు రవాణా చేస్తున్నామని వ్యాపారులు చెబుతున్నారు. ఇంత భారీ స్థాయిలో జరుగుతున్న ఈ వ్యవహారంపై అధికారులు దృష్టిసారించక పోవడంతో సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.

సినిమాలు

పలాస- కాశీబుగ్గ

హరిశంకర్--ఫిదా
రవిశంకర్-నక్షత్రం
భాస్కరరామ-జయజానకి నాయక
శ్రీవెంకటేశ్వర-నేనే రాజు నేనే మంత్రి
అన్నపూర్ణ-లై

మందస

మహేంద్ర...లై

కిడ్నీ వ్యాధితో మహిళ మృతి

లోహరిబంద(హరిపురం): మందస మండలంలోని లోహరిబందకు చెందిన పిన్నింటి నీలమ్మ(55) కిడ్నీ వ్యాధితో బాధపడుతూ శనివారం మృతి చెందింది. ఆమెకు భర్త, కుమారుడు ఉన్నారు. రెండేళ్లుగా కిడ్నీ వ్యాధికి గురై బాధపడుతోంది. ఆమె మృతితో బంధువులు, కుటుంబసభ్యులు విలపిస్తున్నారు.









పకడ్బందీగా 'ఎన్టీఆర్ వైద్యసేవ'

- యాప్ ద్వారా పూర్తిసమాచారం లభ్యం
- ఎన్టీఆర్ వైద్యవిజ్ఞాన్ ట్రస్ట్ రాష్ట్ర కార్యనిర్వహణాధికారి డీఆర్‌కే రావు


ఎన్టీఆర్ యాప్ గురించి వివరిస్తున్న డీఆర్‌కే రావు

డేఅండ్‌నైట్‌జంక్షన్: ఎన్టీఆర్ వైద్యసేవ పథకాలు పకడ్బందీగా నిర్వహిస్తుండడంతో వినియోగించుకోవాలని ఎన్టీఆర్ వైద్యవిజ్ఞాన్ ట్రస్ట్ రాష్ట్ర కార్యనిర్వహణాధికారి డీఆర్‌కే రావు తెలిపారు. శనివారం శ్రీకాకుళంలోని రిమ్స్‌లో విలేఖరులతో మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్యసేవ, ఎంప్లాయీస్, వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్‌స్కీం, ఆరోగ్యరక్ష, అమృత పథకాలు వివిధ వర్గాలకు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు 1,044 వ్యాధులకు రూ.2.50 లక్షలు విలువైన వైద్యం ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఆరోగ్యరక్ష పేరుతో దారిద్ర్యరేఖకు ఎగువన ఉన్నవారికి కేవలం రూ.1200కే రూ.రెండు లక్షలు విలువైన వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు. అమరావతి రెసిడెన్షియల్ హెల్త్‌స్కీం ద్వారా వర్కింగ్ జర్నలిస్టులకు, అమృత పథకం ద్వారా అనాథలకు ఉచితంగా వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. అన్ని ప్రభుత్వాసుపత్రులతోపాటు కార్పొరేట్ ఆసుపత్రుల్లో కూడా ఈ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వీటి పూర్తి సమాచారం ఎన్టీఆర్ యాప్ డౌన్‌లోడ్ చేసుకుంటే లభ్యమవుతుందని, మరింత సమాచారంకోసం 104 టోల్‌ఫ్రీ నెంబరును సంప్రదించాలని తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్ గుంటూరు ఆసుపత్రుల్లో 12 సంవత్సరాల్లోపు ఉన్న బధిరులకు ప్రతి బుధవారం రూ.ఆరులక్షలు విలువైన ఉచితవైద్యం అందజేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా కోఆర్డినేటర్ ప్రకాశరావు, మేనేజర్ పి.సత్యశ్రీనుబాబు, ఆరోగ్యమిత్రలు పాల్గొన్నారు.

జిల్లాలో 69,301 శస్త్రచికిత్సలు

జిల్లాలో ఎన్టీఆర్ వైద్యసేవ పథకం కింద 2014 ఏప్రిల్ నుంచి 2017 ఏప్రిల్ వరకు 69,301 శస్త్రచికిత్సలకు గానూ 182కోట్లు ఖర్చుచేసినట్లు తెలిపారు. ఎంప్లాయీస్ హెల్త్‌స్కీంలో 5629 శస్త్రచికిత్సలు, వర్కింగ్ జర్నలిస్ట్ పథకంలో 54 శస్త్రచికిత్సలు, ఆరోగ్యరక్ష పథకం కింద 53 శస్త్రచికిత్సలునిర్వహించినట్లు చెప్పారు. గిరిజనప్రాంతంలో నెలకు ఐదు వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో సేవలు..

జిల్లాలో ప్రైవేటు నెట్‌వర్క్ ఆసుపత్రుల కింద సింధూర, కిమ్స్,బగ్గు సరోజినీదేవి, జీవిమ్మార్ వరలక్ష్మీకేర్, జెమ్స్, గొలివి ఆసుపత్రులు, ఈహెచ్ఎస్ పథకంలో దంతవైద్య సేవలు గాదం, సూర్య, ఉషా, కమల విలేకర్, సంపత్‌వినాయక డెంటల్ ఆసుపత్రుల్లో సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

రైలు నుంచి జారిపడి విద్యార్థి మృతి

ఆమదాలవలస రూరల్/వీరఘట్టం: శ్రీకాకుళం రోడ్డు (ఆమదాలవలస) రైల్వేస్టేషన్ సమీపంలో దాండ్రసిమెట్ట వద్ద శనివారం ఇంజినీరింగ్ విద్యార్థి సుదీర్‌కుమార్ (20)మృతిచెందాడు. సంఘటన స్థలంలో దొరికిన ఆధార్, రేషన్ కార్డు ఆధారంగా జీఆర్పీ పోలీసులు వీరఘట్టం బార్నాలవీధికి చెందిన సుదీర్‌కుమార్‌గా గుర్తించి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. దీంతో సమాచారం అందుకున్న బంధువులు రిమ్స్‌కు చేరుకున్నారు. సుదీర్‌కుమార్ విశాఖలో ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. తన అక్క సంధ్యారాణి భువనేశ్వర్‌లో ఉద్యోగిగా పనిచేస్తుండడంతో అక్కడకు వెళ్తానని చెప్పాడని, ఈప్రయత్నంలో రైలు నుంచి జారిపడి ఉండవచ్చనిబంధువులు చెబుతున్నారు. సుదీర్‌కుమార్ మృతితో వీరఘట్టంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఒక్కగానొక్క కుమారుడు మృతిచెందడంతో తండ్రి రామకృష్ణ, తల్లి ప్రమీల కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

జారిపడి ఒకరికి గాయాలు

శ్రీకాకుళంరోడ్డు (ఆమదాలవలస)రైల్వేస్టేషన్‌లో ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ ఎక్కేందుకు ప్రయత్నించి పాలకొండకు చెందిన యలమంచిలి మల్లేశ్వరరావు శనివారం గాయపడ్డాడు. జీఆర్పీ పోలీసులు 108 కు సమాచారం అందించి క్షతగాత్రుడ్ని రిమ్స్‌కు చికిత్స నిమిత్తం తరలించారు.

ఒడిశా


మాట్లాడుతున్న నారాయణరావు

రానున్న ఎన్నికల్లో బీజేడీ విజయం తథ్యం

పర్లాకిమిడి: రానున్న ఎన్నికల్లో బీజేడీ విజయం తథ్యమని మాజీ ఎమ్మెల్యే కె.నారాయణరావు తెలిపారు. శనివారం గజపతి జిల్లా కాశీనగర్ సమితి బిజూ కల్యాణమండపంలో ఆమోగా, ఆమో వికాస్(మన ఊరు, మన అభివృద్ధి) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేడీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్ చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రతీ ఇంటికి చేరేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేడీ జిల్లా అధ్యక్షుడు ప్రదీప్‌నాయక్, పార్టీ యువజన నాయకుడు పి.కృష్ణ, కాశీనగర్ సమితి అధ్యక్షుడు సింహాద్రి, రొక్కం రాంప్రసాద్, వైకుంఠరావు పాల్గొన్నారు.

పర్లాకిమిడిలో లోక్ అదాలత్

పర్లాకిమిడి: పర్లాకిమిడి జేఎంఎం కోర్టులో మోహన, ఆర్.ఉదయగిరి కోర్టులకు సంబంధించి నిర్వహించిన లోక్‌అదాలత్‌లో 3,236 కేసులకు గాను 2,450 కేసులు విచారణ జరిగాయి. రూ.లక్షా 96వేల893 జరిమానా రూపంలో ఆదాయం వచ్చింది. జిల్లా జడ్జి దుర్గాశంకర్‌మిశ్రో,ఉచిత న్యాయసలహా విభాగం కార్యదర్శి ప్రగ్యోతి రౌత్, అదనపు జిల్లా జడ్జి వేణుధర పాత్రో ఆధ్వర్యంలో లోక్‌అదాలత్ జరిగింది.


పర్లాకిమిడిలో రోడ్డుపై చేరిన నీరు

ఎడతెరిపిలేని వర్షాలు

పర్లాకిమిడి : పర్లాకిమిడిలో శనివారం భారీ వర్షం కురిసింది. మూడురోజులు ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తుండడంతో కాలువలు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి. రోడ్లపై నీరు భారీగా చేరింది.

300 మందికి రక్తపరీక్షలు

పర్లాకిమిడి: గజపతి జిల్లా గుమ్మా సమితి యు.అబాసింగి గ్రామంలో ఆరోగ్యసిబ్బంది 300 మందికి రక్తపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంతోష్‌కుమార్, డీఈఓ ముంగల్‌బెహెరా, మనోజ్‌కుమార్, ఎంపీహెచ్ఈ తిరుపతిరావు, ఏఎన్ఎం సరస్వతి, మేల్ హెల్త్‌వర్కర్ నాగరాజు పాల్గొన్నారు.

వైజ్ఞానిక అంశాలపై ఆసక్తి అవసరం

పర్లాకిమిడి: విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచే వైజ్ఞానిక అంశాలపై ఆసక్తి అవసరమని రాయగడ డీఆర్పీ ధవళేశ్వర్‌కుమార్ తెలిపారు. శనివారం రాయగడ శిశుమందిర పాఠశాలలో హెచ్ఎం సోమేంద్రనాథ్ ఆధ్వర్యంలో వైజ్ఞానిక ప్రదర్శన జరిగింది.


మాట్లాడుతున్న డీఆర్పీసీ ధవళేశ్వర్‌కుమార్


ఆంధ్రజ్యోతి ఆదివారం క్లాసిఫైడ్స్

ANDHRA JYOTHI AJC CLASSIFIEDS

Available Categories List

AUTOMOTIVE | HOME NEEDS
BUSINESS SERVICES | PROFESSIONAL SERVICES
BUILDING & CONSTRUCTION | PEOPLE CARE
BEUTY & PERSONAL CARE | REAL ESTATE
COMPUTERS | TO-LET
CELL POINTS | TOURS &TRAVELS
EDUCATION | JOBS
HEALTH CARE | COLOUR CLASSIFIEDS & MORE

AGRICULTURE



శ్రీరామకృష్ణ ఇంజనీరింగ్, చౌక్‌బజార్, శ్రీకాకుళం. మావద్ద టెక్స్‌మో,ఆక్వాటెక్స్ పంపుసెట్‌లు రక్షా CPUC,UPVC పైపులు,ఆక్వాటెక్ వాటర్ ట్యాంకులు లభించును మీ పేర్ల సూర్యనారాయణ (రవి), 9246631400.
AJS-345123

రైతుమిత్ర, ప్రో॥ దోని కొండలరావు(బుజ్జి), బన్నువాడ వెల్లేదారి టెక్కలి, మావద్ద ఎరువులు,పురుగు మందులు,విత్తనములు, స్ప్రేయర్స్, చెదల మందులు హోల్‌సేల్‌గా అమ్మబడును. సెల్:9440564232
AJS-

BUILDING MATERIALS



వెంకటపద్మ ఎంటర్‌ప్రైజెస్, చౌక్‌బజార్, శ్రీకాకుళం. మా వద్ద సిమెంట్, ఐరన్, బిర్లా వైట్, సిమెంట్ రేకులు హోల్‌సేల్ ధరలకే లభించును. 9440195080.
AJS-345124

మహేంద్ర స్టీల్ ఇండస్ట్రీస్, అన్ని రకముల S.S.పైపులు, TATA Steel Pipes తదితర సామాగ్రి సరసమైన ధరకే లభించును. రుప్ప చిన్న, సెల్: 9440001941, 9392119000.
AJS-345077

MARBLE & TILES

శ్రీ వినాయక టైల్‌మార్ట్, మావద్ద అన్ని కంపెనీల టైల్స్, మరియు శానిటరీ ఐటెమ్స్ అతి తక్కువ ధరలకే లభించును. ఫరీద్‌పేట గ్రామం, కొయిరాల జంక్షన్, దుర్గగుడి ప్రక్కన, ఎన్.హెచ్-5 రోడ్, శ్రీకాకుళం. ఫోన్: 9177705282, 9704715798.
AJS-305816

BUSINESS SERVICESS



పాన్‌కార్డ్ @ 120/- బ్యాంకు లావాదేవీలు, భూమి మరియు వాహనాల రిజిస్ట్రేషన్, ఉద్యోగ నిమిత్తం, ఆదాయ పన్ను చెల్లింపులు తదితర లావాదేవీలు కొరకు సంప్రదించండి... ప్రవీణ్ అసోసియేట్స్, కె.టి.రోడ్, పలాస. సెల్: 9989951999, 7842938938.
AJS-360611

శ్రీ సూర్య మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటి లిమిటెడ్ మా సొసైటి నందు రోజు వారి, నెలవారి,ఫిక్స్‌డ్ డిపోజిట్ మరియు నెలవారి వడ్డీ పొందే పథకాలు కలవు. శ్రీ సూర్య మేక్స్ లిమిటెడ్, నరసన్నపేట (శ్రీదేవి థియేటర్ దరి) సొసైటీనందు షేర్లు తీసుకున్నవారికి లాభాలు పంచడం సదుపాయం మరియు ఋణ సౌకర్యం కలదు. సెల్: 9154322733, 7659054394
AJS-360699

● మీ ఇంట్లోనే ఉంటూ నెలకు రూ. 1000/- నుండి 1500/- ఎల్.ఈ.డి, పేపర్ ప్లేట్స్, క్యాండిల్, సాక్స్ మిషన్స్ మొ॥వివరాల కొరకు మీ పేరు అడ్రస్ SMS చేయండి. కల్పన ఎంటర్‌ప్రైజెస్ ఫోన్: 8510998157/315 AJH-11695

సరికొత్త వ్యాపారం... మైన్‌సోలార్ ప్యానల్ L.E.D లైట్‌చౌక్ అస్సెంబుల్ వర్కు, మేకింగ్ చార్జ్ కలదు. Rs: 150/-, Male/ Female, Contact: 9069969425.
AJC-397063

LOANS

శ్రీ నరసింహ Financial Ltd. ఆస్తి పై, విద్యార్థులకు, రైతులకు, కొత్త వ్యాపారులకు, ప్రైవేటు, ప్రభుత్వ ఉద్యోగులకు, అపరిమిత రుణాలు, సంప్ర: 9581576302.
AJC-397055

CLOTH STORES



అంధవరపు సత్యనారాయణ సన్, నెహ్రూరోడ్, శ్రీకాకుళం. మా వద్ద ఉప్పాడ, కంచి, ఫ్యాన్సీ, చేనేత చీరలు మరియు సూటింగ్ & షర్టింగ్స్ లభించును. సెల్: 9390016937.
AJS-345078

EDUCATION



నవ్యమైన బోధన... నాణ్యమైన విద్య... అమ్మఒడి ఇంగ్లీష్ మీడియం స్కూల్, శ్రీ సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ, రిజిష్టర్డ్ నెం. 412/2006, రోటరీనగర్, ఆర్.టి.సి.కాంప్లెక్స్ దగ్గర, టెక్కలి.
AJS-305894

రాజాం "విజేత" C/o సత్యడిగ్రీ కాలేజ్,రాజాం DSc-Long టర్మ్ బ్యాచ్ 01-01-2017 ఉ॥ 9గం॥లకు పంచాయితీ సెక్రటరీస్ నూతన బ్యాచ్ 01-01-2017 ఉ॥9గం॥ ప్రా॥ VRO,VRA, పాలిటెక్నిక్, APRJC,కానిస్టేబుల్స్ శిక్షణాసంస్థ. సెల్‌నెం.9948869900
AJS-360260

PLAY SCHOOL

మీ చిన్నారుల బంగారు భవిష్యత్తుకై... సంవత్సరం ఎనిమిది నెలల వయస్సు గల పసిపిల్లలకు ఆట పాటలతో లాలించి విద్యాబుద్ధులు నేర్పబడును. మీ చిన్నారుల బంగారు భవిష్యత్తుకు ఇదొక చక్కటి పునాది... లవ్‌లీ కిడ్స్ ప్రీ స్కూల్, పి.ఎం.ఆర్.కాంప్లెక్స్, కె.టి.రోడ్, కాశీబుగ్గ, సెల్: 7386623343, 8790085670
AJS-360606

HINDI TUTION

హారిక హిందీ విద్యాలయం... హిందీ విద్వాన్, భూషణ్, విశారద పరీక్షల కొరకు సంప్రదించండి. ఎంతోమంది విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్‌ను అందించిన సంస్థ. రోటరీనగర్, కాశీబుగ్గ. సెల్: 9553868818
AJS-360607

COACHING CENTER

జగన్ కోచింగ్ సెంటర్-కాశీబుగ్గ 10వ తరగతి అర్హతతో SSC కానిస్టేబుల్స్,RRB, బ్యాంక్స్ etc ఉద్యోగాల శిక్షణకు క్లాసులు ప్రారంభమైనవి. హాస్టల్ వసతి కలదు. సెల్: 9866596316, 8886098976
AJS-360608

MAGAZINES SHOP

రాజా పాన్‌షాప్, నెహ్రూరోడ్, శ్రీకాకుళం. బ్యాంక్,రైల్వే,SSC మరియు EAMCET,NEET,IIT అన్ని పోటీ పరీక్షలకు మ్యాగ్జైన్స్ అమ్మకమునకు కలదు.సంప్ర॥: 8500324114
AJS-345131

HOTELS




హోటల్ రాయల్‌వింగ్స్ & న్యూ రిలాక్స్ ఇన్, వెజ్ & నాన్‌వెజ్ రెస్టారెంట్. రామలక్ష్మణ జంక్షన్ దగ్గర, శ్రీకాకుళం. మా వద్ద రుచికరమైన వంటలు లభించును. మరియు కేటరింగ్ సదుపాయం కలదు. సెల్: 9440105589
AJS-305817

ఆకాంక్ష హోటల్ & కర్రీపాయింట్, కాస్మోపాలిటన్ క్లబ్ ప్రక్కన, కిన్నెర థియేటర్ రోడ్డు పాత బస్టాండ్, శ్రీకాకుళం. మా వద్ద రుచికరమైన వంటలు లభించును. మరియు కేటరింగ్ సదుపాయం కలదు. సెల్: 9912999556.
AJS-345080

శ్రీ విజయలక్ష్మి ఫ్యామిలీ రెస్టారెంట్.. మా వద్ద రుచి, శుచికరమైన శాఖాహార, మాంసాహార పదార్థములు లభించును. రామతీర్థం రోడ్, రణస్థలం. సెల్: 9963656662.
AJS-305819

HOME NEEDS



PROVISIONS

SVR DEPARTMENTAL STORES మావద్ద మీ గృహ అవసరాలకు మరియు శుభకార్యములకు కావలసిన నాణ్యమైన కిరాణా సరుకులు, జనరల్ స్టోర్స్ సరసమైన ధరలకు లభించును. విశాఖ డైరి ప్రక్కన, బజారువీధి,నరసన్నపేట.
AJS-360413


GREETINGS



గాయత్రి ప్రైవేట్ ఐ.టి.ఐ. అడ్మిషన్లు ప్రారంభమైనవి. సీట్లు పరిమితం. మేనేజ్‌మెంట్ & స్టాఫ్. గాయత్రి ప్రైవేట్ ఐటిఐ, శ్రీకాకుళం. ఫోన్: 9440828366,9440321654
AJS-360412

కె.నారాయణరావు, ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల, పూతికవలస, సీతంపేట మండలం. 10వ తరగతి పరీక్షలు ఉత్తీర్ణులైన విద్యార్థినీ,విద్యార్థులకు ఇవియే మా శుభాకాంక్షలు.
AJS-360652

HEALTH



పచ్చకామెర్లకు మందు... దీర్ఘకాలిక ప్రాణాంతకమైన పచ్చకామెర్లు వ్యాధి నివారణకు పసరమందు ఇవ్వబడును. అపర్ణ దంతం నర్సింగ్ హోం, దంతంవీధి, కాశీబుగ్గ, సెల్: 9505141980
AJS-360609

డా॥ కమల్ విలేకర్స్ మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ ఇచ్చట డాక్టర్ ఎన్.టి.ఆర్.వైద్యసేవ, ఇ.హెచ్.ఎస్., డబ్ల్యు.జె.హెచ్.ఎస్. సేవలు ఉచితంగా అందించబడును. చిన్నబజార్, శ్రీకాకుళం. ఫోన్: 08942-222955.
AJS-305818

సుమిత్రా డాక్టర్స్ ప్లాజా, టెక్కలి,గైనిక్, జనరల్,ఆర్థో,న్యూరో,స్కిన్,ENT డెంటల్ డాక్టర్స్ అందుబాటులో ఉందురు. 08945-245066, సెల్: 8886347965.
AJS-305895

HOMEO

వివేకానంద కంప్యూటరైజ్డ్ హోమియో క్లినిక్. ఆస్థమా, బి.పి., షుగర్, ఆర్థరైటిస్, స్పాండిలైటిస్, స్త్రీల సమస్యలు, సంప్ర॥: డాక్టర్ కె.వివేకానంద, కొన్నావీధి, పి.ఎస్.ఎన్.ఎం. స్కూల్ ఎదురుగా, శ్రీకాకుళం. వి.ఎన్.రాజా కాంప్లెక్స్, ఆమదాలవలస. 9293763613
AJS-345132


JEWELLERY



ఆనందసాయి జ్యూయలర్స్, మావద్ద అన్ని రకముల బంగారు, వెండి ఆభరణములు లభించును. కిల్లాన కాంప్లెక్స్, పెట్రోమాక్స్‌వీధి, శ్రీకాకుళం. ఫోన్: 08942-227345. ప్రో: కిల్లాన తిరుమలరావు.
AJS-305815

శ్రీ కృష్ణా గోల్డ్ 91.6 కెడిఎం బంగారు ఆభరణములు, వెండి మరియు జాతిరాళ్లు మా ప్రత్యేకత. పెట్రోమ్యాక్స్‌వీధి, శ్రీకాకుళం. మీ... సతీష్, సెల్: 99086 96372.
AJS-345079

REAL ESTATES



సత్యసాయి కన్‌స్ట్రక్షన్స్, న్యూకాలనీ,నియర్ డైమాండ్‌పార్క్ B.M.P.S., మేడపైన SKLM. Satyanarayana.B., B.Tech Civil, B.L., Regd. కాంట్రాక్టర్ & కన్సల్టెంగ్ ఇంజనీర్ Building Plans,Approvals,Estimations 9849017375
AJS-345136

సాయిలోటస్ గార్డెన్స్, శ్రీకాకుళం. మా వద్ద అతి తక్కువ ధరలకే ప్లాట్స్ ఇన్‌స్టాల్‌మెంట్ బేసిస్‌లో లభించును. మరియు ప్రముఖ ప్రాంతాల్లో సరసమైన ధరలకు వాస్తుకు అనుకూలమైన స్థలాలు విక్రయించబడును. 8500487169
AJS-305820

ప్రకృతి ఎవెన్యూస్ వారి పైడిభీమవరం నందు బ్రహ్మపుత్ర మెగా వెంచర్‌లో (ఉడా ఎల్.పి.నెం: 126/2016) ప్లాట్లు తక్షణం రిజిస్ట్రేషన్ కలవు. మరియు ఇన్‌స్టాల్‌మెంట్స్ సౌకర్యం కలదు. కాంటాక్ట్: 7842585555.
AJS-305821

FLAT FOR SALE


శ్రీకాకుళం ఎన్.హెచ్-5 సాయి డెంటల్ కాలేజ్ ప్రక్కన, హైటెక్ ప్యారడైజ్ నందు ఉడా అప్రూవల్‌తో (1బి.ఆర్.- 7,82,000), (2బి.ఆర్. 10,88,000) ప్లాట్ అమ్మకమునకు కలవు. బ్యాంక్ లోన్ కలదు. 9959612342, 9848594947
AJS-345135

VIDEO & PHOTOGRAPHY



ప్రశాంత్ ఫోటో లామినేషన్.. ఫోటో ఫ్రేమింగ్ & లామినేషన్ ఫ్లెక్సీలు, ఫోటో వీడియోస్, శుభలేఖలు, ఫోటో ఆల్బమ్స్, హైపో లభించును. కె.టి.రోడ్, ఆంధ్రాబ్యాంకు జంక్షన్, కాశీబుగ్గ. సెల్: 9951155822, 8341171038
AJS-360610

WEDDING NEEDS



FUNCTION HALL

శ్రీ లక్ష్మీ శ్రీనివాస ఫంక్షన్‌హాల్ మీ వివాహాది శుభకార్యాలకు శ్రీకాకుళంలో అతిపెద్ద అనువైన ఎ/సి ఫంక్షన్‌హాల్. కిమ్స్ ఆసుపత్రి ఎదురుగా, న్యూ బ్రిడ్జి రోడ్, శ్రీకాకుళం. 9440196550.
AJS-345129

WANTED



విదేశాల్లో పని చేయుటకు వెల్డర్స్ & ఫిట్టర్స్ ,రిగ్గర్స్, హెల్పర్స్,మేషన్స్,కార్పెంటర్స్ మరియు హై కేటగిరి పనిచేయుటకు యువకులను లైసెన్స్‌లు ఉన్న ఆఫీసుల ద్వారా పంపించబడును. శ్రీ అయ్యప్ప కన్సల్టెన్సీ, ప్రొ॥ రంగాల పుణ్యవాసులు,ఇచ్ఛాపురం(అరకభద్ర)సెల్:9704958604
AJS-360557

శ్రీ పంచముఖ టెక్నికల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ నందు వెల్డింగ్ & ఫిట్టింగ్ నేర్పించి గవర్నమెంట్ వారిచే గుర్తింపు పొందిన మేన్‌పవర్ ఆఫీస్ ద్వారాగా పనిచేయుటకు విదేశాలకు పంపించబడును. కె.బాలరాజు. సెల్: 9848609561,08947-321555. ఇచ్ఛాపురం
AJS-360564

వరుడు కావలెను

SC మాల B.Sc.,B.Ed క్వాలిఫికేషన్ గల అమ్మాయికి తగిన వరుడు కావలెను. డైరెక్ట్ కాంటాక్ట్ సెల్: 9848553512
AJS-

శివారు భూములకు

నీరందించాల్సిందే..!

అధికారులను ఆదేశించిన కలెక్టర్ ధనుంజయరెడ్డి

వంశధార కాలువలో నీటి ప్రవాహం పరిశీలన



మాట్లాడుతున్న కలెక్టర్ ధనుంజయరెడ్డి

పలాస: శివారు భూములకు నీరందించాల్సిందేనని వంశధార ఇంజినీరింగ్ అధికారులను కలెక్టర్ ధనుంజయరెడ్డి ఆదేశించారు. ఈమేరకు శనివారం సాయంత్రం ఆయన.. పలాస చేరువలోని దేశబట్టి, వంశధార కాలువలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జాతీయ రహదారి శాసనం వద్ద వంశధార నీరు, దేశబట్టి కాలువ నీరు కలిసే ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం సీతమ్మ గుడి వద్ద జగన్నాథ సాగరంలో కలిసే వంశధార నీటి ప్రవాహాన్ని చూశారు. ఇదే ప్రాంతంలో దేశబట్టి నీరు వంశధార కాలువలో కలిసే ప్రాంతంలో వెనక్కి మళ్లుతున్న నీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ... వజ్రపుకొత్తూరు మండలంలో శివారు భూములకు ఏటా వంశధార నీరు రావడం లేదనే ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. దీన్ని యుద్ధప్రాతిపదికన సరి చేయాలన్నారు. అదే విధంగా జగన్నాథసాగరంలోకి పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీకి చెందిన మురుగునీరు చేరుతుందనీ.. ఈ సమస్య శాశ్వతంగా పరిష్కరించేందుకు మున్సిపల్ అధికారులతో కలిసి కాలువ ఆధునికీకరణతో పాటు సమాంతర కాలువ నిర్మించేందుకు ప్రతిపాదన చేయాలని ఆదేశించారు. ఆయనతో పాటు వంశధార ప్రాజెక్టు చైర్మన్ ఎం.బాలకృష్ణ, టెక్కలి ఆర్డీవో ఎం.వెంకటేశ్వరరావు, విశ్రాంత సూపరింటెండెంట్ ఇంజినీర్ రమణమూర్తి, ఏఈ సూర్యప్రకాశరావు తదితరులు ఉన్నారు.

'బీలబట్టి' రైతులను ఆదుకుంటాం



పొగురు ప్రాంతంలో మాట్లాడుతున్న కలెక్టర్

ఇద్దివానిపాలెం(కవిటి రూరల్): బీలబట్టి పరీవాహక ప్రాంత రైతులను ఆదుకునేందుకు కృషి చేస్తామని కలెక్టర్ ధనుంజయరెడ్డి భరోసా ఇచ్చారు. ఈమేరకు శనివారం ఇద్దివానిపాలెం సముద్ర తీరప్రాంతంలో ని బీలబట్టిని ఎమ్మెల్యే అశోక్‌బాబుతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రైతుల సమస్య లను కలెక్టర్‌కు వివరించారు. ఏటా వర్షాకాలంలో వరి పంటకు ముంపునకు గురవుతోందని.. తద్వారా రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని చెప్పారు. దీంతో రైతులు డొంకూరు పుక్కళ్లపాలెం, ఇద్దివానిపాలెం తీర ప్రాంతాల్లో ఈ పొగురు తీసే కార్యక్రమం రైతులు చందాలు వేసుకుని చేపడుతుంటారనీ.. దీనివల్ల వారిపై ఏటా ఆర్థిక భారం పడుతోందన్నారు. స్పందించిన కలెక్టర్ రైతులను ఆదుకునేందుకు తప్పకుండా సహకరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు రమేష్ సర్పంచ్ శ్రీరాంప్రసాద్, ఆర్డీవో వెంకటేశ్వరరావు, పీడీ నరసింగరావు, తహసీల్దార్ ఉమామహేశ్వరరావు, ఎంపీడీవో చిరంజీవి, ఏవో నరసింహమూర్తి, ఎంపీటీసీ సభ్యుడు విజయ్, జడ్పీటీసీ మాజీ సభ్యుడు పొందల కృష్ణారావు ఉన్నారు.



ఒక్క క్లిక్‌తో..

● అందుబాటులో పోటీ పరీక్షల సమస్త సమాచారం
● ఉద్యోగాల వివరాలు, నోటిఫికేషన్లు కూడా తెలుసుకోవచ్చు
● యువతకు ఉపయోగపడే 'మ్యాడ్‌గై' యాప్

(శ్రీకాకుళం సిటీ)
ప్రభుత్వ నిర్వహణలో ఏయే పోటీ పరీక్షలు ఎప్పుడుంటాయి...? ఇతర రాష్ట్రాల్లో ఏమి ఉన్నాయి....? ఏయే నోటిఫికేషన్లు ఎప్పుడు వెలువడుతున్నాయి. పుస్తకాల కొనుగోలు వంటి సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని ఉందా..! అయితే మరెందుకు ఆలస్యం.. స్మార్ట్ ఫోన్ తీసుకుని ఒక్క క్లిక్ చేయండి సమస్త సమాచారం మీ ముందు ఉంటుంది. అనేక సందేహాల నివృత్తితో పాటు ఆపై సాధనకు వేలాది రూపాయలు వెచ్చించాల్సిన అవసరం కూడా ఉండదు.




ప్రభుత్వరంగ ఉద్యోగాలకు సంబంధించి సమగ్ర సమాచారాన్ని, సాధన సంపత్తి 'మ్యాడ్‌గై లాబ్స్ యాప్' రూపంలో వచ్చేసింది. విద్యారంగ నిపుణులు, యువత దీనిని సద్వినియోగం చేసుకోవాలని సలహా ఇస్తున్నారు. ఆండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్ ద్వారా గూగుల్‌లో 'మాడ్‌బై లాబ్స్ యాప్' అని టైప్ చేస్తే యాప్ ఓపెన్ అవుతుంది. పేరు, ఇతర వివరాలు నమోదు చేసిన తర్వాత ఓటీపీ(ఒన్‌టైమ్ పాస్‌వర్డ్) వస్తుంది. దానిని వినియోగించిన తర్వాత యాప్ పూర్తిగా డౌన్‌లోడ్ అవుతుంది. ఒకసారి డౌన్‌లోడ్ అయిన తర్వాత ఈ యాప్ ద్వారా దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఉద్యోగాలు, వాటి పోటీ పరీక్షలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని తెలుసుకోవచ్చు.

మనం రిజిస్టర్ అయిన తర్వాత నియమబద్ధ సాధన, ఆటుపై ఆన్‌లైన్ పరీక్షలు కూడా నిర్వహిస్తుంది.

తెలుగులోనూ సమాచారం
ఈ యాప్‌లో ఇంగ్లీష్, తెలుగు, తమిళం, కన్నడ భాషల్లో సమాచారం అందుబాటులో ఉంది. జాతీయస్థాయి ఉద్యోగాలు అయితే కన్నడంలో, తెలుగు రాష్ట్రాల ఉద్యోగాల కోసం తెలుగులో మెటీరియల్ సిద్ధంగా ఉండడం మన ప్రాంత వాసులకు ఉపయోగపడే విషయం.


మ్యాడ్‌గై యాప్ ఇదే



సత్తా చెబుతుంది....
గ్రూపులో మనం ఏ స్థానంలో ఉన్నామో యాప్ తెలియజేస్తుంది. సాధన బాగుందా, లేదా, ఇంకా మెరుగుపడాలా అన్న విశ్లేషణ కూడా చెబుతుంది. సందేహాలుంటే నిర్ధారిత సమయంలో వాటిని సంధించి, సమాధానాలు సైతం తెలుసుకోవచ్చు. మొత్తం సమాచారంలో చాలా వరకూ ఉచితం కాగా, పరిమితంగా కొన్ని రకాల తరగతులకు నామమాత్రపు రుసుం (రూ.99, రూ.199) యాప్ కోరుతుంది. ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా ఈ ప్రక్రియ పూర్తిచేసుకోవచ్చు. మనకు సమాచారం కావాలనుకుంటే చెల్లింపులు చేసుకోవచ్చు. వద్దనుకుంటే అవసరం లేదు.

వెన్నంటి ఉంటుంది
ఆయా పోటీ పరీక్షలను అనుసరించి ఏ విధంగా సాధన చేయాలో పూర్తిగా తెలియజేస్తుంది. దానికి కావాల్సిన మెటీరియల్ కూడా అందుబాటులో ఉంచింది. ఒక పోటీ పరీక్షకు సంబంధించి గ్రూపులో

విద్యార్థులకు చాలా ఉపయోగం

తాజాగా అందుబాటులోకి వచ్చిన 'మ్యాడ్‌గై యాప్' చాలా బాగుంది. ఇది విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలకు, పోటీపరీక్షలకు, ఇంజినీరింగ్, డిగ్రీ కళాశాలల్లో క్యాంపస్ సెలక్షన్స్‌కు సంబంధించిన ఎన్నో అంశాలు ఇందులో ఉన్నాయి. అర్థమెడిక్, రీజనింగ్, జీకే విభాగాలు అందరికీ ఉపయోగపడతాయి. సాధారణంగా ఈ మెటీరియల్ కొనుగోలు చేయాలంటే వేలాది రూపాయలు వెచ్చించాల్సిన పరిస్థితి. ఈ యాప్ ద్వారా ఆ సమస్య చాలా వరకూ తీరుతుంది.
- మాకెన సతీష్, వ్యక్తిత్వ వికాస నిపుణుడు, విద్యావేత్త

మా కష్టానికి.. ఫలితమెప్పుడో?

ఉద్యోగ స్వరం

● ఏపీ మోడల్ స్కూల్స్ అధ్యాపకులకు నాలుగు నెలలుగా అందని వేతనాలు
● ఆందోళన చేస్తున్నా.. స్పందించని ప్రభుత్వం


ఆందోళన చేస్తున్న ఏపీ మోడల్ స్కూల్ అధ్యాపకులు(ఫైల్)

పోలాకి: ఎంతో ఉన్నతమైన ఆశయంతో ప్రారంభించిన ఏపీ మోడల్ స్కూల్స్ నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టడంలేదు. ఆయా పాఠశాలల్లో ఉత్తమ విద్యబోధన సాగుతున్నా.. అధ్యాపకులకు మాత్రం నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదు. దీంతో అధ్యాపకులు ఆందోళన బాటపడుతున్నారు.


ఉన్నతాధికారులకు సమస్యను తెలియజేస్తున్న అధ్యాపక సంఘం నాయకులు (ఫైల్)

జిల్లాలో 14 స్కూల్స్..
2013లో అప్పటి సర్కార్ రాష్ట్ర వ్యాప్తంగా 163 మోడల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేసింది. ఇదే సమయంలో జిల్లావ్యాప్తంగా 14 ఏపీ మోడల్ స్కూల్స్‌ను ప్రారంభించారు. ఇందులో ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకూ విద్యాబోధన చేస్తున్నారు. అన్ని స్కూల్స్‌లో సుమారు 10వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరు ఏటా అత్యున్నత ఫలితాలు సాధిస్తున్నారు.

ఆందోళన బాటలో అధ్యాపకులు
ఏపీ మోడల్ స్కూల్ అధ్యాపకులు ఇంతవరకూ ఉత్తమ బోధన చేసి తద్వారా మంచి ఫలితాలు రాబట్టారు. అయితే ప్రస్తుతం ప్రభుత్వం జీతాలు చెల్లించకపోవడంతో వారు విద్యబోధన పక్కన పెట్టి ఆందోళనకు దిగాల్సిన పరిస్థితులు ఎదురయ్యాయి.

విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరం..
ఏపీ మోడల్ స్కూల్స్ విద్యాప్రమాణాల్లో మేటిగా ఉండడంతో విద్యార్థులు అధిక సంఖ్యలో పాఠశాలల్లో చేరుతున్నారు. ఉత్తమ ఫలితాలు సాధిస్తుండడంతో ఈ స్కూల్స్‌లో సీటు ఆశిస్తున్న వారి సంఖ్య ఏటా పెరుగుతోంది. ఈ తరుణంలో కేంద్ర ప్రభుత్వం ద్వంద్వ వైఖరి విద్యార్థుల భవితపై పడే అవకాశం ఉంది. ఇప్పటికైనా ఈ అంశంపై స్పందించాల్సి ఉంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఒప్పందం కుదిరినా..
మోడల్ స్కూల్స్ ప్రారంభానికి తొలుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నిర్వహణకు ఒప్పందం కుదిరింది. తొలి ఏడాది నిర్వహణకు అయ్యే ఖర్చులో కేంద్రం 75శాతం, రాష్ట్ర ప్రభుత్వం 25శాతం.. రెండో ఏడాది 50శాతం చొప్పున... మూడో సంవత్సరం కేంద్రం 25శాతం, రాష్ట్రం 75శాతం, నాలుగో ఏడాది రాష్ట్ర ప్రభుత్వం 100 శాతం భరించేందుదకు ఒప్పందం కుదుర్చుకున్నారు. తొలి ఏడాది అంతా సవ్యంగా సాగినా.. రెండో ఏడాది 50శాతం నిధులు సమకూర్చాల్సిన కేంద్ర ప్రభుత్వం దాన్ని భరించకుండా రాష్ట్రప్రభుత్వానికే నిర్వహణ బాధ్యతలు అప్పగించింది. దీంతో అప్పటి నుంచి సమస్య మొదలైంది. తుదకు అధ్యాపకులకు జీతాలు చెల్లించలేని పరిస్థితి దాపురించింది.

జీతాలు చెల్లించకపోవడం వాస్తవమే...

ఏపీ మోడల్ పాఠశాల అధ్యాపకులకు నాలుగు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం వాస్తవమే. ఈ విషయంపై ఉన్నతాధికారులకు లేఖ రాశా. త్వరలో జీతాలు చెల్లించే అవకాశం ఉంది. అధ్యాపకులు ఆందోళన చెందొద్దు. సహనం కోల్పోవద్దు.
- డబ్బీరు గణేష్ పట్నాయక్, ప్రిన్సిపాల్, ఏపీ మోడల్ స్కూల్, ఈదులవలస

ఆ ఒప్పందాలు లేవు

పాఠశాలలు ప్రారంభించే సమయంలో ప్రభుత్వాలు చేసుకున్న ఒప్పందాలు ఇప్పుడు లేవు. ఈ కారణంగా అధ్యాపకుల జీతాల చెల్లింపులకు గడ్డుపరిస్థితి ఏర్పడింది. కష్టపడే వారికి ఫలితం లేదు.
- కె. వాసుదేవరావు, గణిత అధ్యాపకుడు ఏపీ మోడల్ స్కూల్, ఈదులవలస

విధులు చేపడుతూనే.. ఆందోళన..

విధులు నిర్వర్తిస్తూనే.. ఆందోళన చేస్తున్నాం. నాలుగు నెలలుగా జీతాలు లేక కుటుంబ పోషణ కష్టమవుతోంది. అధ్యాపకుల సంఘం ద్వారా పోరాటం కొనసాగిస్తున్నాం.
గుంటు లక్ష్మీనారాయణ, ఏపీ మోడల్ స్కూల్ అధ్యాపక సంఘం రాష్ట్రనాయకుడు, ఈదులవలస, పోలాకి మండలం

ఏటా ముంపులోనే..

● నీటమునిగిన పంట పొలాలు
● వర్షాకాలంలో తప్పని సమస్య
● నష్టపోతున్న రైతులు

కవిటి రూరల్ : పుటియాదల బీల ప్రాంతం రైతులు ఏటా వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులపాలవుతున్నారు. పంట పొలాలన్నీ ముంపునకు గురవుతుండడంతో ఆర్థికంగా చితికిపోతున్నారు. వాస్తవంగా ఆ ప్రాంత అన్నదాతలు సుమారుగా 800 ఎకరాలు వరి సాగుచేస్తుంటారు. అయితే ఏటా వర్షాకాలంలో రంగాల గెడ్డ, బీలబట్టి, గొనామారిగెడ్డ ఉధృతంగా ప్రవహిస్తుంటాయి. దీంతో సుమారుగా 200 నుంచి 300 ఎకరాలు నీటిముంపునకు గురవ్వగా.. పంట నాశనమవుతుంది. అయితే ఈ నీటిని తొలగించేందుకు ఏటా పుక్కళ్ల పాలెం, ఇద్దివానిపాలెం, సముద్ర తీర ప్రాంతంలో పొగురుతీసే కార్యక్రమం (వర్షపు నీరు సముద్రంలోకి మళ్లించడం) రైతులు చేపడుతుంటారు. వర్షాల తీవ్రత బట్టి మూడు నాలుగుసార్లు పొగురుతీస్తే కానీ పంట పొలాల్లో ఉన్న వర్షపు నీరు ఖాళీ కాదు. దీంతో ఏటా రూ. 40వేల నుంచి రూ.50 వేల వరకూ రైతులు వెచ్చించాల్సి వస్తోంది. దీనికోసం వారంతా చందాలు ఎత్తుకోవాల్సి వస్తోంది.


పొగురుతీత కార్యక్రమం చేపడుతున్న దృశ్యం (ఫైల్)

ముంపు సమస్య తప్పడం లేదు

ఏటా వర్షాకాలంతో ముంపు ఇబ్బందులు తప్పడం లేదు. వరినాట్లు కాపాడుకోవాలంటే పొగురుతీయాల్సిందే! అయితే రైతులపై ఆర్థిక భారం పడుతుంది. ప్రభుత్వం కొంత సాయమందిస్తే.. అన్నదాతలకు ఊరట లభిస్తుంది.
- బెందాళం లక్ష్మీ ప్రసాద్, రైతు

రైతులపై ఆర్థిక భారం

ఏటా వర్షాకాలంలో పుటియాదల బీల ప్రాంతంలో పొలాలు ముంపునకు గురవుతున్నాయి. వర్షపు నీటిని తొలగించాలంటే.. రైతులందరూ చందాలు ఎత్తుకుని పొగురు తీసే కార్యక్రమం చేపట్టాల్సి వస్తోంది. ఒక్కోసారి మూడు, నాలుగు సార్లు పొగురుతీత చేపడుతుంటాం. దీంతో రైతులలపై ఆర్థిక భారం పడుతుంది.
- బెందాళం వెంకటేశ్వరరావు, రైతు

● 300 ఎకరాలు నీటిలోనే...
ఇదిలా ఉండగా ఈ ఏడాది పుటియాదల బీల ప్రాంతంలో సుమారుగా 300 ఎకరాలకు పైగా వరి పైరు నీటి మునిగింది. ఈ నీటిని తొలగించేందుకు పుక్కళ్ల పాలెం సముద్రతీరంలో పొగురుతీసే కార్యక్రమం చేపట్టారు. అయితే ఇటీవల కురుస్తున్న వర్షాలకు పొగురు తీసే ప్రాంతం ఇసుకమేటలు వేయడంతో సుమారుగా 150 ఎకరాల వరి పైరు ఇంకా నీటలోనే మునిగి ఉంది. 15 రోజులుగా ఇదే పరిస్థితి ఉండడంతో పంట దెబ్బతినే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు.


నీటి మునిగిన పంట పొలాలు



పూలబంద
నౌపడా-మెళియాపుట్టి రోడ్డు టెక్కలి సమీపంలో ఉన్న ఓ బంద చూపరులకు కనువిందు చేస్తోంది. గుర్రపుడెక్క పూలు మొత్తం విస్తరించడంతో అటువైపుగా వెళ్లేవారు క్షణం ఆగి ఆ సుందర దృశ్యాన్ని తిలకిస్తున్నారు.
- టెక్కలి



ఉల్లికిపాటు

● ఘాటెక్కుతున్న ఉల్లి ధర
● కిలో రూ.40 పైనే..
● మరింత పెరిగే అవకాశం
● బెంబేలెత్తిపోతున్న ప్రజలు

రాజాంఅర్బన్/ సోంపేట: వంటల్లో అత్యవసరమైన ఉల్లిపాయలు ఘాటెక్కుతున్నాయి. రోజురోజుకూ ధర పెరిగిపోతుండడంతో వినియోగదారులు బెంబేలెత్తిపోతున్నారు. కిలో ధర రూ.15 నుంచి రూ.40లకు ఎగబాకడంతో జిల్లా ప్రజలపై రోజుకు రూ.ఐదు లక్షల నుంచి రూ.ఏడు లక్షల వరకు అదనపు భారం పడుతోంది. వాస్తవంగా సిక్కోలులో నిత్యం 50 నుంచి 80 టన్నుల వరకు ఉల్లిపాయల విక్రయాలు జరుగుతుంటాయి. అయితే ఇటీవల కాలంలో ఉల్లి ధర ఆకాశన్నంటడంతో దాన్ని కొనుగోలు చేసేందుకు మహిళలు సైతం ఆలోచిస్తున్నారు. ఉల్లిని అధికంగా పండించే కర్నూల్, మహారాష్ట్రలో వాతావరణ ప్రతికూల పరిస్థితులు తలెత్తడంతో ధర పెరిగింది. దిగుమతులు తగ్గిపోవడంతో ఉల్లివ్యాపారాల సైతం విక్రయాలు నిలిపేశారు. డిమాండ్ అధికంగా ఉన్న నేపథ్యంలో కొంతమంది బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అయితే పరిస్థితి ఇలాగే కొనసాగితే.. మరో పది రోజుల్లో రూ.80లకు పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. నిన్నగాక మొన్న టమాట ధర ఆందోళన కలిగించగా, నేడు ఉల్లి ధర సామాన్య, మధ్య తరగతి వర్గాలకు చుక్కలు చూపిస్తోంది. ప్రస్తుతం హోటల్ యాజమాన్యాలు కూడా ధరలు పెంచడంతో వినియోగదారులు కొంతమేర ఇక్కట్లకు గురవుతున్నారు. ఉల్లిదోశ రూ.40 చెబుతుండడంతో ప్రజలు ఉల్లిక్కిపడుతున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి ఉల్లిధరలను నియంత్రించేలా చర్యలు తీసుకోవాలని జిల్లావాసులు కోరుతున్నారు.



ఊరూరా పశుగ్రాస క్షేత్రాలేవీ?

● కొరవడిన అవగాహన
● ఆసక్తి చూపని రైతులు
● ప్రకటనలకే పరిమితమైన పథకం

పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటుకు కొలతలు వేస్తున్న దృశ్యం (ఫైల్)

టెక్కలి : జిల్లాలో పాల ఉత్పత్తుల దిగుబడులు పెంచి రెండంకెల వృద్ధిరేటు సాధించాలనేది జిల్లా అధికార యంత్రాంగం లక్ష్యం. ఇందులో భాగంగా ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు ఏర్పాటు చేయాలని పశుసంవర్ధక శాఖ సన్నద్ధమైంది. ఈ మేరకు ప్రతి గ్రామ పంచాయతీలో ఐదెకరాలు సిద్ధం చేయాలని భావించింది. అయితే రైతులు మాత్రం ముందుకు రావడం లేదు. అవగాహనా లోపంతో వారు ఆసక్తి చూపడం లేదు. ఫలితంగా ఊరూరా పశుగ్రాస క్షేత్రాల పథకం ప్రకటనలకే పరిమితమవుతోంది.

జిల్లాలో పరిస్థితి ఇదీ..
జిల్లాలో 1,100 గ్రామపంచాయతీలు ఉన్నప్పటికీ 4,500 ఎకరాల పరిధిలో ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు ఏర్పాటు చేయాలని అధికారులు సంకల్పించారు. ఈ మేరకు శ్రీకాకుళం, టెక్కలి పశుసంవర్ధకశాఖ డివిజన్లకు లక్ష్యాలను నిర్దేశించారు.. అయితే ఈ పథకం గురించి సంబంధిత సిబ్బంది రైతులకు ఎంత చెబుతున్నా.. అనేకచోట్ల ముందుకు రాని పరిస్థితి నెలకొంది. ఫలితంగా నాలుగు నెలలుగా ఊరూరా పశుగ్రాస క్షేత్రాల పథకం ముందుకు సాగడం లేదు.

లక్ష్యాలను అందుకోలేక..
ఒక్కో ఎకరాకు రెండేళ్లకు రూ.76వేలు ఇచ్చేందుకు గాను పశుసంవర్ధక శాఖ, ఉపాధి హామీ పథకం సంయుక్తంగా నిర్వహించేందుకు ముందుకొచ్చాయి. వీటి పర్యవేక్షణకు నాబార్డు కన్సల్టెంట్ల ఇంజినీర్లు సైతం ఆయా డివిజన్లలో ఏర్పాటుచేశారు. అయితే వారు సకాలంలో రాకపోవడం, రైతులకు అవగాహన కల్పించకపోవడం వంటి కారణాలతో లక్ష్యాలను అందుకోలేకపోయింది. ఇక జిల్లాలో ఇప్పటివరకు 1,800 ఎకరాలనే గుర్తించారు. శ్రీకాకుళం డివిజన్‌లో 301 ఎకరాలు, టెక్కలి డివిజన్‌లో 498 ఎకరాల్లో మాత్రమే రైతులతో ఎగ్రిమెంట్లను కట్టించగలిగారు. టెక్కలి డివిజన్‌లో నందిగాం, కొత్తూరు, శ్రీకాకుళం డివిజన్‌లో సీతంపేట, హిరమండలం ప్రాంతాల్లో రైతులు ముందుకు రావడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని ఆయా ప్రాంతవాసులు కోరుతున్నారు.

● సిద్ధం చేయాల్సినవి ఇవీ..
బహువార్షిక పశుగ్రాస రకాలైన కోయంబత్తూరు-1, 2 రకాలు, హైబ్రిడ్ నేపియర్, పారాగ్రాస్, గిని గ్రాస్, సూపర్ నేపియర్ వంటి తదితర వాటిని ఊరూరా పశుగ్రాస క్షేత్రాల్లో సిద్ధం చేయాల్సి ఉంది.


పశుగ్రాస క్షేత్రాలను పరిశీలిస్తున్న అధికారులు (ఫైల్)

నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా రాజీవ్ కుమార్

కరెంట్ అఫైర్స్


రామచంద్రారెడ్డి ఉప్పుల

నియామకం

ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అపర్ణ

గుజరాత్ కేడర్ ఐఏఎస్ అధికారిణి, గుజరాత్ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ ప్రిన్సిపల్ సెక్రటరీ అపర్ణ ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. 1988 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అపర్ణ మూడేళ్ల ఈ పదవిలో కొనసాగుతారు. ప్రపంచ బ్యాంకులో భారత్, బంగ్లాదేశ్, భూటాన్, శ్రీలంక దేశాలకు ఆమె ప్రాతినిధ్యం వహిస్తారు.

నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా రాజీవ్ కుమార్



నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా ప్రముఖ ఆర్థికవేత్త రాజీవ్ కుమార్ నియమితులయ్యారు. 2015 జనవరి నుంచి వైస్ చైర్మన్‌గా సేవలందించిన అరవింద్ పనగడియా రాజీనామా చేయడంతో రాజీవ్‌ను ఆ స్థానంలో నియమించారు. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి ఆర్థికశాస్త్రంలో డాక్టరేట్ పొందిన రాజీవ్ వివిధ సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఫిక్కీ సెక్రటరీ జనరల్‌గా, సీఐఐ ముఖ్య ఆర్థిక సలహాదారుగా సేవలందించారు. పరిశ్రమలు, ఆర్థిక మంత్రిత్వశాఖల్లో, ఆసియా అభివృద్ధి బ్యాంకులో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2006 నుంచి 2008 మధ్య నేషనల్ సెక్యూరిటీ అడ్వైజరీ బోర్డు సభ్యుడిగా పనిచేశారు. రాజీవ్ కుమార్‌తో పాటు ఎయిమ్స్ వైద్యుడు వినోద్ పాల్‌ను కూడా నీతి ఆయోగ్ సభ్యుడిగా కేంద్రం నియమించింది.

45వ సీజేగా దీపక్ మిశ్రా

సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా నియమితులయ్యారు. ప్రస్తుత సీజే జస్టిస్ జగదీష్ ఖేహార్ ఆగస్టు 27న పదవీ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో దీపక్ మిశ్రా బాధ్యతలు చేపడతారు. మిశ్రా 2018 అక్టోబరు 3 వరకు పదవిలో ఉంటారు. 1990-91లో సుప్రీంకోర్టు 21వ ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించిన రంగనాథ్ మిశ్రా మేనల్లుడే దీపక్ మిశ్రా. దీపక్ గతంలో పట్నా, ఢిల్లీ హైకోర్టు సీజేగా సేవలందించారు.

ఉపరాష్ట్రపతిగా వెంకయ్య ప్రమాణం

భారత 13వ ఉపరాష్ట్రపతిగా ముప్పవరపు వెంకయ్యనాయుడు ఆగస్టు 11న ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్‌హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణం చేయించారు. ఆగస్టు 6న జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి గోపాలకృష్ణ గాంధీపై వెంకయ్య విజయం సాధించారు. ఏపీ నుంచి ఉపరాష్ట్రపతి పదవి అలంకరించిన మూడో వ్యక్తి వెంకయ్యనాయుడు. గతంలో సర్వేపల్లి రాధాకృష్ణన్, వి.వి.గిరి. ఉపరాష్ట్రపతిగా ఎన్నికై రాష్ట్రపతి అయ్యారు.

తొలి ప్రైవేట్ క్షిపణి తయారీ

దేశంలోనే తొలిసారిగా ప్రైవేట్ రంగంలో క్షిపణి విడిభాగాల తయారీ సంస్థ 'కళ్యాణి-రఫెల్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్'ను ఆగస్టు 3న హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. మేకిన్ ఇండియాలో భాగంగా భారత్‌కు చెందిన కళ్యాణి గ్రూప్, ఇజ్రాయెల్‌కి చెందిన రఫెల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ సిస్టమ్స్ సంయుక్తంగా ఈ పరిశ్రమను హార్డ్‌వేర్ పార్కులో ఏర్పాటు చేశాయి. రక్షణ రంగంలో విదేశీ పెట్టుబడులకు అనుమతి లభించడంతో కళ్యాణి గ్రూప్ 51 శాతం, రఫెల్ 49 శాతం వాటాతో ఈ ప్రాజెక్టు చేపట్టాయి. ఈ కర్మాగారంలో రిమోట్ ఆయుధ ధాలను, యాంటీ ట్యాంక్ మిస్సైల్స్‌ను, అత్యాధునిక క్షిపణి వ్యవస్థ పరికరాలను తయారు చేయనున్నారు.

అవార్డులు

గోరటి వెంకన్న, సుద్దాలకు 'జాలాది'

సినీ రచయిత జాలాది జయంతిని పురస్కరించుకొని విశాఖలో ఆగస్టు 9న జాలాది జాతీయ పురస్కారాలను అందజేశారు. ప్రజాకవి గోరటి వెంకన్నకు జాలాది జీవితకాల సాఫల్య పురస్కారం, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజకు జాలాది జాతీయ పురస్కారం అందించారు. ఏపీ మంత్రి గంటా శ్రీనివాసరావు అవార్డులను అందజేశారు. జాలాది రాజారావు 1500కి పైగా సినీ గేయాలు రాశారు. గుడివాడలో జన్మించిన జాలాది ఎక్కువగా జానపద గేయాలను రచించారు.

భారత డిజిటల్ గ్రంథాలయ యాప్‌కి 'గ్లోబల్'

జాతీయ డిజిటల్ గ్రంథాలయ యాప్‌కు 'ఎంబిలియంత్ దక్షిణాసియా-2017' అవార్డు దక్కింది. అభ్యసనం, విద్య విభాగంలో విద్య సంబంధ అభివృద్ధిలో మొబైల్ యాప్ ఆధారిత ఆవిష్కరణకుగానూ ఈ అవార్డు లభించింది. ఖరగ్‌పూర్ ఐఐటీ ఈ యాప్‌ను రూపొందించగా కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆమోదించింది. దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం భారతీయ భాషల్లో విద్య విషయ, బోధన అంశాలు అందరికీ అందుబాటులో ఉంచాలన్నదే ఈ డిజిటల్ గ్రంథాలయం ప్రధాన లక్ష్యం. ఈ డిజిటల్ గ్రంథాలయ యాప్‌లో కోటికి పైగా విషయాంశాలు 200 భాషల్లో అందుబాటులో ఉన్నాయి.

దేవ్ పటేల్‌కి 'ఏషియన్ గేమ్ చేంజర్స్'



స్లమ్‌డాగ్ మిలియనీర్ చిత్ర నటుడు దేవ్ పటేల్ 'ఏషియన్ గేమ్ చేంజర్స్ అవార్డు-2017'కి ఎంపికయ్యారు. దేవ్ లయన్ హార్ట్ ప్రచారం ద్వారా దేశంలోని ఇల్లులేని చిన్నారుల కోసం 2.5 లక్షల డాలర్ల నిధులను సేకరించారు. పేద పిల్లల సంక్షేమం కోసం దేవ్ చేస్తున్న కృషికి ఈ అవార్డు దక్కింది. ఆగాఖాన్‌కు లైఫ్ టైం ఎచీవ్‌మెంట్ అవార్డు లభించింది. తదుపరి యనామ్, సుర్వేష్, సొనీటా అలీజాదేలకు కూడా గేమ్‌చేంజర్స్ అవార్డు దక్కింది. 2017 నవంబరు 1న ఐక్యరాజ్య సమితి వీరికి అవార్డులను ప్రదానం చేస్తుంది.

క్రీడలు

పరుగుకు బోల్ట్ వీడ్కోలు



దిగ్గజ అథ్లెట్ ఉసేన్ బోల్ట్ తన చివరి వంద మీటర్ల పరుగును కాంస్యంతో ముగించాడు. లండన్‌లో జరుగుతున్న ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌లో 100 మీటర్ల పరుగులో బోల్ట్ 9.95 సెకన్లతో మూడో స్థానంలో నిలిచాడు. అమెరికాకు చెందిన జస్టిన్ గాట్లిన్ 9.92 సెకన్లతో రేసు పూర్తిచేసి స్వర్ణం గెలుచుకున్నాడు. మరో అథ్లెట్ కోల్‌మన్ 9.94 సెకన్లతో రజతం సాధించాడు. 100మీ. 9.58 సెకన్లు, 200మీ. 19.19 సెకన్లతో బోల్టు రికార్డులను నెలకొల్పాడు. 2008, 2012, 2016లో వరుసగా మూడు సార్లు 100మీ., 200మీ. పరుగులో స్వర్ణాలు గెలిచిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. 8 ఒలింపిక్ పసిడి పతకాలను సొంతం చేసుకున్నాడు. 11 సార్లు ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ విజేతగా నిలిచాడు.

టెస్టుల్లో నెంబర్‌వన్ బౌలర్ జడేజా

ఐసీసీ తాజా ర్యాంకింగ్స్‌లో భారత బౌలర్ రవీంద్ర జడేజా బౌలింగ్, ఆల్‌రౌండర్ విభాగాల్లో మొదటి స్థానంలో నిలిచాడు. శ్రీలంకతో జరిగిన టెస్టు మ్యాచుల్లో అద్భుత ప్రతిభ కనబర్చిన జడేజా ఆల్‌రౌండర్ల జాబితాలో బంగ్లాదేశ్‌కు చెందిన షకీబుల్ హసన్‌ను వెనక్కు నెట్టి నంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బౌలింగ్‌లో కూడా జడేజా నెంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బ్యాటింగ్‌లో పూజారా 3, కోహ్లీ 5, రహానే 6వ స్థానంలో నిలిచారు. బౌలింగ్‌లో అశ్విన్ మూడో స్థానానికి పడిపోయారు.

ముంబై అథ్లెట్ సరికొత్త రికార్డు

ముంబైకి చెందిన అథ్లెట్ సమీర్‌సింగ్ 100 రోజుల్లో 9964 కి.మీ. పరిగెత్తి సరికొత్త రికార్డు సృష్టించాడు. రన్నింగ్ కోచ్ అయిన సమీర్ 100 రోజుల్లో 10 వేల కి.మీ. పరిగెత్తే లక్ష్యంతో ఏప్రిల్ 29న పరుగు మొదలు పెట్టాడు. 100వ రోజు ఆగస్టు 6న 150 కి.మీ. పరిగెత్తాల్సి ఉండగా 114 కి.మీ.కే పరుగు ముగించాడు. సమీర్ మూడు నెలల మారథాన్ అంతా ముంబై మురికివాడలు, నగరంలోని ఇతర ప్రాంతాల్లో సాగింది.

విజేందర్ జైత్రయాత్ర

భారత ప్రొఫెషనల్ బాక్సర్ విజేందర్ సింగ్ మరోసారి తన సత్తా చాటాడు. ఆగస్టు 5న ముంబైలో జరిగిన ఆసియా పసిఫిక్ సూపర్ మిడిల్ వెయిట్ టైటిల్ పోరులో చైనా బాక్సర్ జుల్ఫికర్ మైమైటి యాలిని ఓడించి టైటిల్ సాధించాడు. విజేందర్‌కు వరుసగా ఇది తొమ్మిదో బౌట్ విజయం, ప్రొఫెషనల్ కెరీర్‌లో అడుగు పెట్టిన నాటి నుంచి విజేందర్ ఓటమిని ఎరుగక విజయాలు సాధిస్తున్నాడు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

దుస్తులను ఉతకడానికి సబ్బు, పొడి రూపంలో డిటర్జెంట్లను ఉపయోగించడం మనందరికీ తెలిసిందే. నాణ్యత ఆధారంగా పలు ధరల్లో రకరకాల డిటర్జెంట్లు అన్ని వర్గాలవారికి ప్రస్తుతం అందుబాటులోకి వస్తున్నాయి. ఫ్యాబ్రిక్ కేర్ మీద పెరుగుతున్న అవగాహన వల్ల సువాసన భరితమైన ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతూ వస్తోంది. మన దేశంలో మొత్తం డిటర్జెంట్స్ మార్కెట్ 2015కిగాను రూ.16184 కోట్లు ఉందని అంచనా వేశారు. ఇది 2019 నాటికి 19 శాతం వరకు వృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. ఒకప్పుడు కేవలం నగరాలు, పట్టణాలకే పరిమితమైన డిటర్జెంట్స్ వినియోగం నేడు గ్రామాలకు, చిన్న చిన్న పల్లెలకు విస్తరించింది.

లిక్విడ్ డిటర్జెంట్స్



తక్కువగా ఉన్న తలసరి వినియోగం: అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మన దేశంలో డిటర్జెంట్స్ తలసరి వినియోగం చాలా తక్కువగా ఉంది. అంటే ఏడాదికి 2.7 కేజీలు మాత్రమే ఉంది. ఫిలిప్పీన్స్, మలేషియా దేశాల్లో 3.7 కిలోలు, అమెరికాలో 10 కిలోలు ఉండటం గమనార్హం. అయితే ఇటీవల మన దేశంలో కూడా వీటి వినియోగం చెప్పుకోదగిన రీతిలో పెరుగుతుందని మార్కెటింగ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

ద్రవరూప డిటర్జెంట్స్: మనదేశంలో డిటర్జెంట్ ఉత్పత్తుల్ని ప్రధానంగా రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి డిటర్జెంట్ పొడి, డిటర్జెంట్ సబ్బు. వీటిని మళ్లీ రెండు రకాలుగా విభజించవచ్చు.

పాపులర్ / ఎకానమీ ఉత్పత్తులు: ఇవి తక్కువ ధరలో లభిస్తాయి. వీటిని పేద, దిగువ మధ్యతరగతి వారికోసం ఉద్దేశించారు.

మధ్యస్థ ధర ఉత్పత్తులు: వీటిని మధ్య తరగతి కుటుంబాలకు ప్రత్యేకించారు.

ప్రీమియం ఉత్పత్తులు: వీటిని ధనిక, సంపన్న వర్గాలకోసం కేటాయించారు.

నాణ్యత ఆధారంగా ధరలను సమతౌల్యం చేస్తూ ఉత్పత్తులను మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ఇప్పటికే సర్వసాధారణమైనప్పటికీ మనదేశంలో మాత్రం ఇప్పుడిప్పుడే ప్రాచుర్యం పొందుతున్న 'లిక్విడ్ డిటర్జెంట్. బార్ సబ్బులు, లిక్విడ్ & పొడి రూప డిటర్జెంట్ల కంటే సమర్థంగా పనిచేయకపోవడం, వినియోగదారుల చేతులకు హానికారకంగా మారడం వల్ల వాటి వినియోగం క్రమంగా తగ్గుతూ వచ్చింది. మనదేశంలో కూడా సబ్బులకు బదులుగా ద్రవరూప డిటర్జెంట్స్ వాడకం ప్రారంభమైందనే చెప్పాలి.

లిక్విడ్ డిటర్జెంట్స్ వినియోగం: ఇతర డిటర్జెంట్స్ లాగే ద్రవరూప డిటర్జెంట్స్‌ను కూడా బకెట్ వాషింగ్‌లో, టాప్ లోడ్& ఫ్రంట్ లోడ్ వాషింగ్ మెషిన్లలో సైతం ఉపయోగించవచ్చు. 2008లో భారతదేశ లిక్విడ్ డిటర్జెంట్స్ మార్కెట్ రూ.60 కోట్లు ఉండగా ప్రస్తుతం రూ.350 కోట్ల స్థాయికి వృద్ధి పొందినట్టు అంచనా. అంటే ఏటా 35 శాతం వరకు పెరుగుతున్నట్టు చెప్పవచ్చు.

యంత్ర పరికరాలు:
- స్టెయిన్‌లెస్ స్టీల్ కెటిల్ మిక్సర్
- వాటర్ జెట్
- లిక్విడ్ పంప్
- వాటర్ చిల్లర్
- ఎయిర్ కంప్రెషర్
- వాటర్ హీటింగ్ సిస్టం
- సెమి ఆటోమెటిక్ బాటిల్ ఫిల్లింగ్ యంత్రం
- ష్రింక్ ర్యాపింగ్ ప్యాకింగ్ యంత్రం
- ఇతర పరికరాలు

ముడి పదార్థాలు:
- పాలిమర్
- ఎల్ఏఎస్
- యాసిడ్ స్లరి
- ఎస్ఎల్ఎస్
- ఎస్ఎల్ఇఎస్
- యూరియా
- ఫైన్ సాల్ట్
- కాస్టిక్ సోడా
- పర్ఫ్యూమ్స్
- కలర్స్

తయారీ విధానం: ముందుగా నిర్ణయించిన వివిధ ముడి పదార్థాలను నిర్ణీత నిష్పత్తుల్లో కెటిల్ మిక్సర్‌లో వేడిచేసి బాగా కలుపుతారు. ఎటువంటి ముక్కలు లేకుండా బాగా కలిపి చిల్లర్ ద్వారా చల్లబరుస్తారు. చల్లని లిక్విడ్ డిటర్జెంట్‌ను 100మిలీ, 250 మిలీ, 500 మిలీ, 1 లీ బాటిల్స్‌లో నింపి ప్యాకింగ్ చేసి మార్కెటింగ్‌కు పంపుతారు. బల్క్ వినియోగదారుల కోసం 5 లీ, 10 లీ ప్లాస్టిక్ క్యాన్లలో ప్యాక్ చేసి మార్కెటింగ్ కోసం పంపుతారు.

మార్కెటింగ్: లిక్విడ్ డిటర్జెంట్ క్రమేణా ప్రాచుర్యం పొందుతోంది కాబట్టి నగరాలు, పట్టణాల్లోని సూపర్ మార్కెట్లు, కిరాణాషాపుల ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉండేలా ప్రత్యక్ష/ పరోక్ష మార్కెటింగ్ విధానాలను అనుసరించవచ్చు.


పరిశ్రమ వివరాలు:
ఉత్పత్తి సామర్థ్యం: 400 లీ/ రోజుకు(ఒక షిఫ్ట్‌లో)
పరిశ్రమ వ్యయం: రూ.45 లక్షలు

How much did the member gain?

QUANTITATIVE APTITUDE

1. The difference between compound interest and simple interest on a sum for 2 years at 10% per annum, when the interest is calculated compounded annually is ₹ 16. If the interest were compounded half yearly, then the difference in two interests will be:
(1) ₹ 24.81 (2) ₹ 31.61 (3) ₹ 32.40 (4) ₹ 26.90 (5) None of these
2. Efficiency of Alka is 25% more than Nisha and Nisha takes 25 days to complete a piece of work. Alka started the work alone and then Nisha joined her 5 days before completion of the work. For how many days Alka worked alone?
(1) 13 days (2) 11 days (3) 10 days (4) 15 days (5) None of these
3. In a Journey of 600 km, a Streamer was slowed down due to bad weather and its average speed for the trip was reduced by 200 km/hr and the time of trip increased by 30 minutes. What is the duration of the Journey?
(1) 1 hour (2) 2 hour (3) $\frac{4}{3}$ hour (4) $\frac{3}{2}$ hour (5) $\frac{5}{3}$ hour
4. 9 kg of wheat costs as much as 4 kg of oil, 14 kg of oil costs as much as 1.5 kg of tea, 2 kg of tea costs as much as 5 kg of coffee. Find the cost of 2.5 kg of wheat, if 11 kg of coffee costs ₹ 462.
(1) ₹ 13.50 (2) ₹ 14 (3) ₹ 15 (4) ₹ 12.50 (5) None of these
5. A box contains 30 balls out of which 6 are red. Two balls are chosen at random. What is the probability that at least one of the chosen balls is red?
(1) $\frac{53}{145}$ (2) $\frac{63}{145}$ (3) $\frac{51}{145}$ (4) $\frac{57}{145}$ (5) $\frac{48}{145}$

Direction (6-10): Study the following Pie-chart carefully to answer the given question.
Pie-chart show the percentage distribution of number of students who likes different subject
Total number of students = 1800



6. If two-ninth of the students who like Physics are female, then number of male who likes Physics are is **approximately** what percentage of the total number of students who like Chemistry?
(1) 57% (2) 42% (3) 63% (4) 69% (5) None of these
7. What is the total number of students who like Chemistry, English and Biology together?
(1) 1126 (2) 1116 (3) 1176 (4) 998 (5) None of these
8. What is the difference between the total number of students who like English and Physics together and the total number of student who like Mathematics and Biology together?
(1) 352 (2) 342 (3) 643 (4) 653 (5) None of these
9. What is the ratio between the number students who likes Mathematics and the number of students who like Hindi?
(1) 13 : 7 (2) 7 : 13 (3) 7 : 26 (4) 8 : 15 (5) None of the above
10. If the percentage of students who like Mathematics are increased by 50% and percentage of students who like Hindi are decreased by 25%, then what will be the total number of students who like Mathematics and Hindi together?
(1) 390 (2) 379 (3) 459 (4) 480 (5) None of these
11. A train leaves from Delhi for Bhagalpur at 6 AM. Another train leaves Bhagalpur for Delhi at 9 AM on the same day. Distance from Delhi to Bhagalpur is 2375 km. If the first train runs at the speed of 150 kmph and second train runs at the speed of 200 kmph, then at what time will both trains meet?
(1) 10:15 AM (2) 02:30 PM (3) 11:30 AM (4) 01:45 PM (5) 01:35 PM
12. A cycle travels 7.7 km in 3500 revolution of wheels. How much should be the diameter of the wheels to cover double distance in same revolutions?
(1) 0.7 m (2) 1.4 m (3) 2.1 m (4) 2.8 m (5) 3.2 m
13. A man offers 5% discount to all his customers and for members he offers 15% additional discount. Also, an additional discount of 3% is given to anyone who pays in cash. If the man, by mistake, took ₹ 39,000 in cash, from a member for an article whose original price was ₹ 50,000, then how much did the member gain?
(1) ₹ 175 (2) ₹ 163.75 (3) ₹ 230 (4) ₹ 170.25 (5) ₹ 170
14. Three pipe A, B and C can fill up a tank in 6 hours, 10 hours, and 15 hours respectively If the pipe A and C is opened alternatively for 1 hour each and pipe B are opened for forever, when will the tank be filled up?



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching Centre, Guntur.

RRB, PO's & Clerks Special

(1) $4\frac{1}{2}$ hours (2) 3 hours (3) $2\frac{1}{2}$ hours (4) 1 hours (5) 5 hours

Answers With Explanation

1. (1) C.I – S.I $= P\left(\frac{R}{100}\right)^2$
$\Rightarrow 16 = P\times\left(\frac{10}{100}\right)^2$
$\Rightarrow$ P = ₹1600
When interest compounded half-yearly,
C.I = $1600\left[\left(1+\frac{5}{100}\right)^4-1\right]$
$= 1600\times\left(\frac{194481}{160000}-1\right)$
$= 1600\times\frac{34481}{160000}$ = ₹ 344.81
S.I = $\frac{1600\times2\times10}{100}$ = ₹ 320
∴ Required difference
= 344.81 – 320 = ₹ 24.81

2. (2) Nisha takes 25 days to complete the work.
Alka is 25% efficient than Nisha
So, she takes $25\times\frac{4}{5}$ = 25 days.
Let Alka x days to complete the work.
$\frac{x}{20}+5\left(\frac{1}{20}+\frac{1}{25}\right) = 1$
$\Rightarrow \frac{x}{20}+5\times\frac{9}{100} = 1$
$\Rightarrow \frac{x}{20} = 1-\frac{9}{20}$
$\Rightarrow \frac{x}{20} = \frac{11}{20} \Rightarrow x = 11$ days

3. (1) Let the duration of Journey be x hours.
$\frac{600}{x}-\frac{600}{x+\frac{1}{2}} = 200$
$\Rightarrow \frac{600}{x}-\frac{1200}{2x+1} = 200$
$\Rightarrow 2x^2+x-3 = 0$
$\Rightarrow 2x^2-2x+3x-3 = 0$
$\Rightarrow 2x(x-1)+3(x-1) = 0$
$\Rightarrow (2x+3)(x-1) = 0 \Rightarrow x = \frac{-3}{2}, 1$
Ignore the –ve vanue of x.
∴ Time = 1 hour

4. (4) Here, $\frac{\text{Wheat}}{\text{Oil}} = \frac{4}{9}$
$\frac{\text{Oil}}{\text{Tea}} = \frac{1.5}{14} = \frac{3}{28}$
$\frac{\text{Tea}}{\text{Coffee}} = \frac{5}{2}$
∴ Ratio of Wheat, Oil, Tea and Coffee
= 20 : 45 : 420 : 168
Cost of coffee per kg = $\frac{462}{11}$ = ₹ 42
∴ Cost of 2.5 kg wheat
= $\frac{42}{168}\times20\times2.5$ = ₹ 12.5

5. (5) Required probality
$= \frac{6c_1\times24c_1}{30c_2}+\frac{6c_2}{30c_2}$
$= \frac{6\times24}{435}+\frac{15}{435} = \frac{48}{145}$

(6-10):
6. (1) No. of male who likes Physics
$= 1800\times\frac{17}{100}\times\frac{7}{9} = 238$
Total no. of students who like Chemistry $= 1800\times\frac{23}{100} = 414$
∴ Required % $= \left(\frac{238}{414}\times100\right)\%$
= 57.48% ≈ 57%

7. (2) Required total
$= 1800\times\left(\frac{23+12+27}{100}\right)$
$= 1800\times\frac{62}{100} = 1116$

8. (2) Total no. of students who like English and Physics together
$= 1800\times\left(\frac{27+17}{100}\right) = 792$
Total no. of students who like Mathematics and Biology together
$= 1800\times\left(\frac{13+12}{100}\right) = 450$
∴ Required difference
= 792 – 450 = 342

9. (5) Required ratio
= 13 : 8

10. (3) No. of students who like Mathematics
$= 1800\times\frac{13}{100}\times\frac{150}{100}$
= 351
No. of students who like Hindi
$= 1800\times\frac{8}{100}\times\frac{75}{100} = 108$
∴ Required total
= 351 + 108 = 459

11. (2) Let both trains meet t hours after first train leaves Delhi. By then first train have been running for t hours and second train have been running for $(t-3)$ hours
Distence travelled by first train
= $150t$ km
Distance travelled by second train
= $200(t-3)$ km
ATQ,
Total distance covered = 2375 km
$\Rightarrow 150t+200(t-3) = 2375$
$\Rightarrow 350t = 2375+600$
$\Rightarrow 350t = 2975$
$\Rightarrow t = 8.5$ hours
∴ Required time at both trains meet = 6 AM + 8.5 hours
= 2 : 30 PM

12. (2) Distance travelled by a wheel in one revolution = Circumference of the whell
$= 2\pi r = \pi d$
The wheel of a circle completes 3500 revolution to complete a distance of 7.7 km = 7700 m.
∴ Distance travelled in one revolution
$= \frac{7700}{3500} = \frac{11}{5}$ m.
$\Rightarrow \pi d = \frac{11}{5}$
$\Rightarrow \frac{22}{7}\times d = \frac{11}{5}$
$\Rightarrow d = 0.7$ m
We need to double the distance covered in 3500 revolution.
∴ Distance covered in one revolution should be doubled.
∴ New diameter of wheel should be 2 × 0.7 = 1.4 m.

13. (2) M.P of an article = ₹ 50,000
Discount given = 5% on M.P
∴ S. P = $50000\times\frac{95}{100}$
= ₹ 47,500
S.P of members
$= 47{,}500\times\frac{85}{100}$ = ₹40,375
and additional discount for cash payment
$= 40{,}375\times\frac{97}{100}$
= ₹ 39,163.75
∴ Gain = 39,163.75 – 39000 = ₹ 163.75

14. (1) The part of tank filled by pipe A and B in 1 hour
$= \left(\frac{1}{6}+\frac{1}{10}\right) = \frac{4}{15}$
The part of tank filled by pipe B and C in 1 hour
$= \left(\frac{1}{10}+\frac{1}{15}\right) = \frac{1}{6}$
So, the part of tank filled up in 2 hrs
$= \frac{4}{15}+\frac{1}{6} = \frac{13}{30}$
Then, in 4 hours $= 2\times\frac{13}{30}$
$= \frac{13}{15}$
∴ Empty part $= 1-\frac{13}{15} = \frac{2}{15}$
So, the empty part of tank will be filled up by pipe A and B.
∴ Required time $= \left(\frac{2}{15}\times\frac{15}{4}\right)$
$= \frac{1}{2}$ hours
∴ Total time taken $= 4+\frac{1}{2} = 4\frac{1}{2}$ hours

ఉద్యోగాలు

ఇంటెలిజెన్స్ బ్యూరో

ఇంటెలిజెన్స్ బ్యూరో - **'అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్'** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ - 2017**కు ప్రకటన విడుదల చేసింది.
మొత్తం ఖాళీలు: 1300(జనరల్ వర్గానికి 951, ఒబిసిలకు 184, ఎస్సీలకు 109, ఎస్టీలకు 56 పోస్టులు కేటాయించారు)
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ వివరాలు: ఇందులో టైర్ 1, టైర్ 2 విభాగాలు ఉంటాయి. గంటసేపు జరిగే టైర్ 1 పరీక్షలో అన్నీ మల్టిపుల్ చాయిస్ ఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్నలే ఇస్తారు. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ అనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లీష్ లాంగ్వేజ్‌లకు సంబంధించి ఒక్కోదానిలో 25 ప్రశ్నలు ఇస్తారు. ఈ విభాగానికి 100 మార్కులు కేటాయిం చారు. ప్రతి తప్పు సమాధానానికి పావు మార్కు కట్ చేస్తారు. ఇందులో అర్హత పొందినవారిని మాత్రమే టైర్ 2కు అనుమతిస్తారు. డిస్క్రిప్టివ్ టైప్‌లో జరిగే టైర్ 2 పరీక్షకు కూడా గంట సమయం ఉంటుంది. దీనికి 50 మార్కులు కేటాయిం చారు. వ్యాసానికి 30 మార్కులు, ఇంగ్లీష్ కాంప్రహె న్షన్& ప్రీసెస్ రైటింగ్‌కు 20 మార్కులు ఉంటాయి.
టైర్ 1, టైర్ 2 పరీక్షల్లో అభ్యర్థులు సాధించిన మెరిట్ ఆధారంగా వారిని ఇంటర్వ్యూకి ఎంపిక చేస్తారు. ఇంటర్వ్యూ 100 మార్కులకు ఉంటుంది.
టైర్ 1 ఎగ్జామ్ పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు హైదరాబాద్, విజయవాడ కేంద్రాలను ఎంచుకోవచ్చు.
పరీక్ష ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
వెబ్‌సైట్: www.mha.nic.in

అడ్మిషన్స్

తెలంగాణ డిఎంఇ

హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ)- ప్రభుత్వ/ ప్రైవేట్ మెడికల్ విద్యా సంస్థల్లో **జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నారు.
కోర్సు కాలవ్యవధి: మూడేళ్లు
గవర్నమెంట్ సంస్థలు - సీట్లు: ఉస్మానియా జనరల్ హాస్పిటల్ 62, గాంధీ హాస్పిటల్ 62, ఎంజిఎం హాస్పిటల్ 62, నిజామాబాద్ ఏరియా హాస్పిటల్ 27, కరీంనగర్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ 42, నిజామాబాద్ జనరల్ హాస్పిటల్ 32
ప్రైవేట్ సంస్థల్లోని సీట్ల వివరాల కోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.
అర్హత: 40 శాతం మార్కులతో ఇంటర్/ ఇంటర్ ఒకేషనల్ పూర్తిచేసి ఉండాలి.
వయసు: జూలై 1 నాటికి 17 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
గవర్నమెంట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 18
ప్రైవేట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ: అక్టోబరు 7
క్లాసులు ప్రారంభం: అక్టోబరు 21 నుంచి
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.200
రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
ప్రభుత్వ సంస్థల్లో దరఖాస్తు హార్డు కాపీ సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
వెబ్‌సైట్: http://dme.telangana.gov.in

కొలిగాంలో వనం-మనం

ఇచ్ఛాపురం రూరల్ : కొలిగాంలో ఎంపీపీ దక్కత డిల్లీరావు ఆధ్వర్యంలో శనివారం వనం- మనం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మొక్కలు నాటి.. వాటిని సంరక్షించడం ద్వారా.. వాతావరణంలో సమతుల్యత సాధ్యమవుతుందని గుర్తుచేశారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పి.రామకృష్ణ, డి.కామేశ్, ప్రకాశ్, పితంబరు, సురేష్, ఎఫ్ఎ దమయంతి తదితరులు ఉన్నారు.



ఇళ్ల నిర్మాణం చేపట్టండి!

●ఇద్దివానిపాలెం పునరావాసకాలనీ పరిశీలించిన కలెక్టర్ ●మత్స్యకారులతో మాటామంతీ





మత్స్యకారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ధనుంజయరెడ్డి, ఎమ్మెల్యే అశోక్‌బాబు

ఇద్దివానిపాలెం (కవిటి రూరల్): ఇళ్ల నిర్మాణాలు త్వరతిగతిన చేపట్టాలని ఇద్దివానిపాలెం పునరావాస కాలనీవాసులకు కలెక్టర్ ధనుంజయరెడ్డి సూచించారు. ఈమేరకు ఆయన శనివారం ఎమ్మెల్యే డాక్టర్ అశోక్‌బాబుతో కలిసి ఇద్దివానిపాలెం పునరావాసకాలనీని పరిశీలించారు. ఎన్టీఆర్ గ్రామీణ గృహనిర్మాణ పథకం ద్వారా మంజూరైన ఇళ్ల నిర్మాణాలు నేటికీ ప్రారంభించని తీరు పరిశీలించిన కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ పునరావస కాలనీలో 498 ఇళ్లకు గాను 441 మంజూరయ్యాయని గుర్తు చేసిన ఆయన... త్వరితంగా నిర్మాణ పనులు చేపట్టాలని మత్స్యకారులకు సూచించారు. ప్రభుత్వం నుంచి ఒక్కో ఇంటికి రూ. 1.50 లక్షలు చొప్పున ప్రభుత్వం సాయం చేస్తోందని గుర్తుచేశారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. నియోజకవర్గంలో 1250 ఇళ్లు మంజూరు కాగా.. ఈ గ్రామానికి ఎమ్మెల్యే అశోక్‌బాబు చొరవ వల్ల సుమారుగా 500 ఇళ్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఇసుక, సిమెంట్ ఇటుకలు ముందస్తుగా అందిస్తున్నా.. ఎందుకు పనులు ప్రారంభించడం లేదని ప్రశ్నించారు. ఇకనైనా ఆరునెలల్లో పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే అశోక్‌బాబు మాటాడారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లను రాజకీయాలకు అతీతంగా నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా బీలబట్టిని కలెక్టర్ ధనుంజయరెడ్డి పరిశీలించారు. బీలబట్టి రైతులను ఆదుకునేందుకు చర్యలు చేపడతానని భరోసా ఇచ్చారు. ఏటా ముంపు బాధ తప్పించే చర్యలు చేపడతానన్నారు.

కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు రమేశ్, సర్పంచ్ శ్రీరాంప్రసాద్, పీడీ పీఆర్ నరసింగరావు, ఆర్డీవో వెంకటేశ్వరరావు, డీఈ డి.బాబురావు, ఈఈ రవికుమార్, ఏఈ భాస్కరరావు, ఏపీవో లవరాజు, తహసీల్దార్ ఉమామహేశ్వరరావు, ఎంపీడీవో చిరంజీవి, ఎంపీటీసీ సభ్యుడు విజయ్, మాజీ జడ్పీటీసీ సభ్యుడు పొందల కృష్ణారావు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం



బాధిత కుటుంబానికి నగదు అందజేస్తున్న డాక్టర్ గోవిందరెడ్డి

ఇచ్ఛాపురం: ఇటీవల పిడుగుపాటుకు గురై మృతిచెందిన లొద్దపుట్టి గ్రామానికి చెందిన బుడ్డెపు జానికి కుటుంబానికి ఇచ్ఛాపురం భవానీ నర్సింగ్‌హోమ్ డాక్టర్ గోవిందరెడ్డి రూ.5వేలు ఆర్థికసాయం శనివారం అందజేశారు. ఇంటర్మీడియట్ చదువుతున్న మృతిరాలి కుమారుడికి పుస్తకాలు సమకూర్చడంతో పాటు ఫీజు చెల్లిస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో దేవరాజ్, పితాంబర్, దినేష్, అప్పారావు, పెదిని మోహన్‌రావు, సుగ్గు చలపతిరెడ్డి, రాజు, చిన్నారెడ్డి, మోహన్‌రెడ్డి, కామేష్, శేఖర్ ఉన్నారు.

ఘనంగా ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



ఆలయ శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యేలు

సోంపేట : బూరగాం రోడ్డులో నిమ్మసినమ్మ ఆలయ పునర్నిర్మాణానికి శనివారం ఘనంగా శంకుస్థాపక కార్యక్రమం జరిగింది. పలాస, ఇచ్ఛాపురం ఎమ్మెల్యేలు శివాజీ, అశోక్‌బాబు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సోంపేట పట్టణ ప్రజలకు ఆరాధ్య దైవంగా భావించే నిమ్మసినమ్మ అమ్మవారి ఆలయం పునర్నిర్మాణానికి పట్టణ ప్రజలు ముందుకు రావడం శుభ పరిణామం అన్నారు. ఇదే స్ఫూర్తి తుది వరకు కొనసాగించాలని హితవు పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ చిత్రాడ శ్రీనివాస్, సర్పంచ్ చిత్రాడ నాగరత్నం ఆలయ కమీటి సభ్యులు సాన షణ్ముఖరావు, బీన ఆనంద్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

అధికారుల ఫోన్ నెంబర్లు

సోంపేట

తహసీల్దార్:
ఆర్.గోపాలరత్నం 9441852965
ఎంపీడీవో:
సీహెచ్ మల్లేశ్వరరావు 8121644667
పంచాయతీరాజ్ ఏఈ
సీహెచ్ సూర్యారావు 9441853963
ఈవోపీఆర్‌డీ
ఎన్.రాజేంద్రప్రసాద్ 8985922599
ఏవో వ్యవసాయశాఖ
పి.శ్రీదేవి 8886612655
సోంపేట సీహెచ్‌సీ సూపరిండెంటెంట్
లక్ష్మీనారాయణ 9652592590
పశు వైద్యాధికారి
కె.నాగశివకుమార్ 9640990506
హౌసింగ్ ఏఈ
కేవీ రమణరావు 7093930231
మండల విద్యాశాఖాధికారి
ఆర్. దొళాయ్ 9553520599

సినిమాలు

సోంపేట
శ్రీనివాస.. లై
శివ...... నేనే రాజు..నేనే మంత్రి

ఇచ్ఛాపురం
పూర్ణ ... నేనే రాజు నేనే మంత్రి
శ్రీమణికంఠ.. జయ జానకి నాయక

కవిటి
మహాలక్ష్మి.. నేనే రాజు నేనే మంత్రి
అశోక్..... లై

'సేవాభావంతో ముందుకు సాగండి'



వివరాలను పరిశీలిస్తున్న ఎంపీపీ, ఎంపీడీవో

ఇచ్ఛాపురం రూరల్ : ఆస్పత్రికి వచ్చిన రోగులకు సేవాభావంతో వైద్యం అందించాలి. సేవాదృక్పథంతో ముందుకు సాగాలని ఎంపీపీ దక్కత డిల్లీరావు వైద్యులను ఉద్దేశించి అన్నారు. ఈమేరకు శనివారం ఉదయం కొలిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మందుల వివరాలు, ఓపీకి వచ్చే రోగుల సంఖ్యపై ఆరా తీశారు. ఏ తరహా వ్యాధులు అధికంగా ఉంటున్నాయో డాక్టరు శ్రీనివాసరావుని అడిగారు. రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో పి.రామకృష్ణ, డి.కామేశ్, ప్రకాశ్, చంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

శాంతిస్థాపనలో యువత పాత్ర కీలకం



మాట్లాడుతున్న రాంబుడ్డి గణపతి

కొర్లాం(సోంపేట): ప్రపంచ దేశాల్లో హింసాత్మక ఘటనలు, అంతర్యుద్ధాలు, సైనిక దురాక్రమణలు, ఉగ్రవాదం తదితర చర్యలతో యువత అశాంతికి గురవుతోంది. ఈనేపథ్యంలో శాంతిస్థాపనలో యువత పాత్ర కీలకం కావాలని ప్రముఖ మానసిక నిపుణుడు, జాగృతి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రాంబుడ్డి గణపతి అన్నారు. కొర్లాంలోని బాలకృష్ణ డిగ్రీ కళాశాల ఆవరణలో జాగృతి సంస్థ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత ఉన్నత ప్రమాణాలతో కూడిన గుణాత్మక విద్య సొంతం చేసుకుంటే.. ప్రపపంచ శాంతి వర్ధిల్లుతుందని వివరించారు. సమాజం జాగృతం కావాలంటే విద్యావేత్తలు, యువత, విద్యార్థులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

'సంక్షేమ పథకాలపై ప్రచారం అవసరం'



సమావేశంలో పాల్గొన్న టీడీపీ నాయకులు

పాత కొజ్జిరియా(కవిటి రూరల్): ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని పార్టీ పరిశీలకుడు, టీడీపీ జిల్లా కార్యవర్గసభ్యులు భీమారౌళో కార్యకర్తలకు సూచించారు. ఈమేరకు పాల కొజ్జిరియాలో గ్రామస్థాయి సమావేశాన్ని భీమారౌళా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల సంక్షేమమే ధ్యేయంగా టీడీపీ ఎన్నో పథకాలను రూపొందిస్తోందనీ.. అవి ప్రజల చెంతకు చేరాలే ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. అర్హులందరికీ పథకాలు అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు లోహిదాస్, ఉపసర్పంచ్ దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



ఎన్ఎస్ఎస్ వలంటీర్ల శ్రమదానం

కవిటి : ఎస్‌వీజే కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు శనివారం శ్రమదానం చేశారు. కళాశాల ఆవరణతో పాటు ప్రభుత్వ ఆస్పత్రి రోడ్డు, ఆస్పత్రి ఆవరణ శుభ్రం చేశారు. రోడ్లుకు ఇరువైపులా చెత్తను తొలగించి నిప్పుపెట్టారు. పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



కవిటిలో ఆర్థికసాయం అందజేస్తున్న ఆటోయూనియన్ సభ్యులు

కవిటి : కవిటి బెహరా వీధికి చెందిన గయా జమున(18) అనారోగ్యంతో ఇటీవల మృతిచెందిన నేపథ్యంలో ఆమె కుటుంబసభ్యులకు శనివారం శ్రీదేవి చింతామణి ఆటో యూనియన్ సభ్యులు రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. జమున తల్లి అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో అన్నయ్య లోకేష్‌కు ఆ మొత్తాన్ని అందజేసి ఉదారత చాటుకున్నారు.

లొద్దపుట్టిలో..



ఆర్థికసాయంలో డాక్టర్ గోవిందరెడ్డి

ఇచ్ఛాపురం : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన లొద్దపుట్టి గ్రామానికి చెందిన పిట్ట మోహనరావు కుటుంబానికి స్థానిక వైసీపీ సీనియర్ నాయకుడు డాక్టర్ కొంతా గోవిందరెడ్డి రూ.5వేల ఆర్థికసాయాన్ని శనివారం అందజేశారు. మృతుడి కుమారైకు తన నర్సింగ్ హోంలో ఉద్యోగాన్ని ఇచ్చి కుటుంబాన్ని ఆదుకునే చర్యలు చేపట్టారు. ఆయనతో పాటు సర్పంచ్ దేవరాజ్, మోహన్‌రావు, ఛత్రపతి, త్రినాథ్ ఉన్నారు.

హరీష్‌కు అభినందనలు



స్వీటు తినిపిస్తున్న రాజలక్ష్మి

ఇచ్ఛాపురం : ఇచ్ఛాపురం మున్సిపాలిటీలోని ఒకటో వార్డు పురుషోత్తపురానికి చెందిన కౌన్సిలర్ సుగ్గు ప్రేమ్‌కుమార్ కుమారుడు సుగ్గు హరీష్ విద్యుత్‌శాఖలో ఏఈగా ఎంపికైన నేపథ్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి శనివారం అభినందించారు. భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఆమెతో పాటు కౌన్సిలర్లు పార్వతీశం, ప్రేమ్, కౌన్సిలర్ ప్రతినిది వెంకటరెడ్డి, త్రినాథ్, పిలక సంతు ఉన్నారు.

నీళ్ల ట్యాంకు తొలగించండి!



శిథిలావస్థకు చేరిన ట్యాంక్ ఇదే..

ఇచ్ఛాపురం రూరల్ : తేలుకుంచిలోని త్రినాథ స్వామి ఆలయం ఎదుట వీధి మధ్యలో పదిహేనేళ్ల కిందట నిర్మించిన నీళ్ల ట్యాంక్ శిథిలావస్థకు చేరింది. ఎప్పుడు కూలుతుందోనన్న ఆందోళన స్థానికులను వెంటాడు తోంది. అధికారులకు ఈ విషయం చెప్పినా పట్టించుకోవడం లేదని వా రంటున్నారు. ఇదిలా ఉండగా.. ఆలయానికి వచ్చే భక్తులు సైతం ట్యాంక్ వైపు వెళ్లేందుకు భయపడుతున్నారు.

'అర్బన్ హౌసింగ్‌లో అర్హులందరికీ ఇళ్లు'



ఎఎస్‌పేట కాలనీలో స్థలం పరిశీలిస్తున్న కలెక్టర్

ఇచ్ఛాపురం: పట్టణ గృహనిర్మాణ పథకం (అర్బన్ హౌసింగ్)లో భాగంగా అర్హులందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామని కలెక్టర్ ధనుంజయరెడ్డి హామీ ఇచ్చారు. ఈమేరకు శనివారం ఇచ్ఛాపురం విచ్చేసిన కలెక్టర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎఎస్‌పేట కాలనీలోని 7.40 ఎకరాలు, బోర్డర్ చింతామణి గుడి పక్కన 4.66ఎకరాల ప్రభుత్వ స్థలాలను ఇళ్ల నిర్మాణాల కోసం పరిశీలించారు. సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈమేరకు ఎంతమంది అర్బన్ పరిధిలో గృహాలకు దరఖాస్తులు చేసుకున్నారనే విషయం కమిషనర్ రవిబాబుని అడిగారు. 840మంది దరఖాస్తులు చేసుకున్నారని తెలియజేయడంతో గుర్తించిన స్థలాలు సరిపోతాయని అభిప్రాయపడ్డారు. ఇందుకు సంబంధించిన పూర్తి నివేదిక అందజేయాలని తహసీల్దార్ సురేష్‌ని ఆదేశించారు. బీఎల్‌సీ(బెనిఫిషరీ లెడ్ కనస్ట్రక్షన్) కోసం ఎన్ని దరఖాస్తులు అందాయని హౌసింగ్ ఏఈని అడిగారు. 1540దరఖాస్తులు వచ్చాయనడంతో అన్ని దరఖాస్తులు ఆన్‌లైన్‌లో పొందుపరిచామని హౌసింగ్ ఏఈ రాజగోపాల్‌కు సూచించారు.

ఏంటీ చెత్త...

మున్సిపాలిటీ పరిధిలోని రోడ్డుపై చెత్త ఉండటాన్ని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. ఎందుకీ నిర్లక్ష్యం అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. డంపింగ్‌యార్డ్ లేదా అని అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించారు. డంపింగ్ యార్డ్ పనులు పూర్తి అయ్యాయి రోడ్డు లేకపోవటంతో చెత్తలను రోడ్డుపైనే వేయటం జరుగుతోందని కమి షనర్ బదులివ్వడంతో కలెక్టర్ దానికి సంతృప్తి చెందలేదు. సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడానికి మీదగ్గర నిదులు లేకపోతే చెప్పండి ప్రత్యేక నిధులు కేటాయిస్తానన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేశ్వరావు, తహసీల్దార్ సురేష్, ఎంపీడీవో రామకృష్ణ, కమిషనర్ రవిబాబు, హౌసింగ్ ఏఈ రాజగోపాల్, సర్వేయర్ తవిటినాయుడు, వీఆర్వో సంఘ అధ్యక్షుడు రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వసతిగృహ నిర్వహణపై మండిపాటు





వంటలు రుచి చూస్తున్న ఎంపీపీ.. మాట్లాడుతున్న ఈశ్వరమ్మ

ఇచ్ఛాపురం రూరల్ : కొలిగాంలోని బీసీ సంక్షేమ వసతిగృహం నిర్వహణపై ఎంపీపీ ఢిల్లీరావు, ఎంపీడీవో రామకృష్ణ మండిపడ్డారు. ఈమేరకు శనివారం వారు ఆకస్మికంగా వసతిగృహాన్ని సందర్శించారు. ఆసమయంలో వార్డెన్ లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. 50మంది విద్యార్థులకు గానూ కేవలం 20మంది మాత్రమే ఉండటంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా మెనూ ప్రకారం భోజనం అందజేయడం లేదని విద్యార్థులు చెప్పడంతో సహాయకురాలిని ప్రశ్నించారు.

దారుణంగా వసతిగృహాలు

ఇచ్ఛాపురం : జిల్లాలో వసతిగృహ నిర్వహణ దారుణంగా ఉందని బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కె.ఈశ్వరమ్మ అన్నారు. జిల్లాలోని బీసీ వసతిగృహాల పనితీరు పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం కమిటీలు నియమించిందని తెలిపారు. ఈనెల 2నుంచి 15వరకు జిల్లాలోని అన్ని బీసీ వసతిగృహాలు తనిఖీ చేస్తున్నామని వివరించారు. జిల్లాలో ఇప్పటి వరకు రేగడి, రాజాం, కంచిలి, ఇచ్ఛాపురం బీసీ హాస్టల్స్ పరిశీలించామన్నారు. ఇచ్ఛాపురంలో హాస్టల్ తీరు అత్యంత దారుణంగా ఉందని అభిప్రాయపడ్డారు. టాయిలెట్స్ కంపుకొడుతున్నాయని, ప్రభుత్వం విద్యార్థులకు అందించే యూనీఫారాలు కుట్టించకపోవటం, విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు నాలుగునెలలుగా ఇవ్వకపోవడం, పబ్లిక్ కొళాయిల నుంచి నీరు తెచ్చుకోవడం వంటి ఎన్నో సమస్యలు ఉన్నట్లు గుర్తించామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉమా మహేశ్వరావు, బీజేపీ నాయకులు అబ్బాయినాయుడు, ఎస్ ఢిల్లీ, పద్మ, సాయికామేశ్ ఉన్నారు.

నేడు కవిటిలో కెరీర్ టాక్

కవిటి : కవిటి ఉషోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కవిటి ప్రభుత్వ జూనియర్ కళశాలలో ఉదయం 10గంటలకు కెరీర్ టాక్ కార్యక్రమం నిర్వహిచనున్నట్లు సంఘం అధ్యక్షుడు టి.జయరాం తెలిపారు. ఉత్సాహ వంతులైన యువతాయవకులు పాల్గొని తమ సమస్యలు నివృత్తి చేసుకోవాలని ఆయన సూచించారు.

సోంపేటలో భారీ వర్షం



సోంపేట రహదారిలో వరదనీరు

సోంపేట : సోంపేట పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో శనివారం సాయంత్ర భారీ వర్షం కురిసింది. ఈ వర్షంతో ప్రయోజనకరంగా ఉంటుందని రైతులు అంటున్నారు. దమ్ములు, నాట్లు తర్వాత విడత వారీగా కురుస్తున్న వర్షాల వల్ల ఈ ఏడాది పంటలు బాగుంటాయనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. 15 రోజుల నుండి సరైన వర్షాలు లేకపోవడంతో దమ్ములు మందకొడిగా సాగుతున్నాయి. ఈ వర్షంతో దమ్ములు పూర్తిస్థాయిలో జరిగే అవకాశం ఉంటుందనేది పలువురి రైతుల మాట.

అధికారుల ఫోన్ నెంబర్లు

ఇచ్ఛాపురం

తహసీల్దార్:	
ఎం.సురేష్	83398-87881
ఎంపీడీవో	
పి.రామకృష్ణ	8790007929
వ్యవసాయ అధికారి	
బి.నరసింహమూర్తి	8886612652
మండల విద్యాశాఖాధికారి	
ఎం.మురళీకృష్ణ	9441729951
మున్సిపల్ కమిషనర్	
పి.రవిబాబు	9849905782
ఏఈ (హౌసింగ్)	
కె.రాజగోపాల్	7093930228
మండల ఇంజనీరింగ్ అధికారి	
ఆర్. దొళాయ్	9553520599
ఏఈ (రూరల్ వాటర్ సప్లై)	
ఎ.మురళీకిషోర్	7702113335
పశువైద్యాధికారి	
టి.శిరీష	8790996646
వెలుగు ఏపీఎం	
ఎస్.ప్రసాద్	8008803897
ఎన్ఆర్‌జీఎస్ ఏపీవో	
ప్రమీలా	8790007651
ఆర్అండ్‌బీ జేఈ	
రవికాంత్	9440459129
ఐసీడీఎస్ పీవో	
డి.నాగమణి	9618104943

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 4



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమాను బంధాలు బలపడతాయి. విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో నిదానం అవసరం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): సినీరాజకీయ రంగాల వారు పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. కుటుంబ వ్యవహారాలపై దృష్టి పెడతారు. దూరంలో ఉన్న కుటుంబ సభ్యులు ఇల్లు చేరతారు. మనను ఏదో వెలితి బాధిస్తుంది.



మిథునరాశి: (మే21-జూన్21): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. పెట్టబడులకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దలు, పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధు మిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కొత్త పనుల ప్రారంభం విషయంలో ఆచితూచి ముందడుగు వేయాలి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధు మిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాల కోసం ఖర్చులు అధికం.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్పెక్యులేషన్లు, పందాలు పోటీల్లో నిదానం అవసరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులు అంచనాలు మించుతాయి.




వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): విందు వినోదాల్లో పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): చిన్నారులు, ప్రియతముల అంశాలపై దృష్టి పెడతారు. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. పొదుపు పథకాలకు సంబంధించిన సమాచారం అందుకుంటారు. పెట్టుబడుల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు కొలిక్కి వస్తాయి. ఇంటికి సంబంధించి విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు, సమావేశాల్లో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రియతములకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. చర్చల్లో తొందరపాటు తగదు.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక అంశాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. విందు వినోదాల కోసం ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

నగరానికి ఎన్నికళ

- రంగం సిద్ధమవుతోందని ప్రచారం
- అప్రమత్తమైన ప్రధాన రాజకీయ పార్టీలు
- ఏర్పాట్లలో తలమునకలైన యంత్రాంగం

(శ్రీకాకుళం సిటీ)

నగరపాలక సంస్థగా స్థాయి పెరిగిన తరువాత శ్రీకాకుళానికి తొలిసారి ఎన్నికలు సమీపిస్తున్నాయా... అంటే అవుననే సమాధానం లభిస్తోంది. నోటిఫికేషన్ ఎప్పుడు వెలువడుతుందా అన్న ఉత్సుకతలో నగరవాసులు ఉన్నారు. ఎన్నికల సంఘం ఇప్పటికే సిక్కోలు కార్పొరేషన్ ఎన్నికల నిర్వహణపై కసరత్తు చేస్తున్నట్టు 'ఆంధ్రజ్యోతి'కి విశ్వసనీయమైన సమాచారం అందింది. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉండి, దీర్ఘకాలికంగా ఎన్నికలు నిలిచిపోయిన నగర పాలక, పురపాలక సంఘాలు, నగర పంచాయతీలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. ఈ క్రమంలోనే తూర్పు గోదావరి జిల్లా కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలకు ఆగమేఘాలపై నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్రంలో మిగిలిన పురపాలక సంఘాల ఎన్నికలు దశలవారీగా నిర్వహించేందుకు నిర్ణయించినట్టు తెలుస్తోంది. జిల్లా కేంద్రం శ్రీకాకుళం నగర పాలక సంస్థతో పాటు రాజాం నగర పంచాయతీకి ఏళ్లుగా ఎన్నికలు నిలిచిపోయాయి. గతంలో పురపాలక సంఘంగా ఉండగా శ్రీకాకుళం పరిసరాల్లోని గ్రామాలను విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ వివిధ పంచాయతీ పాలకవర్గాలు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయింది. దీంతో ప్రభుత్వం నగర పాలక సంస్థగా స్థాయి పెంచుతూ విలీన గ్రామాలను కార్పొరేషన్‌తో సంబంధం లేకుండా కొనసాగించేందుకు నిర్ణయించింది. న్యాయపరమైన చిక్కులు వీడాయి. రాజాం నగర పంచాయతీ 2005లో ఆవిర్భవించింది. అక్కడ ఇప్పటివరకు ఎన్నికలు జరగలేదు. అక్కడా విలీన గ్రామాల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురుకావడం... సర్పంచ్‌లు కోర్టుకు వెళ్లడంతో 12 ఏళ్లుగా ప్రత్యేకాధికారుల పాలనలోనే కొనసాగుతోంది. న్యాయపరమైన చిక్కులు వీడటంతో తాజాగా అక్కడా ఎన్నికలు నిర్వహించేందుకు మార్గం సుగమమైంది.

పూర్తయిన కసరత్తు...

ప్రభుత్వం, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శ్రీకాకుళం నగర పాలక సంస్థ ఎన్నికల కు అవసరమైన అన్ని చర్యలూ ఇప్పటికే పూర్తయ్యాయి. వాస్తవానికి సిక్కోలు తొలి కార్పొరేషన్ ఎన్నికలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతోనే కమిషనర్‌గా ఐఏఎస్ అధికారిని నియమించారనే వాదన ఉంది. ఎన్నికల నిర్వహణకు యంత్రాంగం పెద్ద కసరత్తే చేసింది. నిబంధనల ప్రకారం నగర పాలక సంస్థకు 50 డివిజన్లు తప్పనిసరి కావడంతో వార్డులను పునర్వ్యస్థీకరించారు. ఫలితంగా వీటి సంఖ్య 36 నుంచి 50కి ఓటర్ల జాబితాను రూపొందించి ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించి తుది జాబితాను ప్రభుత్వానికి నివేదించారు. డివిజన్ల వారీగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్, మహిళ కేటగిరీల్లో ఎన్ని డివిజన్లు ఎవరికి కేటాయిస్తున్నారనేది సిద్ధం చేసి గజిట్ కూడా ప్రచురించారు. నిబంధన మేరకు 25 డివిజన్లను మహిళకు కేటాయించారు. రిజర్వేషను ఖరారు కావాల్సి ఉంది. పోలింగ్ బూత్‌లను కూడా గుర్తించారు. దాదాపు 95 శాతం మేర ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. సామగ్రి కూడా సిద్ధం చేశారు. ప్రిసైడింగ్, బూత్ అధికారుల నియమాకంపై కసరత్తు సాగుతోంది.

మారనున్న స్వరూప స్వభావాలు....

ఇప్పటివరకూ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు 36 మంది కౌన్సిలర్లు ఉండేవారు. కార్పొరేషన్ ఎన్నికల్లో చైర్మన్ స్థానంలో మేయర్ ఎన్నికవుతారు. వార్డుల స్థానంలో డివిజన్లు ఏర్పడటంతో కౌన్సిలర్ల స్థానంలో కార్పొరేటర్లు వస్తారు. గతంలో 36 వార్డులుండగా...ఇప్పుడు 50 డివిజన్లకు పెరగడంతో మరో 14 మందికి అదనంగా ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యే అవకాశాలున్నాయి. పాలకవ ర్గం లేనప్పుడు మున్సిపాలిటీ హయాంలో జాయింట్ కలెక్టర్ ప్రత్యేకాధికారిగా వ్యవహరించగా.... ప్రస్తుతం కలెక్టర్ ప్రత్యేకాధికారిగా వ్యవహరిస్తున్నారు. శ్రీకాకుళం కార్పొరేషన్‌గా ఆవిర్భవించడంతో కేంద్ర ప్రభుత్వం నుంచి స్మార్ట్, అమృత్ నిధులు దండిగా కేటాయించింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా శ్రీకాకుళం అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. అభివృద్ధికి దాదాపు రూ.150 కోట్లు కేటాయించింది. దీంతో శ్రీకాకుళం ప్రాధాన్యం పెరిగింది.

రాజకీయ వర్గాల్లో వేడి..

కార్పొరేషన్ ఎన్నికలకు ప్రధాన రాజకీయ పక్షాలు సిద్ధమవుతున్నాయి. అధికార తెలుగుదేశం, ప్రతిపక్ష వైసీపీ ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నాయి. ఇప్పటికే రెండు ప్రధాన రాజకీయ పార్టీలు డివిజన్ల వారీగా ఇన్‌చార్జిలను నియమించి వార్డుల్లో పర్యటిస్తూ దాదాపు ఎన్నికల ప్రచారం ప్రారంభించేశాయి. బీజేపీ కూడా ఈ దఫా సొంతంగా పోటీచేస్తామని చెబుతోంది. కాంగ్రెస్ అదే దారిలో ఉండగా... వామపక్ష పార్టీలు ఎవరికి మద్దతివ్వాలనే మీమాంసలో ఉన్నాయి.

సిద్ధంగా ఉన్నాం

నగర పాలక సంస్థకు సంబంధించి ఎన్నికల ప్రక్రియ పూర్తిచేశాం. నోటిఫికేషన్ ఎప్పుడు వెలువడినా సమర్థంగా నిర్వహిస్తాం. రాజకీయ పక్షాలు, ప్రజలు సహకరించాలి. ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రజలు విలువైన ఓటుహక్కు స్వేచ్ఛగా వినియోగించుకోవాలి.

- పీఏ శోభ, కమిషనర్,
నగర పాలక సంస్థ, శ్రీకాకుళం

నీటిలో తలుపులు... గాలిలో ఆశలు!

(సంతకవిటి)

నారాయణపురం ఆనకట్ట..ఏడు మండలాల పరిధిలోని సుమారు 40 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించే ప్రాజెక్టు. నాలుగు దశాబ్దాల కిందట నిర్మించారు. కుడి, ఎడమ కాలువల ద్వారా సంతకవిటి, పొందూరు, ఎచ్చెర్ల, బూర్జ, ఆమదాలవలస, శ్రీకాకుళం రూరల్, గార మండలాల రైతులకు సాగునీరందిస్తోంది. కానీ నిర్వహణ లోపం, సిబ్బంది కొరత తదితర కారణాలతో గత నాలుగేళ్లుగా మెరుగైన సేవలు అందించలేకపోతోంది. 118 తలుపులతో రూపుదిద్దుకున్న ఆనకట్టలో... ప్రస్తుతం సగం తలుపులు కూడా లేనట్టు తెలుస్తోంది. ఇటీవల వర్షాలకు ఉన్న తలుపులు వాలిపోగా...25కుపైగా కొట్టుకుపోయాయి. స్థానిక ప్రజాప్రతినిధుల నుంచి తీవ్ర ఒత్తిడి రావడంతో ఈ ఏడాది అధికారులు 25 తలుపులు ఏర్పాటు చేశారు. కానీ ఇవి తాత్కాలికంగా, మొక్కుబడిగా ఏర్పాటు చేసినట్టు తెలుస్తోంది. కొద్దిరోజుల తరువాత ఒడిశాలోని భారీ వర్షాలకు వచ్చిన వరద నీటిలో కొన్ని తలుపులు వాలిపోగా...మరికొన్ని కొట్టుకుపోయాయి. ప్రస్తుతం ఎన్ని తలుపులు ఉన్నాయో తెలియని పరిస్థితి.



దెబ్బతిన్న నారాయణపురం ఆనకట్ట తలుపులు

● నీరు వీథా...

సగానికిపైగా తలుపులు లేకపోవడం.. కుడి, ఎడమ కాలువల ద్వారా నీరు విడిచిపెట్టేందుకు సిబ్బంది లేకపోవడం... హెడ్‌స్లూయిస్ మరమ్మతులకు గురికావడంతో నదిలో నీరు నేరుగా కిందకు వెళ్లిపోతోంది. దీంతో సగం ఆయకట్టుకు కూడా సాగునీందని దుస్థితి. ఎగువనున్న మడ్డువలస, సాయన్న చానెల్ ఆయకట్టుకు పుష్కలంగా సాగునీరు అంది ఉభాలు పూర్తవ్వగా...నారాయణపురం ఆనకట్ట చెంతనే ఉన్న ఆయకట్టుకు మాత్రం చుక్కనీరందని దుస్థితి. ఇటీవల కురిసిన వర్షాలకు కొంతమంది రైతులు ఉభాలు పూర్తిచేసినా... ప్రస్తుతం నీరు లేక ఎండిపోతున్నాయి.

● వేధిస్తున్న సిబ్బంది కొరత

ఆనకట్ట పరిధిలోని కుడి, ఎడమ కాలువలకుగాను పర్యవేక్షణకు 18 మంది లస్కర్లు ఉండాలి. కానీ ప్రస్తుతం ఎనిమిది మందితో నెట్టుకొస్తున్నారు. దశాబ్దం గడుస్తున్నా ఒక్క లస్కరు పోస్టూ భర్తీ కాలేదు. ఇద్దరు వర్క్‌ఇన్‌స్పెక్టర్లు, ఇరిగేషన్ కన్వర్జన్సీ అసిస్టెంట్లు ముగ్గురు ఉండాల్సి ఉండగా.. కేవలం ఒక్కొక్కరే ఉన్నారు. ఖరీఫ్ సీజన్‌లో ఎప్పటికప్పుడు ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లోను పరిశీలించి ఆ మేరకు కాలువలకు నీటిని విడుదల చేయాల్సి ఉంది. కానీ పర్యవేక్షణ లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఏడు మండలాలకు ఆధారమైన ఆనకట్ట చరిత్ర మసకబారుతోంది.

ఆధునికీకరణ పేరుతో కాలయాపన

ఆనకట్ట ఆధునికీకరణ పనులు గత మూడేళ్లుగా ఊరిస్తున్నాయి. 'జైకా' నిధులతో ఆధునికీకరించి ఆయకట్టుకు ఆయష్షు పోస్తామంటున్న అధికారుల ప్రకటనలు పట్టాలెక్కడం లేదు. వారం రోజుల కిందట జిల్లాకు చెందిన ఇరిగేషన్ అధికారులు ఈఈ రవీంద్ర ఆధ్వర్యంలో ఢిల్లీ వెళ్లి జలవనరుల శాఖ అనుమతుల కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. అయినా రెండు, మూడు అభ్యంతరాలను తెలపడంతో అధికారులు ఇంటిముఖం పట్టారు. ఆధునికీకరణ పేరుతో కాలయాపన చేస్తున్నారే తప్ప సాగునీరందించిన దాఖలాలు లేవని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

● ప్రతి సెంటుకూ నీరందిస్తాం

నారాయణపురం ఆనకట్ట నుంచి ఆయకట్టుకు నీరందిస్తాం. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఏడు మండలాల పరిధిలో 37,053 ఎకరాలకు ఖరీఫ్‌నకు సాగునీరందిస్తాం. ఇప్పటికే షట్టర్ల సమస్యను పరిష్కరించాం. ఎగువ నుంచి వరద నీరు, వర్షాలు లేక ఆనకట్ట వద్ద నీటిని స్థిరీకరించలేకపోతున్నాం. ప్రస్తుతం 900 క్యూసెక్కుల నీటిని ఆనకట్ట వద్ద స్థిరీకరించి కాలువల ద్వారా పంట పొలాలకు నీరందించేలా చర్యలు తీసుకుంటాం.

-శివాజీ,
నారాయణపురం ఆనకట్ట జేఈ

'నగరం'లో సినిమాలు

కీర్తిక	నక్షత్రం
కిన్నెర	నేనే రాజు నేనే మంత్రి
కీర్తన	జయ జానకి నాయక
సూర్యమహల్	లై
మారుతి	జయ జానకి నాయక
సన్‌మ్యాక్స్	జయ జానకి నాయక
సరస్వతి మహల్	లై
ఎస్‌వీసీ	ఫిదా
రామకృష్ణ	నేనే రాజు నేనే మంత్రి

చికెన్ ధరలు



	బాయిలర్	వెన్‌కాబ్
రిటైల్‌ధర	70	78
విత్‌స్కిన్	150	129
స్కిన్‌లెస్	160	152

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.

ఔనా!

హమ్మింగ్ బర్డ్ గుండె నిమిషానికి 1260 సార్లు కొట్టుకుంటుంది!



సూక్తి

శత్రువులు ద్రోహ ం చేసినా.. ఆశలు ఆవిరైనా.. గూడు చెదిరినా.. సంకల్పం వీడరాదు. ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలి.. అప్పుడే విజయం సాధిస్తారు.

రంగులు వేయండి



కాంక్రీట్ నగరాల్లో పిల్లలు ఆడుకోవడానికి స్థలమే దొరకడం లేదు. అక్కడక్కడా ఉన్న పార్కులే వారికి ఆట స్థలాలవుతున్నాయి. సెలవులొస్తే చాలు పార్కులన్నీ పిల్లల ఆటలతో సందడిగా ఉంటాయి. అలాంటి పార్కులను కూడా ప్రభుత్వం కనుమరుగు చేయాలని ప్రయత్నిస్తే..! పిల్లలు సైతం ఆ నిర్ణయాన్ని అడ్డుకుంటారు. ఇందుకు మంచి ఉదాహరణ ఢిల్లీకి చెందిన ఏడేళ్ల పాప నవ్యాసింగ్. తన ఇంటి దగ్గరున్న పార్క్‌ను అధికారులు తొలగించాలని చూస్తే 'మా సంతోషాన్ని దూరం చేస్తారా?' అంటూ కోర్టుకెళ్లి మరీ ప్రభుత్వ ప్రయత్నాన్ని అడ్డుకుంది.

పార్క్ కోసం పాప పోరాటం

పార్కులు పిల్లలు ఆడుకోవడానికి, పెద్దలు కాసేపు సేదతీరడానికి ఏర్పాటు చేసినవి. పార్కులో ఆడుకునే ఆ గంటసేపే పిల్లలకు ఎంతో సంతోషాన్నిస్తుంది. ఆ సంతోషాన్ని దూరం చేయాలని ప్రయత్నిస్తే పిల్లలు పులిలా మారి తిరగబడతారు. అలా తిరగబడి పార్కును తొలగించే ప్రయత్నాలు అడ్డుకుంది. ఢిల్లీకి చెందిన ఏడేళ్ల బాలిక నవ్యాసింగ్. తను రోజూ సాయంత్రం ఇంటి సమీపంలో ఉన్న పార్కులో తోటి పిల్లలతో కలిసి ఆడుకుంటుంది. రోహిణి సెక్టార్ 8లో ఉన్న ఆ 'హనుమాన్ మందిర్' పార్క్ 30 ఏళ్లుగా కాలనీవాసులకు ఆహ్లాదాన్ని పంచుతోంది. ఉన్నట్టుండి ఒకరోజు ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులు పార్కును తొలగిస్తున్నట్లు కాలనీవాసులకు చెప్పారు. కారణమేంటని అడిగితే పార్కును తొలగించి కమ్యూనిటీ హాల్ కడతామని సమాధానమిచ్చారు. ఎంతోమందికి ఆహ్లాదాన్ని పంచుతోన్న పార్కును తొలగించడమేంటని అడిగితే అధికారులు నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. పార్కును తొలగిస్తున్న విషయం పిల్లల చెవిన పడింది. దాంతో నవ్యాసింగ్ 'ప్రభుత్వ నిర్ణయాన్ని ఆపడానికి ఏమీ చేయలేమా?' అని తండ్రిని ప్రశ్నించింది. నవ్యాసింగ్ తండ్రి ధీరజ్‌కుమార్ న్యాయవాది. కూతురు వేసిన ప్రశ్నతో ఆ తండ్రి ఆలోచనలో పడ్డాడు. తన కూతురు పార్కును కాపాడాలని ప్రయత్నిస్తున్న విషయం అర్థమయింది. 'కోర్టులో కేసు వేయడం ద్వారా అడ్డుకోవచ్చ'ని చెప్పాడు. అయితే 'నేను కేసు వేస్తాను' అని తండ్రి సహాయంతో కోర్టులో కేసు వేసింది. 'ఇప్పటికే కొంత పార్కు స్థలం ఆక్రమణకు గురయింది. పిల్లలు ఆడుకునే వస్తువులను తొలగించి మొబైల్ టవర్‌ను ఏర్పాటు చేయడానికి అధికారులు అనుమతినిచ్చారు. పార్కులు లేకుండా పోతే కాలనీవాసులపై, ముఖ్యంగా పిల్లలపై ఎక్కువ ప్రభావం పడుతుంది' అని పిటిషన్‌లో పేర్కొంది.





ప్రజల డబ్బు దుర్వినియోగం

నవ్యాసింగ్ వేసిన కేసుపై చీఫ్ జస్టిస్ గీతా మిట్టల్, జస్టిస్ సి.హరిశంకర్‌లతో కూడిన ఢిల్లీ హైకోర్టు బెంచ్ విచారణ చేపట్టింది. ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత ప్రజలు చెల్లిస్తున్న ట్యాక్స్‌తో ఆటలు ఆడుకోవడం సరికాదని అభిప్రాయపడింది. ప్రజలు డబ్బును వృథా చేయడం సరికాదని చెబుతూ, పార్కును కమ్యునిటీహాల్‌గా మార్చడంపై స్టే విధించింది. పార్కులను పార్కులుగానే ఉంచాలని, కమ్యూనిటీ సెంటర్లుగా మార్చకూడదని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. 'కమ్యూనిటీ సెంటర్ నిర్మాణానికి పార్కు స్థలం తప్ప మరో స్థలం లేదా' అని ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులను బెంచ్ ప్రశ్నించింది. పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని అదేశిస్తూ కేసును సెప్టెంబర్ 18కి వాయిదా వేసింది. పార్కు తొలగించడాన్ని కోర్టు నిలువరించడంతో కాలనీవాసుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కేసు వేసి పార్కును కాపాడిన నవ్యాసింగ్‌ను కాలనీవాసులతో పాటు, టీచర్లు, తోటివిద్యార్థులు శభాష్ అంటూ అభినందించారు.


జంతర్‌మంతర్

1. కాప్రారం ▸..............................
2. ఆయంల ▸..............................
3. కరంర్పూ ▸..............................


జంబ్లింగ్ వర్డ్స్

1. OWOL ▸....................
2. YRAE ▸....................
3. TECU ▸....................

పదాలు కనుక్కోండి



బొమ్మ గీయండి



దారి కనుక్కోండి




నవ్వుల్ నవ్వుల్

టీచర్ : మనకు స్వాతంత్ర్యం ఎప్పుడు వచ్చిందో చెప్పమంటే అలా ఆలోచిస్తున్నావేమిటి?

బంటి : తెలివైన వాడు ఆలోచించి మాట్లాడతారని చెప్పారు కదా టీచర్. అందుకే ఆలోచిస్తున్నాను.

టీచర్ : !!!!!!!!

చుక్కలు కలపండి



చెప్పగలరా?

విసుగులో ఉన్నా కానీ ముసుగులో లేను
లోతులో ఉన్నా కానీ బాతులో లేను
మందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : విలోమం **జంతర్‌మంతర్ :** 1. ప్రాకారం 2. ఆలయం 3. కర్పూరం **జంబ్లింగ్ వర్డ్స్ :** 1. WOOL 2. YAER 3. CUTE

'ఎచ్చెర్ల'ను సస్యశ్యామలం చేస్తా

- 40వేల ఎకరాలకు సాగునీరు
- మంత్రి కళా వెంకటరావు
- తోటపల్లి నీటితో లావేరులో పండగ వాతావరణం



లావేరులో తోటపల్లి నీటిని విడుదల చేస్తున్న మంత్రి కళా వెంకటరావు

లావేరు: రానున్న రోజుల్లో ఎచ్చెర్ల నియోజకవర్గం సస్యశ్యామలమవుతుందని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి కిమిడి కళా వెంకటరావు అన్నారు. శనివారం ఆయన లావేరులో తోటపల్లి జల వనరుల ప్రాజెక్టు ద్వారా తొలిసారిగా నీటిని విడుదల చేశారు. ఈసందర్భంగా మహిళలు భారీ స్థాయిలో బిందెలతో ముగ్రాట కాలువలో పోసి పూజలు చేశారు. అనంతరం మంత్రి కళా మాట్లాడుతూ ఈప్రాజెక్టు ద్వారా ఎచ్చెర్ల నియోజకవర్గంలో 40 వేల ఎకరాలకు సాగునీరందుతుందన్నారు. ఈ ప్రాంత రైతు చిరకాల వాంఛను తీర్చిన ఘనత టీడీపీకే దక్కిందన్నారు. ట్రిపుల్ ఐటీ మంజూరుచేసి విద్యాభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో తోడ్పడుతోందన్నారు. డ్వాక్రా మహిళలకు మలివిడత పసుపు, కుంకుమ కింద రూ.4వేల చొప్పున త్వరలో విడుదల చేయనున్నట్లు తెలిపారు.

● కాలువలకు గండి కొడితే చర్యలు:

సాగునీటి కాలువలకు గండికొట్టి నీటిని మళ్లించేవారిపై తగు చర్యలు తీసుకుంటామని మంత్రి కళా సభాముఖంగా హెచ్చరించారు. ఇటీవల అనేక ప్రాంతాల్లో గండి కొట్టడంతో శివారు భూములకు నీరందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎచ్చెర్ల నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని ధ్యేయంగా పెట్టుకున్నట్టు చెప్పారు. తోటపల్లి ప్రాజెక్టు పర్యవేక్షణ ఇంజినీర్ డోల తిరుమలరావు మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు కింద జిల్లాలో 7 మండలాలకు చెందిన 132 గ్రామాల్లోని 63 వేల ఎకరాలకు కొత్తగా సాగునీరు అందిస్తున్నామన్నారు. అనంతరం ఎచ్చెర్ల ఏఎంసీ చైర్మన్ ఐ.తోటయ్యదొర, మండల ప్రత్యేక ఆహ్వానితుడు ముప్పిడి సురేష్.. కళాను సన్మానించారు. ఈ సందర్భంగా మహిళలకు బ్యాంక్ లింకేజీ చెక్కులు, కొంతమందికి చంద్రన్నబీమా చెక్కులు మంత్రి అందజేశారు. కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఏఈఈ గోవిందరావు, తహసీల్దార్ బి.వెంకటరావు, ఏపీఎం వెంకటసుబ్బయ్యనాయుడు, టీడీపీ నేతలు లంక రాంబాబు, ఎం.శంకరరావు, ఆర్.శ్రీనివాసరావు, జి.మహేశ్వరరావు పాల్గొన్నారు.



2కే రన్‌ను జెండా ఊపి ప్రారంభిస్తున్న కలెక్టర్

యువత సన్మార్గంలో నడవాలి

- కలెక్టర్ ధనుంజయరెడ్డి
- శివానీలో అంతర్జాతీయ యువజనోత్సవం

చిలకపాలెం (ఎచ్చెర్ల): యువత సన్మార్గంలో నడవాలని కలెక్టర్ కె.ధనుంజయరెడ్డి అన్నారు. చిలకపాలెం జంక్షన్‌లోని శ్రీ శివానీ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం.. సెట్‌శ్రీ, ఎన్‌వైకే ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజనోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత దేశానికి వెన్నెముఖ అని చెప్పారు. వారు తలచుకుంటే సాధించలేనిదంటూ లేదన్నారు. గ్రామాభివృద్ధిలో యువత భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఎన్‌వైకే వలంటీర్లుగా సేవలందించేందుకు యువత ముందుకు రావడం అభినందనీయమని చెప్పారు. ఈ సందర్భంగా 2కే రన్‌ను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో 53 మంది రక్తదానం చేశారు. దేశాభివృద్ధిలో యువత పాత్ర అనే అంశంపై వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులనందజేశారు. కార్యక్రమంలో శివానీ యాజమాన్య ప్రతినిధులు దుప్పల వెంకటరావు, పి.దుర్గాప్రసాద్‌రాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ బి.మురళీకృష్ణ, సెట్‌శ్రీ సీఈవో బీవీ ప్రసాదరావు, సీనియర్ అసిస్టెంట్ కేవీ రమణ, రెడ్‌క్రాస్ ఛైర్మన్ పి.జగన్మోహనరావు, ప్రొఫెసర్ డి.విష్ణుమూర్తి, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి ఫ్రెడరిక్, మహేష్, యోగా గురువు రామారావు, పెంకి చైతన్యకుమార్, ఎన్‌వైకే ప్రతినిధి సీర సత్యనారాయణ, సోషల్ వర్కర్ ఉమామహేశ్వరరావు, శివానీ ఇంజినీరింగ్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ టి.బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

నేరాల అదుపులో కీలక పాత్ర పోషించండి

- నగర ప్రజలకు ఎల్‌హెచ్‌ఎంఎస్‌పై అవగాహన కల్పించాలి
- ప్రజలతో సన్నిహిత సంబంధాలేర్పడాలి
- పోలీసులకు ఎస్పీ త్రివిక్రమవర్మ ఆదేశం



బ్లూకోల్ట్, రక్షణ సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ త్రివిక్రమవర్మ

శ్రీకాకుళం, ఆంధ్రజ్యోతి : నేరాలను అదుపు చేసే విషయంలో పోలీసులు కీలకపాత్ర పోషించాలని ఎస్పీ త్రివి క్రమవర్మ అన్నారు. శనివారం సాయంత్రం ఎస్పీ .. తన బంగ్లాలో బ్లూకోల్ట్ పోలీసులు, రక్షణ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొంగతనాల నియంత్రణకు సంబంధించి సాంకేతికను వినియోగించుకోవాలని సూచించారు. ఇటీవల ప్రవేశపెట్టిన లాక్‌డ్ హౌస్ మానటరింగ్ సిస్టమ్‌పై నగర ప్రజల వద్దకు పోలీసులు వెళ్లి వివరించాలన్నారు. వీరి ఇంటి నుంచే మొబైల్‌లో ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకునేంతవరకు అవగాహన కల్పించాలన్నారు. దీంతో పోలీసులకు ప్రజలకు సన్నిహిత సంబంధాలేర్పడతాయన్నారు. ఒక్కో కానిస్టేబుల్ ఒక్కో ఇంటికి వెళ్లి.. అలా రోజులో సిబ్బంది మొత్తం వందమందితో యాప్‌ను డౌన్‌లోడ్ చేయించాలని సూచించారు. విద్యావంతులతో మాట్లాడి డయల్ 100పై అవగాహన కల్పించాలని ఎస్పీ స్పష్టంచేశారు.

ఉత్సాహంగా అండర్-16 క్రికెట్ పోటీలు



శ్రీకాకుళం- గుంటూరు జట్ల మధ్య మ్యాచ్

నరసరావుపేట టౌన్ : స్థానిక ఆంధ్రా పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఏసీఏ ఎస్‌కేఆర్‌బీఆర్ క్రికెట్ మైదానంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న అండర్ - 16 అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలలో గుంటూరు జిల్లా జట్టు శనివారం 308 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ ఎస్‌కే రషీదు 127 పరుగులు చేసి ఆకట్టుకున్నాడు. జట్టులో అఖిల్ 37 పరుగులు, జయసూర్య 34 పరుగులు, అక్షయ్ 24 పరుగులు చేశాడు. శ్రీకాకుళం జట్టులోని యూ తరుణ్ ఐదు వికెట్లు సాధించాడు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన శ్రీకాకుళం జట్టు ఆట ముగిసే సమయానికి మూడు వికెట్లు నష్టపోయి 37 పరుగులు చేసింది. గుంటూరు జట్టుకు 161 పరుగుల ఆధిక్యం లబించింది. పోటీలను ఆంధ్రా అండర్ - 16 సెలక్షన్ కమిటీ ఛైర్మన్ ఎల్ఎన్ ప్రసాదురెడ్డి, జిల్లా సెలెక్టర్ టి.అమరనాథ్ పర్యవేక్షించారు.

ఆమదాలవలస, పలాస రైల్వేస్టేషన్లలో ఉచిత వైఫై

- ఢిల్లీ నుంచి రిమోట్ కంట్రోల్‌తో ప్రారంభించిన రైల్వే మంత్రి సురేష్‌ప్రభు

పలాస / ఆమదాలవలస రూరల్ : జిల్లాలోని శ్రీకాకుళం రోడ్(ఆమదాలవలస), పలాస రైల్వేస్టేషన్లలో ప్రయాణికుల సౌకర్యార్థం ఉచిత వైఫై సౌకర్యాన్ని కేంద్ర రైల్వే శాఖ మంత్రి సురేష్‌ప్రభు ఢిల్లీ నుంచి రిమోట్ కంట్రోల్‌తో ప్రారంభించారు. ఈసందర్భంగా పలాస రైల్వేస్టేషన్‌లో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే గౌతు శివాజీ పాల్గొని మాట్లాడారు. డిజిటల్ ఇండియా దిశగా దేశం ముందుకు వెళ్తుందన్నారు. ఖుర్ధారోడ్ డీఆర్ఎం బ్రిజ్‌మోహన్‌అగర్వాల్ మాట్లాడుతూ సాధారణ ప్రయాణికులు కూడా అంతర్జాలం వినియోగించుకునేలా వైఫై పలాసలో ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా ఖుర్ధా రోడ్ రైల్వే పబ్లిసిటీ ఇన్‌చార్జి లలిత వ్యవహరించగా, డిప్యూటీ కమర్షియల్ మేనేజర్ బీత్‌సౌరభ్‌నాయక్, చీఫ్ డిప్యూటీ సెక్యూరిటీ అధి కారి పి.శంకర్‌కుట్టి, ఆర్పీఎఫ్ కమిషనర్ వరుణ్‌కుమార్‌బెహరా, ఆమదాలవలస మున్సిపల్ ఛైర్‌పర్సన్ తమ్మినేని గీత, రైల్వే ఉన్నతాధికారులు, ప్రయాణికులు పాల్గొన్నారు.

వైఫై ఇలా..

ఆమదాలవలస, పలాస రైల్వేస్టేషన్‌కు చేరిన వెంటనే వైఫై ప్రసారాల బీఫ్ సౌండ్ వస్తుంది. అనంతరం సెల్‌లోని వైఫై ఆప్షన్‌ను ఆన్ చేస్తే ముందుగా ఫోన్‌నెంబర్ అడుగుతుంది. దీన్ని ఎంటర్ చేసి, కనెక్ట్ చేసిన వెంటనే పాస్‌వర్డ్ వస్తుంది. ఆ పాస్‌వర్డ్‌ను ఎంటర్ చేసి క్లిక్ చేస్తే వైఫై ఆన్ అవుతుంది. అనంతరం నెట్ ఉచితంగా వినియోగించుకోవచ్చు.



మంత్రి సురేష్‌ప్రభు ప్రారంభిస్తున్న వైఫై కార్యక్రమాన్ని ఎల్ఈడీ స్క్రీన్‌లో వీక్షిస్తున్న ఎమ్మెల్యే శివాజీ, డీఆర్ఎం

పంద్రాగస్టు క్రీడల సందడి

టెక్కలి: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాథమిక స్థాయి నుంచి హైస్కూల్ స్థాయి వరకు, కాన్వెంట్లు, ప్రైవేట్ స్కూళ్లల్లో ఎక్కడ చూసినా క్రీడాపోటీల సందడి నెలకొంది. ఏ పాఠశాలలో చూసినా విద్యార్థులు ఏదో ఒక క్రీడ ఆడుతూ కనిపిస్తున్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, రింగ్ టెన్నీస్, కుర్చీ ఆట, క్రికెట్, బ్యాడ్మింటిన్.. ఇలా రకరకాల క్రీడలతో పాఠశాలల్లో సందడి నెలకొన్నాయి. విజేతలకు ఆగస్టు 15న బహుమతి ప్రధానోత్సవం జరిపేందుకు ఉపాధ్యాయులు ఏర్పాట్లు చేస్తున్నారు.

'ప్రజలకు అందుబాటులో ఉండేందుకే...'



మాట్లాడుతున్న తిలక్

కోటబొమ్మాళి: నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు తెలుసుకునేందుకు వీలుగా ఉండేందుకే కార్యాలయం ప్రారంభించామని టెక్కలి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త పేడాడ తిలక్ చెప్పారు. శనివారం ఆయన కోటబొమ్మాళిలో వైసీపీ కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ సమాజ శ్రేయస్సుకు మొదటి ప్రాధాన్యం ఇస్తున్నానని తెలిపారు. వచ్చే ఎన్నికల నాటికి ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి జగన్‌ను ముఖ్యమంత్రిని చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ ఎస్.హేమసుందరరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ దుబ్బ వెంకట్రావు, బోయిన నాగేశ్వరరావు, బోయిన నాగేంద్ర, బోయిన కృష్ణారావు, అన్నెపు రామారావు, పేడాడ వెంకట్రావు, రోణంకి మల్లేశ్వరరావు, దుంగ శిమ్మన్న, కాళ్ల సంజీవరావు, బమ్మిడి గణపతి, కవిటి రామరాజు, దుక్క రామక్రిష్ణ, అంగ గున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

నౌపడ(సంతబొమ్మాళి): సంతబొమ్మాళి మండలం భావనపాడుకు చెందిన గొరకల రమేష్‌కు చెందిన బైక్ నుంచి రూ.96 వేల నగదు చోరీ చేసిన కేసును నౌపడ పోలీసులు ఛేదించారు. ఎస్ఐ సింహాచలం అందించిన వివరాలు ఇవీ... 15 రోజుల క్రితం రమేష్ బంగారాన్ని టెక్కలిలోని ఓ బ్యాంకులో కొదువుకు పెట్టి రూ.96 వేల నగదు తీసుకుని, ఆ మొత్తాన్ని ద్విచక్రవాహనం ముందు బ్యాగులో పెట్టాడు. నౌపడలో డ్రింక్ తాగడానికి దిగ్గానే ఒక్కసారిగా బ్యాగును దొంగలించి అగంతకుడు పారిపోయాడు. దీనిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేసిన నౌపడ పోలీసులు ఈ చోరీకి పాల్పడ్డ గంట ఎలీసాను అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మండలంలోని సున్నాపల్లి జంక్షన్ వద్ద తనిఖీలు చేస్తుండగా పట్టుబడ్డాడని, అనుమానం వచ్చి విచారించగా దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడన్నారు. చోరీచేసిన రూ.96 వేలలో రూ.11 వేలు ఖర్చుచేశాడని, మిగతా రూ.85 వేలు రికవరీ చేశామని ఎస్ఐ తెలిపారు.

శతశాతం రాయితీపై జింక్

లట్టిగాం(నందిగాం): భూసార పరీక్షల ఆధారంగా జింక్ లోపాలు ఉన్నటువంటి పొలాలకు సంబంధించిన రైతులకు జింక్ పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయాధికారి కె.సురేష్ చెప్పారు. ఇప్పటివరకు 6,028 మంది రైతులకు భూసార పరీక్ష పత్రాలు అందించామని, దానిలో భాగంగా జింక్ లోపం ఉన్న రైతులకు ప్రభుత్వం శతశాతం రాయితీపై అందించిన జింక్‌ను సరఫరా చేస్తున్నామని తెలిపారు. మండలానికి 15 టన్నుల జింక్ రాగా, ఇప్పటికే పది టన్నులు పంపిణీ చేశామన్నారు. రైతులు జింక్ లోపం ఉంటే తక్షణమే జింక్ తీసుకువెళ్లాలని సూచించారు.

మదుములు మూసేసి పొలాలు ముంచేశారు

హరిశ్చంద్రపురం(కోటబొమ్మాళి): కోటబొమ్మాళి మండలం హరిశ్చంద్రపురం, చిన్నహరిశ్చంద్రపురం గ్రామాల మధ్య ఉన్న పెద్దచెరువు మదుములు మూసివేయడంతో ఒక్కసారిగా వచ్చిన వంశధార నీటితో చెరువు నిండి చెరువు గర్భంలో ఉన్న సుమారు 20 మంది రైతులకు చెందిన పొలాలు నీటమునిగాయి. అందులో వేసిన యదలు, నాట్లు ముంపుకు గురై కుళ్లిపోయే పరిస్థితులు నెలకొన్నాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది కొంతమంది రైతులు తమ అవసరాల కోసం మదుములు మూసివేయడంతో ఈ పరిస్థితి నెలకొంది.

ఇటీవలే ఒక మదుము వద్ద పొలానికి నీరుతీసే క్రమంలో కాలుజారిపడి బల్లి గోవిందరావు మృతిచెందడంతో ఇప్పుడు దిగువ రైతులు పొలాలకు నీరు తీసేందుకు సాహసించడం లేదు. మదుములను పెద్దపెద్ద బండలతో మూసివేయడంతో ఇప్పుడవి తొలగించే పరిస్థితి కూడా లేకపోవడంతో నీరు పూర్తిగా ఇటు రోడ్డు మీదకు, ఆటు పంట పొలాల్లోకి చేరుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి



ముంపునకు గురైన చెరువు గర్భం పొలాలు

మదుములను ఖాళీ చేయిస్తే దిగువ రైతుకు ఉపయోగంగాను, లోపల పంట పొలాలకు ఊరటను కల్పించినట్లుంటుందని రైతులు అంటున్నారు.

ఇక్కడ మూశారు... అక్కడ తెరిచారు



డివైడర్‌పై ఐరన్ బారికేడింగ్‌తో మూసివేసిన దృశ్యం



డివైడర్‌పై నూతనంగా తెరిచిన మార్గం

సుభద్రాపురం(నందిగాం): నందిగాం మండలంలో ప్రమాదాల కూడలిగా పేరుగాంచిన సుభద్రాపురంలో ప్రమాదాల నివారణకు డివైడర్‌పై ఐరన్ బారికేడ్లు ఏర్పాటుచేసి అడ్డదారిని మూసివేస్తే, స్థానికులు అక్కడకు కొంతదూరంలో డివైడర్‌ను తెరిచి రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. జాతీయ రహదారిలో ప్రమాదాలకు నిలయమ్మైన ఈ ప్రాంతంలో పోలీస్ యంత్రాంగం ఐరన్ బారికేడ్లు ఏర్పాటుచేసింది. అయితే గ్రామస్థులు రోడ్డుకు అటూ ఇటూ రాకపోకలు సాగించాలంటే కిలోమీటరు మేర ప్రయాణం సాగించాల్సి వస్తోంది. దాన్ని అధిగమించేందుకు మూసివేసిన ప్రాంతానికి వందమీటర్ల లోపే మరో మార్గాన్ని డివైడర్‌పై నుంచి ఏర్పాటుచేసి రాకపోకలు సాగిస్తున్నారు. ఇక్కడ నిత్యం ఏదో ఒక ప్రమాదం చోటుచేసుకుంటూనే ఇటు గ్రామస్థులకు, అటు ప్రయాణం సాగిస్తున్న పలు కుటుంబాలకు వేదనను మిగులుస్తోంది. అటువంటి మార్గంలో ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు పాత వాహనాలను ప్రమాద సూచికలుగా ఏర్పాటుచేయడమే కాకుండా ఈ బ్యారికేడ్లు కూడా ఉంచినప్పటికీ అవేమీ పట్టనటువంటి వాహనచోదకులు మళ్లీ మరో అడ్డదారి ఏర్పాటుచేసుకొని రాకపోకలు సాగిస్తున్నారు.

అక్రమంగా తరలిస్తున్న గుట్కా పట్టివేత

కోటబొమ్మాళి: అక్రమంగా తరలిస్తున్న గుట్కాను స్థానిక ఏఎస్ఐ మెట్ట చంద్రరావు శనివారం రాత్రి పట్టుకున్నారు. సంతబొమ్మాళికి చెందిన టంకాల ఆనందరావు ఒక మూటతో గుట్కా తీసుకువెళ్తుండగా అనుమానం వచ్చి పరిశీలించారు. గుట్కా ప్యాకెట్లుగా గుర్తించి వాటిని స్వాధీనం చేసుకొని ఫుడ్‌సేఫ్టీ అండ్ స్టాండర్డ్ అధికారికి అప్పగిస్తున్నట్లు తెలిపారు. వీటి విలువ రూ.6,500 ఉంటుందని, ఈ మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

'అల్లుకున్న' నిర్లక్ష్యం

టెక్కలి: స్థానిక శంభానవీధి షిర్డీసాయి మందిర సమీపంలో ఒకేచోట రెండు ట్రాన్స్‌ఫార్మర్లు, దీంతో పాటు ఫీజు బాక్సులు ఉన్నాయి. అయితే వీటిని పిచ్చిమొక్కలు లతలతో అల్లుకుపోవడంతో ఇవేవీ బయటకు కనిపించని పరిస్థితి నెలకొంది. అలాగే టెక్కలి-తొలుసూరుపల్లి రోడ్డులో ఉత్తరవిశాఖ సర్వోదయ సమితి రక్షణగోడ వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ లతలు పేరుకుపోయాయి. స్థానిక జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాల పక్కనే వీధిదీపాలు ఉన్న విద్యుత్ స్తంభానికి లతలు అల్లుకుపోయాయి. అయితే వీటిని తొలగించడంలో విద్యుత్‌శాఖ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తుండడం పలు విమర్శలకు తావిస్తోంది. ట్రాన్స్‌ఫార్మర్లు, ఫీజుబాక్సులు కనిపించని దుస్థితిలో లతలు, పిచ్చిమొక్కలు అల్లుకుపోయినా వాటిపై దృష్టిసారించే పరిస్థితి టెక్కలిలో కనిపించడం లేదు.



టెక్కలి జడ్పీ బాలికోన్నత పాఠశాల సమీపంలో ఇలా...



శంభానవీధి సమీపంలో ఫీజుబాక్సు, రెండు ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ అల్లుకున్న తీగలు

'ప్రతిభ వెలికితీసేందుకు పోటీలు దోహదం'



బహుమతి అందజేస్తున్న దృశ్యం

టెక్కలిటౌన్: వ్యాపారంతో పాటు సామాజిక స్పృహతో కార్యక్రమాలు నిర్వహించేందుకు ఎల్‌జీ సంస్థ సిద్ధంగా ఉందని ఆ సంస్థ ఏరియా బ్రాంచ్ మేనేజర్ కృష్ణాజీ చెప్పారు. స్థానిక భవానీనగర్ వద్దనున్న ఎల్‌జీ షోరూంలో శనివారం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో నిబిడీకృతమైన ప్రతిభను వెలికితీసేందుకు పోటీలు దోహదపడతాయని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలో వివిధ పాఠశాలల విద్యార్థులకు చిత్రలేఖనం, పాటలు, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకుడు రామకృష్ణ, కమల్ జైన్, భానుతేజ, భాను, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

పాముకాటుకు మహిళ మృతి

టెక్కలి టౌన్: మండలంలో చేకొత్తూరు గ్రామానికి చెందిన కొల్లి సూరమ్మ(38) శనివారం పాముకాటుకు గురై మృతిచెందింది. ఆమె ఉదయం పొలం పనులకు వెళ్లి పాముకాటుకు గురి అవ్వటంతో భర్త వీరయ్య టెక్కలి ఏరియా ఆసుపత్రికు 108 వాహనంలో తరలించారు. వైద్యుడు మహారాజు ప్రథమ చికిత్స నిర్వహించి పరిస్థితి విషమంగా ఉండడంతో శ్రీకాకుళం తీసుకువెళ్లాలని సూచించారు. శ్రీకాకుళం రిమ్స్‌లో చేర్చిన సూరమ్మ అక్కడ చికిత్స పొందుతూ రాత్రి 8 గంటలకు మృతిచెందింది. మృతురాలు సూరమ్మకు కుమారుడు, కుమార్తె ఉన్నారు.

సమాచారమ్

నేడు కమ్యూనిటీ పారామెడిక్స్ సంక్షేమ సంఘ సమావేశం

టెక్కలి: స్థానిక తాజ్ హోటల్ ప్రాంతంలో ఆదివారం ఉదయం 11 గంటలకు కమ్యూనిటీ పారామెడిక్స్ సంక్షేమ సంగ సమావేశం నిర్వహించనున్నట్లు ఏరియా కమిటీ అధ్యక్షుడు ఆర్.ఎల్.రాజు, టి.యాదవరావు తెలిపారు ఈ సమావేశంలో జనరల్ ఫిజీషియన్, యూఎస్ సీజనల్ వ్యాధులు, నివారణ జాగ్రత్తలు అంశాలపై డాక్టర్ ఎస్.లక్ష్మీనరసింహం మాట్లాడనున్నట్లు చెప్పారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తర్లా భాస్కరరావు, సత్తారు రాజశేఖరరావు హాజరవుతున్నారని తెలిపారు.

ఏడాదిగా అంధకారం

గరికిపాడు(సంతకవిటి): గరికిపాడులో ఏడాదిగా వీధి లైట్లు వెలగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం ప్రారంభం కావడం, విష జంతువులు, ఇతర కీటకాలు రాత్రి వేళల్లో సంచరిస్తుండడంతో ఇక్కట్లకు గురవుతున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన వీధిలో కూడా కనీసం వీధి లైట్లు వేయడం లేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. వీధిలైట్లు సమస్యను సర్పంచ్, కార్యదర్శి దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లినా స్పందించడం లేదని వారు వాపోతున్నారు. రాత్రివేళల్లో పొలాలకు, బహిర్భూమికి వెళ్లాలన్న విష జంతువుల బారినపడి ప్రాణాపాయం జరుగుతుందన్న ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో వీధిలైట్లు వేసేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

నాయకత్వ లక్షణాలు అలవరచుకోండి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే జోగులు

రాజాంఅర్బన్: విద్యార్థి దశ నుంచే చదువుతో పాటు నాయకత్వ లక్షణాలను అలవరచుకోవాలని ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. శనివారం శ్రీ చైతన్య స్కూల్‌లో విద్యార్థి నాయక, నాయకి ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాజిక స్పృహతో కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. రీజనల్ ఇన్‌చార్జి, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యార్థులు అన్నిరంగాల్లో ముందుండాలన్నారు. కార్యక్రమంలో పాలవలస శ్రీనివాసరావు, విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు సొగసు చూడవయా!


గోతులమయంగా తయారైన రోడ్డు

రాజాంఅర్బన్: పాలకొండ రోడ్డు అంబేద్కర్ కూడలిలో రోడ్డు దారుణంగా ఉంది. ప్రజాప్రతినిధులు, అధికారులు నిత్యం తిరిగే ఈ రోడ్డు గోతులమయంగా తయారై నెలలు గడుస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు.. ఏ మాత్రం వర్షం కురిసినా గోతుల్లో నీరు చేరి వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాదచారులపై బురదనీరు పడి వస్త్రాలు పాడవుతున్నాయని వాపోతున్నారు. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని వారు కోరుతున్నారు.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్


గ్రామం మధ్యలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

గుయ్యానవలస(రాజాంఅర్బన్): శ్యాంపురం పంచాయతీ పరిధి గుయ్యానవలసలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉందని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. నివాస గృహాల మధ్య ఉండ డంతో ఎప్పుడు నిప్పులు రాలి ఏ ప్రమాదం జరుగుతుందోనని వారు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

జేసీ చక్రధరబాబుకు ఆత్మీయ సత్కారం


జేసీ చక్రధరబాబును సన్మానిస్తున్న డీటీలు

కలెక్టరేట్: ఇటీవల అంతర్జాతీయస్థాయి అవార్డు అందుకున్న జాయింట్ కలెక్టర్ కేవీఎన్ చక్రధరబాబుకు శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఘనసన్మానం నిర్వహించారు. ఎల్‌ఈడీ బల్బులు విధానాన్ని ప్రవేశపెట్టి మంచి ఫలితాలు సాధించిన సందర్భంగా కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి చేతుల మీదుగా జేసీ అవార్డు అందుకున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా రెవెన్యూ డిప్యూటీ తహశీల్దార్ల ఆధ్వర్యంలో జేసీని సన్మానించారు. సిటిజన్ ఫోరం, రోటరీక్లబ్, జన్మభూమి కమిటీ ఫౌండేషన్ ప్రతినిధులు జేసీని అభినందించారు. కార్యక్రమంలో డీటీలు వెంకటరావు, రాజు, నారాయణరావు, సంఘాల ప్రతినిధులు బరాటం కామేశ్వరరావు, ఎన్.మోహనరావు, జోగినాయుడు తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం..!


రోడ్డును తవ్వేసిన దృశ్యం

ఈ చిత్రాన్ని చూస్తున్నారుగా.. బుచ్చెంపేట గ్రామం వద్ద కేబుల్ వే సేందుకు రోడ్డును అడ్డంగా తవ్వి వదిలేశారు.. దీంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. రోజుల తరబడి వదిలేయడంతో డైవర్షన్ రోడ్డులో ప్రయాణించాల్సి వస్తోంది.. వర్షం పడితే బురదమయంగా తయారై ఇబ్బంది పడు తున్నామని బుచ్చెంపేట. గడిముడిదాం గ్రామస్థులు పేర్కొంటున్నారు.. పనుల వద్ద ఇరువైపులా రాళ్లు పెట్టి వదిలేశారు.. పనులు ఎప్పటికి పూర్తి చేస్తారో తెలియని పరిస్థితి.. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని వారు వేడుకుంటున్నారు..

-రాజాంఅర్బన్


లక్షింపేటలో గోతులు తీసి వదిలిన దృశ్యం

మండలంలోని పలు గ్రామాల్లో మొక్కలు నాటేందుకు గోతులను తవ్వి అలాగే వదిలేశారు.. మొక్కలు నాటి గోతులను పూడ్చాల్సి ఉండగా ఎటువంటి చర్యలు తీసుకోలేదు.. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని పలువురు ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు...

-వంగర

వేషధారణలతో ఆకట్టుకున్న చిన్నారులు


శ్రీచైతన్య పాఠశాలలో ఉట్టిని కొడుతున్న చిన్నారి


వేషధారణలతో రవీంద్రభారతి విద్యార్థులు

రాజాంరూరల్/అర్బన్: కృష్ణాష్టమి సందర్భంగా పట్టణంలోని పలు పాఠశాలల్లో శనివారం చిన్నారులు వివిధ వేషధారణలు వేసి ఆకట్టుకున్నారు. రవీంద్రభారతి పాఠశాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు గోపికలుగా, శ్రీకృష్ణులుగా, గోవుల కాపరులుగా వేషధారణలతో ఆకర్షించారు. ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసరావు, జోనల్ ఇన్‌చార్జి వెంకట్, డివిజనల్ ఇన్‌చార్జి సీహెచ్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. శ్రీ చైతన్య పాఠశాలలో కూడా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు ఉట్టిని కొట్టే వేడుక నిర్వహించారు. ప్రిన్సిపాల్ వి.శ్రీనివాసరావు సిబ్బంది పాల్గొన్నారు.

వనాలుగా తీర్చిదిద్దుదాం


మోదుగులపేటలో మొక్క నాటుతున్న సర్పంచ్

మోదుగులపేట(సంతకవిటి): ప్రతి గ్రామంలో మొక్కలు నాటి వనాలుగా తయారు చేద్దామని సర్పంచ్ కర్నేన వెంకటరమణ అన్నారు. శనివారం శివాలయం, ముకుందాపురం నుంచి తాలాడ కూడలి వరకు రహదారికి ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. నాటిన మొక్కలను మహిళా సంఘాల సభ్యులు సంరక్షించాలని సూచించారు. అప్పలఅగ్రహారం పంచాయతీలో మొక్కలను అటవీశాఖాధికారులు, ఉపాధి హామీ సిబ్బంది నాటారు. కార్యక్రమాల్లో ఏపీవో హరనాథ్, టెక్నికల్ అసిస్టెంట్ పద్మ, ఫీల్డు అసిస్టెంట్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆనందోత్సాహాలతో...


టగ్‌ఆఫ్‌వార్ పోటీలో పాల్గొన్న విద్యార్థులు

వంగర: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులు వివిధ క్రీడా పోటీల్లో పాల్గొంటున్నారు. ఉపాధ్యాయులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి విద్యార్థుల్లోని ప్రతిభను కనబరిచిన విజేతలను ప్రకటిస్తున్నారు. శనివారం వివేక్‌మాస్టర్‌మైండ్ పాఠశాల, జడ్పీ ఉన్నత పాఠశాల, కస్తూర్బా పాఠశాలల్లో పోటీలు నిర్వహించారు. విజేతలకు స్వాతంత్ర్య దినోత్సవం నాడు బహుమతులు అందజేస్తామని పాఠశాల ఉపాధ్యాయులు చెబుతున్నారు.

విశాఖలోని లాడ్జిలో భామిని వాసి ఆత్మహత్య

మహారాణిపేట (విశాఖపట్నం): నగరంలోని ఓ లాడ్జిలో యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలిలా ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లాలోని భామిని గ్రామానికి చెందిన ఉప్పాడ కల్యాణ చక్రవర్తి (29) ఈ నెల 9న రాత్రి ఏడు గంటల సమయంలో నగరంలోని కెప్టెన్ రామారావు జంక్షన్‌లో ఉన్న ఓ లాడ్జిలో దిగాడు. తాను పరీక్ష రాసేందుకు వచ్చినట్టు పేర్కొన్నాడు. అనంతరం 10వ తేదీన మధ్యాహ్నం ఒంటి గంట సమ యంలో రూమ్ లోపలకు వెళ్లి బయటకు రాలేదు. అతడు ఎంతకూ బయటకు రాక పోవడతో లాడ్జి సిబ్బందికి అనుమానం వచ్చి లోపల చూడగా ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని ఉన్నాడు. దీనిపై లాడ్జి నిర్వాహకులు రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు రూమ్ తలు పులు తీసి పరిశీలించారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలిం చారు. కేసు నమోదు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

రేపు శ్రీకృష్ణాష్టమి వేడుకలు

విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో...

పాతశ్రీకాకుళం: సనాతన సాంప్రదాయం ఉట్టిపడేలా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 14న కృష్ణాష్టమి మహోత్సవాలు నిర్వహిస్తున్నట్టు వీహెచ్‌పీ అధ్యక్షుడు జి.శివప్రసాద్ తెలిపారు. నగరంలోని ఎల్‌బీఎస్ కాలనీలో ఇస్కాన్ మందిరంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా శ్రీకాకుళంలో వేడుకలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఉత్తరాంధ్ర జిల్లాలనుంచి 30 మందికిపైగా స్వామిజీలు, పీఠాధిపతులు హాజరుకానున్నారని చెప్పారు. ముఖ్య వక్తలుగా యోగేశానంద మహరాజ్, రాధామాధవ్ పీఠాధిపతి మహంత్ మధన గోపాల్ హాజరుకానున్నారని...వారు ఆధ్యాత్మిక ప్రవచనాలు చేస్తారని పేర్కొన్నారు. సంకీర్తనలు నిర్వహిస్తామని చెప్పారు.

175వ రోజుకు రిలే దీక్షలు

వాల్తేరు(సంతకవిటి): వాల్తేరు-ఇసుకల పేట గ్రామాల మధ్య నాగావళి నదిపై వంతెన నిర్మించాలని కోరుతూ వంతెన పోరాట సాధన కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు 175 రోజులుగా కొనసాగుతున్నాయి. శనివారం చేపట్టిన దీక్షలో వి.వైకుంఠరావు, జి.శివ, జి.సరస్వతి, కె.సన్యాసప్పడు, కావలికి చెందిన తమ్మినేని త్రినాధరావు, జి.నారాయణరావు స్వామి, డి. వేణు, రామారావు, సూరపనాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంతెన నిర్మించే వరకూ పోరాడుతామని స్పష్టం చేశారు.


(పాతశ్రీకాకుళం)

కొద్దిపాటి వర్షాలకే గ్రామీణ ప్రాంతాలను తలపిస్తోంది జిల్లా కేంద్రం. నగరపాలక సంస్థగా రూపాంతరం చెందిన తరువాత ఇప్పుడిప్పుడే కొంతవరకూ వసతులు మెరుగుపడుతున్నా...అది ప్రధాన ప్రాంతాలకే పరిమితమైపోతుందన్న అపవాదు ఉంది. శివారు, మారుమూల ప్రాంతాల దుస్థితి మరింత దయనీయంగా ఉంది. వర్షాకాలంలో ఆయా ప్రాంతాలు మురికికూపాలుగా మారుతున్నాయి. నగరంలోని నానుబాలవీధి, గార వీధి, పుణ్యపు వీధి, కత్తెరవీధి, సాయిబుల తోట, ఆర్టీసీ కాంప్లెక్స్ తదితర ప్రాంతాల్లో చినుకుపడితే చాలూ కాలువలు పొంగి ప్రవహిస్తుంటాయి. కాలువల్లో తూముల వద్ద చెత్త పేరుకుపోవడంతో కాలువలు పొంగుతున్నాయి. రహదారులపై మురుగునీరు ప్రవహిస్తోంది. కొన్నిచోట్ల భవన నిర్మాణ పనులు చేసే సమయంలో సామగ్రి కాలువల్లో వేయడంతో మురుగు పేరుకుపోతోంది. నీటి ప్రవాహానికి అడ్డుగా మారుతోంది. కొన్నిచోట్ల కాలువల కంటే రహదారులు భారీ ఎత్తున ఉండడంతో రోజుల తరబడి నీరు నిలిచిపోతోంది. ప్రధాన కాలువలకు అనుసంధానంగా ఉన్న కల్వర్టుల నిర్మాణం సక్రమంగా జరగలేదు. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇక ఆర్టీసీ కాంప్లెక్స్ దుస్థితి చెప్పనక్కర్లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నగరంలోని కాలువల దుస్థితి మెరుగుపరచాలని నగర వాసులు కోరుతున్నారు.


గార వీధిలో రాకపోకలు సాగించేందుకు వీల్లేని దుస్థితి

నగరమా..నరకమా..!


ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంగణంలో..


పుణ్యపు వీధిలో రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు

రిమ్స్ ఆస్పత్రి సమాచారం

రూమ్ నంబర్	అందే సేవలు
1, 1ఏ, 1బీ	ఓపీ , అత్యవసర వైద్యం, ప్రాథమిక తనిఖీ
2	ఫిజియోథెరపీ
3	ఎముకల విభాగం
4	శస్త్రచికిత్స విభాగం
5	కట్లు కట్టు విభాగం
6	ఇంజక్షన్లు ఇచ్చే విభాగం
7	ప్రసూతి, స్త్రీ వైద్యం
8	కుటుంబ సంక్షేమ విభాగం
9	అల్ట్రా సౌండ్ విభాగం
10	ఎక్స్‌రే విభాగం
11	నేత్ర విభాగం
12	మందులు ఇచ్చే విభాగం
13	జనరల్ మెడిసిన్
14, 14ఏ	టీబీ, కెల్ల పరీక్ష విభాగం
15, 15బీ, 15ఏ	పిల్లల విభాగం, పౌష్టికాహార పునరావస కేంద్రం
16	చర్మ వ్యాధుల విభాగం
17	మానసిక వైద్య విభాగం
18	రక్త పరీక్షలు (ల్యాబ్)
19	రక్తనిధి (బ్లడ్ బ్యాంక్)
20	చెవి, ముక్కు, గొంతు..
21	దంత వైద్య విభాగం
22, 23	హెచ్ఐవీ,వీసీటీసీ,పీపీటీసీటీ
24	ఆరోగ్యసేవలు
25	దయాలసిస్
26	సిటీస్కాన్, అత్యవసర చికిత్స
27	ట్రామాకేర్

సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

క్యాజువాలిటీ---08942-279161
రిమ్స్ డైరెక్టర్---9701501067
సూపరింటిండెంట్--9701501070
మెడికల్ ఆఫీసర్--9440550558

శ్రీకాకుళం రైతుబజార్ ధరలు

కూరగాయలు	ధర(కిలో) రూ...
టమోటా	రూ.46
వంకాయలు	రూ.33
బెండకాయలు	రూ.32
పచ్చిమిర్చి	రూ.55-62
బీరకాయలు	రూ.26
కాలీఫ్లవర్	రూ.35
క్యాబేజీ	రూ.16
క్యారెట్	రూ.26
దొండకాయలు	రూ.30
పచ్చిబఠాని	రూ.32
ఉల్లి	రూ.20
బీన్స్	రూ.45
గోరుచిక్కుడు	రూ.34
బంగాళదుంప	రూ.12
అరటికాయ(జత)	రూ.18
చామదుంప	రావడం లేదు
ఎర్రదుంపలు	రూ.25
నూల్‌కోల్ దుంప	రూ.20
బీట్‌రూట్	రూ.29
కీర	రూ.25
ఫ్రెంచ్‌బీన్స్	రూ.40
కాకరకాయలు	రూ.28
అల్లం	రూ.50
గోల్కొండచిక్కుళ్లు	రూ.34-42
స్వీట్‌పొ	రూ.16
వెల్లులి	రూ.55
క్యాప్సికం	రూ.50

'రాజకీయ పరిజ్ఞానం లేని వ్యక్తి జగన్'

మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ

శ్రీకాకుళం సిటీ: కనీస పరిజ్ఞానం లేని ప్రతిపక్ష నేత జగన్ అని మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ మండిపడ్డారు. ఆయనకు రాజకీయ పరిణితి లేదని వ్యాఖ్యానించారు. శనివారం అరసవల్లిలోని ఆయన నివాస గృహంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. చంపుతా...నరుకుతా అంటూ హద్దు మీరే భాష రాజకీయాల స్థాయిని దిగజార్చుతుందని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో ఈ తరహా వ్యాఖ్యలు సరికావన్నారు. ప్రజలు ఎన్నుకున్న ముఖ్యమంత్రి స్థాయిని కించపర్చడమేమన్నారు. అందరూ అవినీతిపరులే అన్నట్టుగా ఆయన మాటలు, ఆయన సొంత పత్రికలో వార్తలు కలుషిత రాజకీయాలకు నిదర్శమన్నారు. 12 కేసుల్లో దోషిగా ఉండి, రాజకీయ సలహాదారు ప్రశాంత్ కిషోర్ ప్రోత్సాహంతో బురదజల్లే కార్యక్రమానికి తెగబడ్డారన్నారు. సమావేశంలో టీడీపీ నగర అధ్యక్షుడు మాదారపు వెంకటేష్, నాయకులు ఎస్వీ రమణమాదిగ, గంగు నాగేశ్వరరావు, సురకాశి వెంకటరావు, కెల్ల కొండలరావు, కరగాన రాము తదితరులు పాల్గొన్నారు.


విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న అప్పలసూర్యనారాయణ

నగరపాలక సంస్థ అధికారుల ఫోన్ నంబర్లు

పీవీ శోభ ఐఏఎస్ - కమిషనర్ - 9849905787
నూకేశ్వరరావు - సహాయ కమిషనర్ -9849908099
డి.భాస్కరరావు- ప్రజారోగ్య అధికారి -9849906972
జి.వెంకటేశ్వరరావు - ఇంజనీర్ -9000902338
దేవకుమార్ - సహాయ సిటీ ప్లానర్ - 9949996081
కిశోర్‌కుమార్- ప్రణాళిక అధికారి - 8897626999
జగన్మోహనరావు-మెప్మా అధికారి - 9701385743
అప్పలస్వామి - పట్టణ సర్వేయర్ -9849906967
డి.గణేష్- శానిటరీ ఇన్‌స్పెక్టర్ - 8919228847
ప్రకాష్- శానిటరీ ఇన్‌స్పెక్టర్ - 9849908966

కిటకిటలాడుతున్న ఆర్టీసీ కాంప్లెక్స్





సెలవుల ఎఫెక్ట్

(డేఅండ్‌నైట్ జంక్షన్)

వరుసగా నాలుగురోజుల సెలవు దినాలు రావడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు స్వస్థలాలకు, సుదూర ప్రాంతాల్లోని బంధువులు, స్నేహితుల ఇళ్లకు బయలుదేరారు. దీంతో శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంగణం కిటకిటలాడింది. రెండో శనివారం, ఆదివారం, కృష్ణాష్టమి, స్వతంత్ర్యదినోత్సవం...ఇలా వరుస సెలవులతో అందరూ ఊరిబాట పట్టారు. శనివారం ఉదయం నుంచే ప్రయాణికులతో ఆర్టీసీ కాంప్లెక్స్ రద్దీగా కనిపించింది.

అటవీ శాఖ నిధుల దుర్వినియోగంపై కలెక్టర్‌కు ఫిర్యాదు

సంతబొమ్మాళి: మండలంలో అటవీ శాఖ ద్వారా మంజూరైన నిధులు దుర్వినియోగంపై కలెక్టర్‌కు మత్స్యకార నాయకుడు సూరాడ ధనరాజ్ ఫిర్యాదు చేశారు. శనివారం ఆయన మండలంలోని మేఘవరం వచ్చిన కలెక్టర్‌కు ఫిర్యాదు అందించారు. తీరప్రాంతం వెంబడి తుపాన్లు వచ్చినప్పుడు గ్రామాల రక్షణ కోసం తాటిచెట్లు, సరుగుడుచెట్లు పెంచేందుకు లక్షలాది రూపాయలు మంజూరయ్యాయన్నారు. అయితే ఆ నిధులు మూలపేట ఫారెస్టర్ శంకరరావు దుర్వినియోగం చేశారని ధనరాజ్ ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనికి స్పందించిన కలెక్టర్ సత్వరమే విచారణ జరుపుతామని హామీ ఇచ్చారని ధనరాజ్ తెలిపారు.

టెక్కలి-తెంబూరు రోడ్డు విస్తరణపై నీలినీడలు

టెక్కలి: రెవెన్యూ డివిజన్ కేంద్రం టెక్కలి నుంచి తెంబూరు రోడ్డు పోలవరం జరిగే రోడ్డు విస్తరణ పనులపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. టెక్కలి-తెంబూరు రోడ్డుకు ఓవైపు రైల్వేట్రాక్ ఉండడంతో రైల్వే ఆస్తుల నుంచి 50 అడుగుల వరకూ రోడ్డు విస్తరణ పనులు జరిపించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. దీంతో రెవెన్యూ అధికారులు హడవుడిగా ఆ ప్రాంతానికి చేరి రోడ్డుకు పక్కగా ఉన్న భవనాలను తొలగించే ప్రక్రియ జరిపించారు. అయితే ఇదే రోడ్డు విస్తరణ పనులకు సంబంధించి టెక్కలి-తెంబూరు రోడ్డు జంక్షన్‌లో ప్రధానమైన భవనాలు, సీతాపురం, పోలవరం ప్రాంతాల్లో రోడ్డు పక్కనున్న భవనాలు తొలగించడంలో రెవెన్యూ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రెవెన్యూ అధికారులు ఈ ప్రాంతానికి పరిశీలనకు వచ్చినప్పుడు పెద్దల ఆస్తులు తొలగించేందుకు ముందుకు రాలేదని తెలిసింది. ఇప్పటికే టెక్కలి-తెంబూరు రోడ్డు విస్తరణ పనులకు సంబంధించి మంత్రి ఈ ప్రాంతంలో రెండుసార్లు పర్యటించి అధికారులకు దిశ నిర్దేశించినా పనులు వేగం అందుకోలేదు. విస్తరణ పనులు జరుగుతాయని చెప్పి ఈ రోడ్డులో ఏర్పడిన గోతులను కూడా పూడ్చకపోవడంతో వాహనచోదకులు టెక్కలి నుంచి పోలవరం వరకు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. టెక్కలి-తెంబూరు రోడ్డులో 50 అడుగులు విస్తరణ పేరిట రోడ్లు పక్కనున్న దుకాణాలను తొలగించారే తప్ప పనులు ప్రారంభించ లేదని దుకాణదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించిన వరకు అవకాశమివ్వండని వేడుకున్నా రెవెన్యూ యంత్రాంగం పట్టించుకోలేదని పలువురు బడ్డీ వ్యాపారులు అంటున్నారు. టెక్కలి ప్రాంతంలో మిగిలిన రోడ్ల విస్తరణ పనులు జరిగినట్లు టెక్కలి-తెంబూరు రోడ్డు విస్తరణ పనులు ఎందుకు సాగడం లేదని మరి కొందరు ప్రశ్నిస్తున్నారు. మొత్తం మీద టెక్కలి-తెంబూరు రోడ్డు విస్తరణ పనులకు నీలినీడలు కమ్ముకున్నాయి.



టెక్కలి-తెంబూరు రోడ్డు జంక్షన్‌లో విస్తరణ పనులకు నోచుకోని ప్రాంతం

పచ్చదనంతోనే మానవాళికి మనుగడ



భగవాన్‌పురం సమీపంలో మొక్కలు నాటుతున్న దృశ్యం

భగవాన్‌పురం(టెక్కలి): పచ్చదనం మానవాళి మనుగడకు ఎంతో దోహదపడుతుందని భగవాన్‌పురం సర్పంచ్ పొన్నాడ తోటారావు అన్నారు. శనివారం వనం-మనం కార్యక్రమంలో భాగంగా టెక్కలి-భగవాన్‌పురం రోడ్డు ప్రాంతంలో పలుచోట్ల మొక్కలు నాటి మాట్లాడారు. ప్రతి ఒక్కరు మొక్కలను నాటి వాతావరణ సమతుల్యాన్ని కాపాడాలని కోరారు. మొక్క నాటి దాన్ని సంరక్షించే బాధ్యత తీసుకున్నప్పుడే వనం-మనంతో ఫలితాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఉభాలు

నందిగాం: మండలంలో వరి ఉభాలు ముమ్మరంగా సాగుతున్నాయి. వంశధార పరీవాహక ప్రాంతంలో నీటి పరవళ్లతో పాటు ఇటీవల తరచూ పడుతున్న వర్షాలకు నీరు చేరడంతో రైతాంగం ఉభాల పనిలో నిమగ్నమయ్యారు. అన్ని ప్రాంతాల్లో ఒకేసారి వ్యవసాయ పనులకు సన్నద్ధమవడంతో కూలీల సమస్య ఉన్నప్పటికీ పనులు మాత్రం ఊపందుకున్నాయి. దిమిలాడ మొదలుకొని సైలాడ, రౌతుపురం వరకు చకచకా వ్యవసాయ పనులు సాగుతున్నాయి. గతంలో సైలాడ, రౌతుపురానికి వంశధార నీటి కోసం ఎదురుచూడాల్సి వచ్చేది. అయితే ఈ ఏడాది సకాలంలో నీరు రావడంతో ఆయా ప్రాంత రైతుల్లో ఉత్సాహం ఉరకలేస్తూ దమ్ములు



వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతు

చేపట్టారు. మైదాన ప్రాంతంలో కూడా వర్షాలతో ఉభాలు చేపడుతున్నారు. గడిచిన మూడేళ్లు వర్షాబావ పరిస్థితులతో వెనుకంజలో ఉన్న ప్రాంతాల్లో కూడా ప్రస్తుతం వ్యవసాయ పనులు చేస్తుండడం విశేషం.

భరత్‌రెడ్డిని అభినందించిన సీఎం



భరత్‌రెడ్డికి నియామక పత్రం అందిస్తున్న సీఎం

సంత బొమ్మాళి: ఇంజినీర్‌గా విశాఖ జోన్‌లో రెండో స్థానం సాధించి ఉద్యోగం పొందిన మండలంలోని మరువాడ గ్రామానికి చెందిన కర్రి భరత్‌రెడ్డిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభినందించారు. ఉద్యోగ పత్రం అందజేసిన చంద్రబాబు గ్రామీణ ప్రాంతంలో పుట్టి విశాఖ జోన్‌లో రెండోస్థానం సాధించడం అభినందనీయమన్నారు. గ్రామీణస్థాయి విద్యార్థులు మంచి ప్రతిభ కనబరుస్తారని, ఇందుకు ఉదాహరణ భరత్‌రెడ్డేనన్నారు. ఉద్యోగంలో మంచి పరిణితి సాధించాలని ఆకాంక్షించారు. భరత్‌రెడ్డి మేఘవరం డిస్టిబ్యూటరీ కమిటీ చైర్మన్ కర్రి రామిరెడ్డి కుమారుడు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమ పాల్గొన్నారు.

‘రంగనాథన్ సేవలు చిరస్మరణీయం’

టెక్కలిటౌన్: గ్రంథాలయోద్యమానికి డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ చేసిన సేవలు చిరస్మరణీయమని స్థానిక శాఖా గ్రంథాలయాధికారి టి.వైకుంఠరావు అన్నారు. రంగనాథన్ 125వ జయంతి సందర్భంగా శనివారం స్థానిక శాఖా గ్రంథాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైకుంఠరావు మాట్లాడుతూ రంగనాథన్ గ్రంథాలయ శాస్త్రపితగా గ్రంథాలయోద్యమ వాస్తుశిల్పిగా గణతకెక్కారని తెలిపారు. గ్రంథాలయశాస్త్రంలో పురోగతికి, గ్రంథాలయ ఉద్యమానికి ఆయన చేసిన సేవలు, రచనలు నాటికీ, నేటికీ ఈ గ్రంథాలయ ప్రపంచంలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో సంతబొమ్మాళి, నందిగాం, వజ్రపుకొత్తూరు, నౌపడ, మందస గ్రంథపాలకులు ఎస్.రామారావు, కె.రామకృష్ణ, జి.బ్రహ్మయ్య, బి.రూపావతి, జె.జవియలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



రంగనాథన్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రమాదం పొంచివున్నా పట్టించుకోరా?

సంతబొమ్మాళి: మండలంలోని డీపీఎన్ రోడ్డులో బోరుభద్ర పెద్దచెరువు వద్ద పడిన గండి ఇంతవరకు పూడ్చకపోవడంతో స్థానికులు ఆవేదన చెందుతున్నారు. ఇటీవల డీపీఎన్ రోడ్డులో రూ.2 కోట్లతో కొత్తతారురోడ్డు నిర్మాణం చేపట్టారు. చెరువు వద్ద గతంలో ఉన్న కల్వర్టు మూసుకుపోవడంతో వరదనీరు రోడ్డుపై ప్రవహించి రోడ్డు కొట్టుకుపోయింది. ఈ సంఘటన జరిగి 20రోజులు కావస్తున్నా ఇంతవరకు గండి పూడ్చేందుకు ఆర్‌అండ్‌బీ అధికారులు చర్యలు తీసుకోలేదు. గండిపక్కన రోడ్డు గోతులు పడడంతో వర్షం నీటితో అవి నిండిపోయాయి. అయితే అక్కడ గోతులు ఉన్న సంగతి ఈ ప్రాంతానికి కొత్తగా వచ్చిన వారికి తెలియడం లేదు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని వాహనచోదకులు భయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ గండిని పూడ్చి ప్రమాదాలను నివారించాలని వాహనచోదకులు విజ్ఞప్తి చేస్తున్నారు.



డీపీఎన్ రోడ్డులో పడిన గండి

తహసీల్దార్ కార్యాలయానికీ తాగునీటి సమస్య



కోటబొమ్మాళి తహసీల్దార్ కార్యాలయంలో బురదనీరు వస్తున్న హ్యాండ్‌బోరు



కోటబొమ్మాళి తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో పనిచేయని పంచాయతీ ట్యాప్

కోటబొమ్మాళి: మండల కేంద్రం కోటబొమ్మాళిలోని తహసీల్దార్ కార్యాలయానికి తాగునీటి సమస్య తప్పడం లేదు. గతంలో ఇక్కడ ఏర్పాటుచేసిన హ్యాండ్‌బోరు నుంచి బురదనీరు వస్తుండడంతో వినియోగయోగ్యంగా లేదని ఎన్నిసార్లు ఫిర్యాదుచేసినా సంబంధిత అధికారులు పట్టించుకోలేదు. అలాగే పంచాయతీ నుంచి ఏర్పాటుచేసిన ట్యాప్ కూడా పనిచేయకపోవడంతో బయట నుంచి తాగునీరు కార్యాలయానికి తెచ్చుకోవాల్సి వస్తోంది. సాక్షాత్తు తహసీల్దార్ కార్యాలయంలో పరిస్థితి ఇలా ఉంటే ఇక మండలంలో తాగునీటి పరిస్థితి ఏమిటని కార్యాలయానికి వచ్చిన పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బోరు, పంచాయతీ ట్యాప్‌కు మరమ్మతులు చేయించాలని కార్యాలయ సిబ్బంది కోరుతున్నారు.

ఊరించి... ఉసూరుమనిపించి

సంతబొమ్మాళి: మండలంలోని రైతులను శనివారం మధ్యాహ్నం వరుణుడు ఊరించి ఉసూరుమనిపించాడు. ఉదయపురం ప్రాంతానికి అటు వంశధార నీరు సకాలంలో రాకపోవడం, అటు వరుణుడు కరుణించకపోవడంతో వరినాట్లు ఎండిపోయే పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమవడంతో వర్షం పడుతుందన్న గంపెడు ఆశతో ఉన్న ఈ ప్రాంత రైతులకు నిరాశే మిగిలింది. తేలికపాటి జల్లులు కురిసి ఆగిపోవడంతో రైతులు డీలాపడ్డారు.

టెక్కలిలో సినిమాలు

సుదర్శన్	: నేనే రాజు నేనే మంత్రి
భవాని	: జయ జానకి నాయక

కోటబొమ్మాళిలో..

శివకృష్ణ	: లై
అనుపమ	: నేనే రాజు నేనే మంత్రి

అరుణ్‌కుమార్‌కు పీహెచ్‌డీ



అరుణ్‌కుమార్

రాజాంఅర్బన్: జీఎంఆర్ ఐటీ పీడీ బీహెచ్ అరుణ్ కుమార్‌కు డాక్టరేట్ వచ్చింది. 'ఇంజినీరింగ్ విద్యార్థుల్లో స్థూలకాయం-శారీరక, మానసిక ఆరోగ్యం' అనే అంశంపై ఆయన పీహెచ్‌డీ చేశారు. డైరెక్టరేట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ జేఎన్‌టీయూహెచ్‌కు చెందిన ఎన్ఎస్ దిలీప్ ఆధ్వర్యంలో అరుణ్‌కుమార్ పీహెచ్‌డీ చేశారు. అరుణ్‌కుమార్ పీహెచ్‌డీలో సాధించడంపై అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

సక్రమంగా మందులు వాడితే క్షయ తగ్గుముఖం



ఎంసీహెచ్ నాయుడు, సూపరింటెండెంట్,

రాజాం అర్బన్: క్షయ వ్యాధిగ్రస్థులు వైద్యాధికారి సూచనల మేరకు మూడు నెలల పాటు సక్రమంగా మందులు వాడితే వ్యాధి తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని సామాజిక ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎం.చంద్రశేఖరనాయుడు అన్నారు. ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ పలు అంశాలు వివరించారు.

ప్రశ్న: మీ పరిధిలో ఎన్ని మండలాల నుంచి క్షయవ్యాధిగ్రస్థులొస్తుంటారు?

జవాబు: సీహెచ్‌సీ పరిధిలో రాజాం, వంగర, సంతకవిటి, రేగిడి మండలాలతో పాటు జి.సిగడాం, పొందూరు, విజయనగరం జిల్లా తెర్లాం, బలిజిపేట మండలాల నుంచి క్షయ వ్యాధిగ్రస్థులు చికిత్స నిమిత్తం వస్తుంటారు.

ప్ర: ఓపీ, ఐపీ ఎంతమంది వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారు?

జ: ఓపీ సుమారు 400 నుంచి 450 వరకు వస్తుంటారు. ఇన్‌పేషెంట్లు కూడా వందకి పైగా ఉంటారు.

ప్ర: క్షయవ్యాధికి ప్రత్యేకంగా వైద్య పరీక్షలు చేసే అవకాశం ఉందా?

జ: క్షయవ్యాధికి సంబంధించి ప్రత్యేకంగా తనిఖీలు చేయడం జరుగుతుంది.

ప్ర: ప్రతినెలా ఎంతమంది రోగులకు తనిఖీలు నిర్వహిస్తున్నారు?

జ: 70మంది రోగులకు తనిఖీలు నిర్వహించాల్సి ఉండగా సుమారు వంద మంది వరకు వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారు.

ప్ర: ఎంతమంది క్షయ రోగులను గుర్తిస్తున్నారు?

జ: నెలకు 10 నుంచి 13 వరకు క్షయ రోగులను గుర్తించడం జరుగుతోంది.

ప్ర: రోగనిర్ధారణ తరువాత తీసుకుంటున్న చర్యలేమిటి ?

జ: రోగ నిర్ధారణ తరువాత వారిఇంటికి ఏఎన్‌ఎంల ద్వారా మందులను పంపి సక్రమంగా వాడేలా చూస్తున్నాం.

గ్యాస్ సమాచారం

లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఉన్న వినియోగదారులు ఈనెల 12 వరకు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి సోమవారం గ్యాస్ సరఫరా చేస్తామని నిర్వాహకుడు సాయి ప్రశాంత్‌కుమార్ తెలిపారు. ఏవైనా గ్యాస్ సమస్యలుంటే 08941- 251016, 251160, 94905 96519 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

సినిమాలు

రాజాం

అప్సర (ఎ.సి)- ఫిదా

సీతారామా (ఎ.సి)- లై

సీతారామా (మినీ)- నేనేరాజు..నేనేమంత్రి

మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేయండి

● రాజాం ఏఎంసీ ప్రమాణ స్వీకారోత్సవంలో మంత్రి 'కళా'





మాట్లాడుతున్న మంత్రి కళావెంకటరావు, మంత్రిని సత్కరిస్తున్న చైర్మన్ తదితరులు

రాజాంరూరల్: రాజాం వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధితో పాటు రైతులకు సేవలందించాలని రాష్ట్ర ఇంధన శాఖమంత్రి కిమిడి కళావెంకటరావు నూతన పాలకవర్గానికి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నియమించిన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. గతంలో చైర్మన్‌గా వ్యవహరించిన దివంగత హరిబాబు మార్కెట్ కమిటీ అభివృద్ధికి ఎంతగానో కృషిచేశారని, ఆయనను ఆదర్శంగా తీసు కొని పనిచేయాలన్నారు. మూడేళ్ల పాలనలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా రైతుల ముంగిటకే విత్తనాలు, ఎరువులు అందించేందుకు తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో విత్తనాలు, ఎరువుల కోసం రైతులు పడిగాపులు కాసేవారని ప్రస్తుతం అటువంటి పరిస్థితులు లేవన్నారు. తోటపల్లి కుడి కాలువ పనులు కొన్నేళ్లుగా చేపట్టకపోవడంతో వంగర మండలంలోని పంట పొలాలకు సాగునీరు అందక పంటలు నాశనమవుతున్నాయని పలువురు రైతులు, నాయకులు ఆయన దృష్టికి తీసుకురాగా తోటపల్లి కాలువ ఆధునికీకరణ పనులకు నిధులు మంజూరుకు తనవంతు కృషిచేస్తానన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి రోజుకు 16 గంటలు పనిచేస్తున్నారని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నారని చెప్పారు. రాజాం పట్టణాన్ని రాజమహేంద్రవరంలా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత 24 గంటలు విద్యుత్ సరఫరా అందించి దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని, దేశంలో 57 అవార్డుల్లో 37 మన రాష్ట్రానికి దక్కడం ముఖ్యమంత్రి పనితీరుకు నిదర్శనమన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు గ్రామాల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కావలి ప్రతిభాభారతి మాట్లాడుతూ.. రాష్ట్ర మంత్రి కళావెంకటరావు కృషితోనే మార్కెట్ కమిటీ నియామకం జరిగిందన్నారు. రైతులకు సేవలు అందించడంలో కమిటీ సభ్యులు పాటుపడాలన్నారు.

కార్యక్రమంలో మంత్రి కుమారుడు కిమిడి రామ్‌మల్లిక్‌నాయుడు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్‌పర్సన్ కావలి గ్రీష్మాప్రసాద్, ఎంపీపీ జడ్డు ఉషారాణి, రేగిడి వైస్ ఎంపీపీ కిమిడి రామకృష్ణంనాయుడు, జడ్పీటీసీ సభ్యులు బొత్స వాసుదేవరావునాయుడు, మంతిన ఉషారాణి, సుప్రీంకోర్టు న్యాయవాది ఎలకల రాజగోపాలనాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు బి.త్రినాథరావు, నాయకులు గార గున్నంనాయుడు, చిగురకోట రంగారావు, లావేటి సత్యం, వంగా వెంకటరావు, శాసపు రాజేష్, టంకాల కన్నంనాయుడు, తెర్లి నర్సింహులు, మార్కెట్ కమిటీ కార్యదర్శి వైసీహెచ్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సేవలందిస్తా...



తొలి సంతకం చేస్తున్న ఏఎంసీ చైర్మన్ 'పైల'

కమిటీ చైర్మన్‌గా పైల వెంకటరమణ ప్రమాణ స్వీకారం చేశారు. మార్కెట్ కమిటీ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని, మార్కెట్ కమిటీపై పూర్తిగా అవగాహన పొంది రైతులకు ఏ విధమైన సేవలు అందించాలో ప్రణాళికాబద్ధంగా పాటుపడతామన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షుడు, 14 మంది డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ 'పైల' బావమరిది సాదెం శ్రీరామ్మూర్తి, అల్లుడు, కుమార్తెలు కళా వెంకటరావును గజమాలతో సత్కరించారు.

సంతకవిటిలో భారీ వర్షం





సంతకవిటి: గాలివానకు ఊగుతున్న చెట్లు (ఇన్‌సెట్‌లో) కురుస్తున్న వర్షం

సంతకవిటి: సాగునీటి కాలువల్లో నీరు లేక అడపాదడపా ఉబాలు చేసి నీటికోసం చూస్తున్న రైతులకు ఎట్టకేలకు వరుణుడు కరుణించాడు. శనివారం మధ్యాహ్నం భారీ వర్షం కురవడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నాగావళి నదిలో నీరు లేక నారాయణపురం కుడి, ఎడమ కాలువల్లో నీరులేక, మడ్డువలస రిజర్వాయర్‌లో డెడ్ స్టోరేజీకి నీరు చేరడం, సాయన్న చానెల్ ఎండిపోవడంతో ఆయా కాలువల పరిధిలోని ఆయకట్టు రైతులు ఉబాలు వేసుకున్నా, అవి ఎండిపోతుండడం, మ రికొన్ని చోట్ల వరినాట్లు పడకపోవడంతో ఈ ఏడాది ఖరీ ఫ్ పంటపై ఆశలు వదులుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో రైతులు రైతులు ఆందోళన చెందుతున్న తరుణంలో కురిసిన భారీ వర్షం రైతులకు కొంత ఊరటనిచ్చింది. మరో రెండు, మూడు వర్షాలు ఇలాంటివి కురిస్తే పంటలకు కొంత ఉపయోగంగా ఉంటుందని వారు అభిప్రాయపడుతున్నారు. చెరకు, మొక్కజొన్న, వేరుశనగ, పత్తి తదితర పంటలకు పదును ప్రకారం నీరు లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో ఈ వర్షం కొంత ఊరటనిచ్చింది.

గ్రంథాలయాలతో బహుళ ప్రయోజనాలు



రంగనాథన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సిబ్బంది

వంగర: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, వీటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా బహుళ ప్రయోజనాలు పొందవచ్చని ప్రిన్సిపాల్ జి.వెంకటరావు అన్నారు. శనివారం మడ్డువలస సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో గ్రంథాలయ పితామహుడు ఎస్ఆర్ రంగనాథన్ జయంతి సందర్భంగా గ్రంథ పాలకుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రంగనాథన్ గ్రంథాలయాల అభివృద్ధికి ఎనలేని సేవలు చేశారన్నారు. గ్రంథాలయాల ఆవశ్యకతను విద్యార్థులు గుర్తించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జంగిల్ క్లియరెన్స్ చేసిన బస్సుల సిబ్బంది



పిచ్చిమొక్కలు తొలగిస్తున్న దృశ్యం

చిత్తారిపురం(సంతకవిటి): ప్రధాన రహదారికి ఇరువైపులా జంగిల్ క్లియెరెన్స్ చేయాల్సిన బాధ్యత సంబంధిత ఆర్అండ్‌బీ అధికారులపై ఉన్నప్పటికీ వారు పట్టించుకోక పోవడంతో ప్రైవేటు పాఠశాలల బస్సుల సిబ్బంది స్వచ్ఛంగా పిచ్చి మొక్కలను తొలగిస్తున్నారు. జంగిల్ వల్ల ఎదురెదురుగా వచ్చే వాహనాలు దగ్గరగా వచ్చే వరకూ కనిపించక పోవడంతో తరచూ ఇబ్బందులు తలెత్తుతున్నందున ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా పిచ్చి మొక్కలను తొలగిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ప్రైవేటు బస్సు డ్రైవర్ వావిలపల్లి బాలకృష్ణ, ఉపేంద్ర సెలవు రోజున సంతకవిటి-చిత్తారిపురం రహదారికి ఇరువైపులా, మలుపులు ఉన్నచోట జంగిల్ క్లియరెన్సు చేస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తు న్నారు. వీరిని పలువురు అభినం దిస్తున్నారు.

175వ రోజుకు చేరుకున్న దీక్షలు

వాల్తేరు(సంతకవిటి): వాల్తేరు-ఇసుకల పేట గ్రామాల మధ్య నాగావళి నదిపై వంతెన నిర్మించాలని కోరుతూ వంతెన పోరాట సాధన కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు 175 రోజులుగా కొనసాగుతున్నాయి..

శనివారం చేపట్టిన దీక్షలో వి.వైకుంఠరావు, జి.శివ, జి.సరస్వతి, కె.సన్యాసప్పుడు, కావలికి చెందిన తమ్మినేని త్రినాథరావు, జి.నారాయణరావు స్వామి, డి. వేణు, రామారావు, సూరపునాయుడు తదితరులు పాల్గొన్నారు.

మక్కా యాత్రికులకు సన్మానం

పాత శ్రీకాకుళం: నగరం నుంచి మక్కా యాత్రకు వెళ్తున్న పది మందిని శనివారం స్థానిక జామియా మసీదులో సన్మానించారు. ఉమ్మేని ముస్లిం సంక్షేమ సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మక్కాయాత్ర దిగ్విజయంగా ముగియాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భాగంగా షేక్ మహ్మద్ రజియాసుల్తాన్, మహ్మద్ రజాక్, మలాషాదిక్, బేగం, మహ్మద్ హిరా తదితరులను సన్మానించారు. కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు ఎంఏ రఫీ, మహబుల్లాఖాన్, షాన్, బేగ్ తదితరులు పాల్గొన్నారు.



జేసీ చక్రధరబాబును సన్మానిస్తున్న డీటీలు

జేసీ చక్రధరబాబుకు ఆత్మీయ సత్కారం

కలెక్టరేట్: ఇటీవల అంతర్జాతీయస్థాయి అవార్డు అందుకున్న జాయింట్ కలెక్టర్ కేవీఎన్ చక్రధరబాబుకు శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఘనసన్మానం నిర్వహించారు. ఎల్ఈడీ బల్బులు విధానాన్ని ప్రవేశపెట్టి మంచి ఫలితాలు సాధించిన సందర్భంగా కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి చేతుల మీదుగా జేసీ అవార్డు అందుకున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా రెవెన్యూ డిప్యూటీ తహశీల్దార్ల ఆధ్వర్యంలో జేసీని సన్మానించారు. సిటిజన్ ఫోరం, రోటరీక్లబ్, జన్మభూమి కమిటీ ఫౌండేషన్ ప్రతినిధులు జేసీని అభినందించారు. కార్యక్రమంలో డీటీలు వెంకటరావు, రాజు, నారాయణరావు, సంఘాల ప్రతినిధులు బరాటం కామేశ్వరరావు, ఎన్.మోహనరావు, జోగినాయుడు తదితరులు పాల్గొన్నారు.



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

రేపు శ్రీకృష్ణాష్టమి వేడుకలు

విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో...

పాతశ్రీకాకుళం: సనాతన సాంప్రదాయం ఉట్టిపడేలా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 14న కృష్ణాష్టమి మహోత్సవాలు నిర్వహిస్తున్నట్టు వీహెచ్‌పీ అధ్యక్షుడు జి.శివప్రసాద్ తెలిపారు. నగరంలోని ఎల్‌బీఎస్ కాలనీలో ఇస్కాన్ మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా శ్రీకాకుళంలో వేడుకలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఉత్తరాంధ్ర జిల్లాలనుంచి 30 మందికిపైగా స్వామిజీలు, పీఠాధిపతులు హాజరుకానున్నారని చెప్పారు. ముఖ్య వక్తలుగా యోగేశానంద మహరాజ్, రాధామాధవ్ పీఠాధిపతి మహంత్ మదనగోపాల్ హాజరుకానున్నారని...వారు ఆధ్యాత్మిక ప్రవచనాలు చేస్తారని పేర్కొన్నారు. సంకీర్తనలు నిర్వహిస్తామని చెప్పారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటలనుంచి 6 గంటలవరకు శోభాయాత్ర నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ కె.అమ్మన్నాయుడు, డాక్టర్ మండల మోహనరావు, శ్రీనివాస్, కోటేశ్వరరావు, భాస్కరబట్ల గౌరీశంకరశాస్త్రి, రొక్కం సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వేడుకలకు సంబంధించి బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

ప్రసీదకు బాలరత్న అవార్డ్

పాత శ్రీకాకుళం: శ్రీఅభినయ నృత్యనికేతన్ నృత్యదర్శకురాలు డాక్టర్ నీరజాసుబ్రహ్మణ్యం శిష్యురాలు ప్రసీదకు బాలరత్న అవార్డు లభించింది. జాతీయస్థాయిలో శాస్త్రీయ, జానపద నృత్యాల్లో నైపుణ్యత ప్రదర్శించినందుకుగాను పురస్కారం వరించింది. తిరుపతిలో రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ ప్రిన్సిపాల్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ప్రసీదను నగర ప్రముఖులు అభినందనలు తెలిపారు.



ప్రసీదకు ప్రశంసాపత్రం అందిస్తున్న నిర్వాహకులు



నగరంలో భారీ వర్షం

(శ్రీకాకుళం సిటీ)

నిండు వర్షాకాలంలో మండు వేసవి పరిస్థితులు అనుభవిస్తున్న శ్రీకాకుళం నగర ప్రజలకు వరుణుడు కరుణించాడు. శనివారం నగరంలో భారీ వర్షం కురిసింది. దాదాపు గంటన్నర పాటు కురిసిన ఈ వర్షానికి నగరమంతా తడిసి ముద్దయింది. వీధులన్నీ జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాలతో పాటు వివిధ వీధుల్లో కూడా వర్షపు నీరు చేరింది. ఎప్పటి మాదిరిగానే ఆర్టీసీ కాంప్లెక్స్ జలమయమైంది. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయితే అధిక ఉష్ణోగ్రత, తీవ్రమైన ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్న నగర ప్రజలకు మంచి ఉపశమనాన్నిచ్చింది.





శ్రీకాకుళం నగరంలో కురుస్తున్న వర్షం

కేంద్ర గ్రంథాలయంలో రంగనాథన్ జయంతి

శ్రీకాకుళం సిటీ: శ్రీకాకుళం కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్ 126వ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఆ సందర్భంగా విశాఖ జిల్లా చోడవరం గ్రేడ్-1 గ్రంథాలయాధికారి దురి గోపాలరావు రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రంగనాథన్ జయంతిని జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డిప్యూటీ లైబ్రేరియన్ ఎస్వీ రమణమూర్తి, గ్రంథాలయాధికారులు పి.ఉగ్రసేను, ఎం.చంద్రశేఖర్, కేంద్ర గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.



రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం



విజేతలకు బహుమతులు అందిస్తున్న అధ్యాపకులు

ఆదిత్య డిగ్రీ కాలేజీలో...

శ్రీకాకుళంలోని కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాలలో శనివారం జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవం, ప్రపంచ యువజన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వపోటీలు నిర్వహించారు.విజేతలకు బహుమతులు అందజేశారు. బరాటం గోవిందరావు మాట్లాడుతూ గ్రంథాలయాల పాత్ర, ఆవశ్యకత వివరించారు. కార్యక్రమంలో ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ శేషారెడ్డి, డైరెక్టర్ చక్రవర్తి, ప్రిన్సిపాల్ ఎ.చంద్రశేఖర్, గ్రంథాలయాధికారి కమల్‌కుమార్, ఇంగ్లిష్ అధ్యాపకులు నాగభూషణరావు పాల్గొన్నారు.

సామాజికాంశాలపై అవగాహన అవసరం

ప్రొఫెసర్ శివనాగేశ్వరరావు

పాతశ్రీకాకుళం: యువతకు సామాజిక అంశాలపై అవగాహన అవసరమని అంబేద్కర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శివనాగేశ్వరరావు అన్నారు. నగరంలోని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయంలో లైఫ్‌స్కిల్స్ ఎడ్యుకేషన్ క్యాంపు కార్యక్రమంలో భాగంగా శనివారం శివనాగేశ్వరరావు ప్రసంగించారు. యువత నైతిక విలువలు కలిగి ఉండాలని.... వారి సంభాషణ కూడా ఆరోగ్యకరంగా ఉండాలన్నారు. మధ్యాహ్నం ప్రవర్తనా తీరుపై శ్రీనివాస్ మాట్లాడుతూ పలు అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా జి.త్రినాధరావు టీమ్‌వర్క్, సహచరుల సహకారంతో విజయం ఎలా సాధించవచ్చో వివరించారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారిలు జ్యోతి, సాయిలక్ష్మి, యువత అధికసంఖ్యలో పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

పాత శ్రీకాకుళం: నగరంలోని వేంకటేశ్వర ఆలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఏడు గంటలకే ఆలయాల్లో భక్తులు బారులుదీరి ఉండడం కనిపించింది. కుంకుమాభిషేకాలు, సహస్రనామ పూజలు చేపట్టారు. నాగావళి నది ఒడ్డున ఉన్న కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో కుంకుమపూజలు, మహిళామండలిచే లలిత సహస్రనామపూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలను అందించారు. భక్తులకు ఇబ్బంది కలుగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. దూరివారి కోవెల వేంకటేశ్వరస్వామి ఆలయంలో, పీఎన్ కాలనీలోఉన్న నారాయణతిరుమల ఆలయంలో, శివబాలాజీ ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. నగరం నలుమూలల నుంచి భక్తులు హాజరయ్యారు.



సామూహిక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

వధూవరులకు శేషవస్త్రం, శతమానం బహూకరణ

దోమాం(ఎచ్చెర్ల): మండలం దోమాం పంచాయతీ కుంచాలకురమయ్యపేటలోని 1001 శ్రీచక్రపురం నుంచి శ్రీకాకుళం నగరంలో వివాహం జరుగుతున్న 4 జంటలకు అమ్మవారి శేషవస్త్రం, బంగారు శతమానాన్ని శుక్రవారం బహూకరించారు. రామకల్యాణం అక్షింతలు, కుంకుమ తదితర వాటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో గోవింద్ శ్రీనివాస రామన్, నారాయణరావు, తేజోమూర్తుల రమేష్, వరప్రసాద్‌లు పాల్గొన్నారు.



రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

ఘనంగా గ్రంథాలయాధికారుల దినోత్సవం

ధర్మవరం(ఎచ్చెర్ల): ఎస్ఆర్ రంగనాధన్ 126వ జయంతి సందర్భంగా మండలం ధర్మవరం శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారుల దినోత్సవాన్ని ఘనంగా శనివారం నిర్వహించారు. తొలుత గ్రంథాలయాధికారి మలిపెద్ది చంద్రశేఖర్ రంగనాధన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పుస్తకం ప్రియనేస్తమని, పుస్తకాలు చదవడం వల్ల విజ్ఞానం పెంపొందించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకుడు పీవీ రమణ, ముద్దాడ సురేష్, రుప్ప కృష్ణారావు, మలిపెద్ది కిరణ్‌కుమార్, బగ్గు జగదీష్, కుప్పిలి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

'మొక్కలతోనే ప్రకృతి సమతుల్యం'


మొక్కలు నాటుతున్న దృశ్యం

రణస్థలం : మొక్కలను పెంచి ప్రకృతి సమతుల్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఏపీవో సత్యవతి అన్నారు. వనం-మనం కార్యక్రమంలో భాగంగా మండలం తిరుపతిపాలెం, అర్జునవలస, వల్లభరావుపేట తదితర గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమం శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాణాధారానికి మొక్కలు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్పలనాయుడు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు పాల్గన్నారు.

నేటి నుంచి రాష్ట్రస్థాయి కరాటే పోటీలు

రణస్థలం : స్థానిక శాంతినికేతన్ పాఠశాలలో ఈ నెల 13 నుంచి 5వ కెన్యూ ర్యు రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించనున్నారు. కరాటే మాస్టర్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఈపోటీలు జరగనున్నాయి. దీనికి సంబంధించిన గోడపత్రికను సామాజిక వేత్త నడుకుదిటి ఈశ్వరరావు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పటు మార్చల్ ఆర్ట్స్‌పై దృష్టిపెట్టాలన్నారు. ముఖ్యంగా మహిళల ఆత్మరక్షణకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువత పాల్గొన్నారు.

అదుపుతప్పి ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కంటైనర్

ఎచ్చెర్ల: మండలం నవభారత్ జంక్షన్ జాతీయ రహదారిపై శనివారం ఉదయం కంటైనర్ అదుపుతప్పి ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. వివరాల్లోకి వెళితే.. విశాఖపట్నం నుంచి కోల్‌కత్తా వెళ్తున్న ఈ వాహనం నవభారత్ జంక్షన్ వద్ద యూ టర్న్ తీసుకుంటున్న సమయంలో శ్రీకాకుళం వైపు నుంచి ద్విచక్ర వాహనంపై వస్తున్న ఓ వ్యక్తిని ఢీకొనడంతో ఆయన గాయాలపాలయ్యాడు. కంటైనర్ రోడ్డుకు అడ్డంగా ఉండిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎచ్చెర్ల పోలీసులు, ఎన్‌హెచ్ విభాగం సిబ్బంది ట్రాఫిక్‌ను నియంత్రించారు.


జాతీయ రహదారికి అడ్డంగా ఉన్న కంటైనర్

జెట్టీల్లేక.. వేట సాగక..

- మత్స్యకారుల అవస్థలు
- పెరుగుతున్న వలసలు
- పట్టించుకోని పాలకులు


చేపల వేట ముగించుకొని వస్తున్న దృశ్యం (ఫైల్)

ఎచ్చెర్ల: మండలంలో సువిశాల తీర ప్రాంతం ఉంది. ఈ గ్రామాల మత్స్యకారుల్లో ఎక్కువ మంది కడలినే నమ్ముకొని పొట్టపోసుకుంటున్నారు. వీరికి ప్రధాన జీవనాధారం చేపల వేట. సంద్రమే నేస్తంగా.. అలలే ఆస్థిగా బుతకుపోరును సాగిస్తున్నారు. ఒకవైపు ప్రకృతి అనుకూలించక.. మరోవైపు జెట్టీలు లేకపోవడంతో చేపల వేట కష్టమవుతోందని, వలసలు పెరుగుతున్నాయని మత్స్యకారులు వాపోతున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రాష్ట్ర ఓడవరేవుల శాఖ మంత్రి మోపిదేవి వెంకటరమణ ఎచ్చెర్ల మండలం డి.మత్స్యలేశం పంచాయతీ రాళ్లపేటను సందర్శించి జెట్టీ నిర్మాణానికి చర్యలు చేపడతామని ప్రకటించారు. ఇప్పటికీ హామీగానే మిగిలిపోయింది. ప్రభుత్వాలు మారుతున్నా.. ప్రజాప్రతినిధులు మారుతున్నా.. మత్స్యకారుల సమస్యలు మాత్రం నెరవేరడంలేదు.

శాశ్వత పరిష్కారం చూపండి..

ఏటా మత్స్యకారులకు వలలు, ఇంజన్లు రాయితీపై అందజేస్తున్నప్పటికీ.. శాశ్వత ప్రయోజనం కలిగించే జెట్టీల నిర్మాణంపై పాలకులు దృష్టిసారించకపోవడంతో మత్స్యకారులకు వలసలు తప్పడం లేదు. జిల్లాలో మూడ, నాలుగు చోట్ల జెట్టీల నిర్మాణం చేపడితే చేపలవేట తేలికవడంతో పాటు అలల తాకిడి నుంచి రక్షించుకోగలుగుతారు.


జెట్టీ నిర్మాణానికి ప్రతిపాదించిన రాళ్లపేట సముద్ర తీరం

సక్రమంగా చేపల వేట సాగక.. అలాని వలసలు వెళ్లలేక కడుపునింపుకొనేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నామని వారు వాపోతున్నారు. ఈ విషయమై ప్రజాప్రతినిధుల వద్ద పలుధపాలు ప్రస్తావించినప్పటికీ ఫలితం లేకపోయిందన్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి జెట్టీల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని మత్స్యకారులు కోరుతున్నారు.

జెట్టీలతో ప్రయోజనం...

తీరంలో జెట్టీలు నిర్మిస్తే చేపల వేట మరింత తేలిక అవుతుందని మత్స్యకారులు చెబుతున్నారు. సముద్రం ఒడ్డు నుంచి సుమారు 50 మీటర్ల దూరం వరకు అలల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఆ తర్వాత చేపల వేట సాగించేందుకు వీలుగా ఉంటుంది. అందువల్ల సముద్రం ఒడ్డున జెట్టీలు నిర్మాణం చేపడితే అలలు తాకిడి నుంచి రక్షణ ఉంటుందని మత్స్యకారులు అంటున్నారు.

గుజరాత్‌లో.. 30కిలోమీటర్లకొకటి..

గుజరాత్ రాష్ట్రంలో సమ్రుద తీరంలో ప్రతి 30కిలో మీటర్లకు జెట్టీని ఏర్పాటు చేశారు. దీంతో చేపల వేట సాగించడం సులువుగా ఉంటుందని వారు చెబుతున్నారు. అందు వల్లే జిల్లా నుంచి ఎక్కువ మంది మత్స్యకారులు గుజరాత్ వలస వెళ్తుంటారని వారు అంటున్నారు. జిల్లాలోని సముద్రతీరం వెంబడి కనీసం 50 కిలోమీటర్లకు ఒక్కటైనా నిర్మిస్తే వలసలు నివారించవచ్చని సంఘ నేతలు అంటున్నారు.

వలసలు నివారించాలి..



ఈ ప్రాంతంలో జెట్టీలు లేకపోవడంతో వేట కష్టమవుతోంది. దీంతో ఎక్కువ మంది మత్స్యకారులు గుజరాత్ రాష్ట్రానికి ఏటా వలసలు వెళ్తున్నారు. జిల్లాలో రెండు, మూడు చోట్ల జెట్టీలు నిర్మించి వలసల నివారణకు చర్యలు చేపట్టేందుకు పాలకులు, అధికారులు కృషి చేయాలి.

- మూగి రామారావు, జిల్లా అధ్యక్షుడు, సముద్ర తీర మత్స్యకార కార్మిక సంఘం


జాతీయరహదారి పైనుంచి ప్రవహిస్తున్న వర్షపు నీరు..



చెరువును తలపిస్తున్న దృశ్యం

రోడ్డెక్కిన వర్షపునీరు

- పూడికలతో నిండిన కాలువలు
- వాహన చోదకుల అవస్థలు
- పట్టించుకోని ఎన్‌హెచ్ సిబ్బంది

రణస్థలం : పై చిత్రాలు ఒక్కసారి చూడండి... చెరువును తలపిస్తున్నాయి కదూ.. ఈ దృశ్యాలు ఏ మారుమూల గ్రామాల్లోని రహదారులు అనుకొనేరు.. కాదు.. కాదు.. మండల కేంద్రంలోని నేషనల్ హైవే రోడ్డు దుస్థితి ఇది.. వేల కోట్లు ఖర్చు చేసి నిర్మిస్తున్న ఈ రహదారులు చినుకుపడితే చాలు ముడుకుల లోతు నీరు చేరిపోయి అధ్వాన్నంగా మారుతున్నాయి. ప్రజలకు నరకం చూపిస్తున్నాయి. ముఖ్యంగా జాతీయ రహదారికి ఇరువైపు ఉన్న కాలువల పూడికలతో నిండిపోయాయి. దీంతో వర్షం నీరు వెళ్లే మార్గం లేకపోవడంతో ఎక్కడికక్కడే నిలిచిపోతోంది. రోడ్లు కోతకు గురవుతున్నాయి. అలాగే కొంత మంది వ్యాపా రస్తులు కాలువలపైనే షాపులు ఏర్పాటుచేసుకొని దర్జాగా వ్యాపారాలు సాగిస్తున్నారు. దీంతో కాలువల్లో పూడికలు తొలగించలేనిపరిస్థితి నెలకొం ది. ఇటీవల కాలువ పక్కనుంచి కేబుల్ లైన్ కోసం గోతులు తీశారు. వీటిని సరిగ్గా పూడ్చకపోవడంతో ద్విచక్రవాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇంత జరుగుతున్నా ఎన్‌హెచ్ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారే తప్ప చర్యలు మాత్రం తీసుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. శనివారం మధ్యాహ్నం పడిన వర్షానికి రోడ్డుపై నీరు నిలిచిపోవడంతో ప్రజలు అవస్థలు పడ్డారు.

చిన కొంగరాంలో పారిశుధ్య పనులు

కొంగరాం(ఎచ్చెర్ల): మండలం కొంగరాం పంచాయతీ చిన కొంగరాం గ్రామంలో సర్పంచ్ నక్క లక్ష్మణరావు ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు శనివారం చేపట్టారు. గ్రామంలో పేరుకుపోయిన వ్యర్థాలను, కాలువల్లోని పూడికలను తొలగించారు. వాటిని గ్రామ శివారులోని డంపింగ్‌యార్డ్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షా కాలంలో అంటురోగాలు ప్రబలకుండా ఉండేందుకు వారానికొకసారి పారిశుధ్య పనులు చేపడతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె.రజని, ఉంగటి రామకృష్ణ, నక్క సూరిబాబు, కొయ్యాన రాజారావు పాల్గొన్నారు.

ఫరీద్‌పేట ఎంపీటీసీకి మంత్రి పరామర్శ

ఫరీద్ పేట(ఎచ్చెర్ల): మండలంలోని ఫరీద్‌పేట ఎంపీటీసీ సభ్యుడు కొత్తకోట అమ్మినాయుడుపై ఇటీవల హత్యాయత్నం జరిగిన విషయం విధితమే. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి కిమిడి కళావెంకటరావు ఆయన్ను శనివారం రాత్రి పరామర్శించారు. ఆయనతో పాటు జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి, ఎంపీపీ బీవీ రమణారెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు బెందు మల్లేశ్వరరావు తదితర నేతలు ఉన్నారు.

నంద్యాలలో ఎల్.ఎన్.పేట నేతల ప్రచారం

ఎల్.ఎన్.పేట: కర్నూలు జిల్లాలోని నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గానికి జరుగుతున్న ఉప ఎన్నికల్లో అధికార తెలుగుదేశ పార్టీ అభ్యర్థి తరపున లక్ష్మీనర్సుపేట నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేస్తున్నారు. ఈ విషయాన్ని ఆ పార్టీ ఎల్.ఎన్.పేట మండల శాఖ అధ్యక్షుడు కిశోర్‌బాబు తెలిపారు. నంద్యాలలో టీడీపీ అభ్యర్థి విజయం తథ్యమని చెప్పారు. ఇది తెలిసే విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయన్నారు. ప్రచారంలో స్థానిక నాయకులు పి.వెంకటరమణ, పి.చిరంజీవి పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

దోమల నుంచి రక్షణ కల్పించరూ...

పెద్దమడి(మెళియాపుట్టి): దోమల నుంచి రక్షణ కల్పించాలని మెళియాపుట్టి మండలంలోని పెద్దమడి ఆశ్రమ పాఠశాల విద్యార్థులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ ఆశ్రమ పాఠశాల కిటికీలకు మెష్‌లు లేకపోవడంతో దోమల బాధతో గిరిజన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని గదులకు లైట్లతో పాటు ఫ్యాన్లు కూడా లేకపోడంతో చీకటిపడితే విద్యార్థులు భయంగుప్పిట్లో ఉంటున్నారు. ఇటీవల పాతపట్నం ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి గురుకుల పాఠశాలను తనిఖీ చేసినప్పుడు ఇక్కడి దుస్థితిని విద్యార్థులు ఏకరువుపెట్టారు. ఏటా పాఠశాలకు మెయింటెనెన్స్ నిధులు వస్తున్నా అవి ఖర్చు చేసిన దాఖలాలు కనిపించడం లేదు. ఆర్ఎంఎస్ఏ నిధులు వస్తున్నా పనులు చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలో సుమారు 400 మంది విద్యార్థులు ఉన్నప్పటికీ సరైన సౌకర్యాలు లేకపోవడంతో కొంతమంది విద్యార్థులు ఇళ్లకు వెళ్లే పరిస్థితి ఏర్పడింది. కొన్ని గదుల్లో దోమల బెడద ఎక్కువగా ఉండడంతో జ్వరాలబారిన పడుతున్నారు. ఇకనైనా ఐటీడీఏ అధికారులు స్పందించి కిటికీలకు తలుపులతో పాటు మెష్ ఏర్పాటుచేయాలని కోరుతున్నారు.


చిరిగిపోయిన మెష్


జ్వరంతో బాధపడుతున్న విద్యార్థులు

'మానవ జీవనానికి మొక్కలు అవసరం'


గంగరాజుపురంలో మొక్కలు నాటుతున్న దృశ్యం

గంగరాజపురం(మెళియాపుట్టి): మానవ జీవనానికి మొక్కలు ఎంతో అవసరమని ఈవోపీఆర్‌డీ ప్రసాద్‌పండా అన్నారు. శనివారం గంగరాజపురంలో వనం-మనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాల పచ్చదనంతో నిండాలని కోరారు. రహదారికి ఇరువైపులా మొక్కలు పెంచడానికి ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు అనపాన రాజశేఖరరెడ్డి, ఏపీవో సురేష్, సర్పంచ్ వాకాడ గంగారత్నం, టెక్నికల్ అసిస్టెంట్ టి.భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థులను ఉత్తేజితులను చేయాలి'

ఎల్.ఎన్.పేట: గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులు విజ్ఞానవంతులయ్యేలా ఉత్తేజితులను చేయాలని రాష్ట్ర దివ్యాంగుల సంఘం కార్యవర్గ సభ్యుడు ఎం.కె.మిశ్రో అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలతోపాటు కేజీబీవీలో చదువుతున్న విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు ఇవ్వడానికి అవసరమైన బహుమతులను శనివారం కేజీబీవీలో ఉపాధ్యాయులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విజ్ఞానవంతులయ్యేలా ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపైన ఉందన్నారు. క్రీడలతో శారీరక దారుఢ్యం కలగడమే కాకుండా మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు.


కేజీబీవీ ఉపాధ్యాయినికి బహుమతులు అందజేస్తున్న మిశ్రో

మొక్కలకు ట్రీగార్డుల ఏర్పాటు


మొక్కలకు రక్షణ కల్పించిన దృశ్యం

ఎల్.ఎన్.పేట: ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా నాటించిన మొక్కలను సంరక్షించగలిగితేనే పచ్చదనం ఉంటుందని లక్ష్మీనర్సుపేట సర్పంచ్ ఎం.వెంకటరమణమ్మ అన్నారు. గతేడాది రోడ్డుకు ఇరువైపులా నాటించిన మొక్కలను సంరక్షించకపోవడంతో అవి కనుమరుగైపోయే పరిస్థితి ఏర్పడింది. దీంతో గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త వై.సుదర్శనరావు వాటి సంరక్షణ బాధ్యత చేపట్టేందుకు ముందుకు వచ్చారు. సర్పంచ్‌తో మాట్లాడి ట్రీగార్డ్స్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం లక్ష్మీనర్సుపేట జంక్షన్ నుంచి గ్రామం వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న మొక్కలకు రక్షణ కల్పించేందుకు సొంత నిధులతో ట్రీగార్డ్స్ ఏర్పాటు చేశారు. దీంతో మొక్కలు బాగా పెరిగి పచ్చగా కనిపిస్తున్నాయి. ప్రభుత్వం నాటించిన మొక్కలను రక్షణ కల్పించిన సుదర్శనరావును సర్పంచ్‌తో పాటు గ్రామస్థులు అభినందించారు.

'రంగనాథన్ సేవలు చిరస్మరణీయం'

పాతపట్నం: గ్రంథాలయాల దిక్సూచి డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ అని డాక్టర్ గిడుతూరి వేణుగోపాలరావు అన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో శనివారం గ్రంథాలయ పితామహుడు రంగనాథన్ జయంతిని పురస్కరించుకొని గ్రంథాలయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాలరావు మాట్లాడుతూ పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలు పాతపట్నం శాఖా గ్రంథాలయంలో అందుబాటులో ఉన్నాయని చెప్పారు. సాంకేతిక విద్య తక్కువ ఖర్చుతో ఇంటర్నెట్ ద్వారా నేర్చుకొనే అవకాశం ఉందని, ఈసేవలను యువత, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆక్స్‌ఫర్డ్ విద్యా సంస్థ అధినేత జి.రాజేశ్వరరావు మాట్లాడుతూ రంగనాథన్ సేవలను వివరించారు. శాఖా గ్రంథాలయాధికారి కాళ్లరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పెద్దలోగిడి సర్పంచ్ దువ్వారి ఉదయ్‌భాస్కర్, పి.ప్రకాశరావు, ఐ.రాజా, కె.చంద్రశేఖర్, ఎస్.రమణమూర్తి గార గ్రంథాలయ అధికారి ఎ.పోలయ్య తదితరులు పాల్గొన్నారు.


రంగనాథన్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం

మట్టి సేకరణకు భూముల పరిశీలన

హిరమండలం: మండల పరిధి గార్లపాడు వద్ద వంశధార రిజర్వాయర్ గట్టు పనులు చేసేందుకు కావలసిన మట్టి కోసం శనివారం పాలకొండ ఆర్డీవో గున్నయ్య, వంశధార ఈఈ సీతారాంనాయుడు చిన్నకొల్లివలస సమీపంలోని భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని భూముల్లో ఇప్పటికే మట్టి తవ్వామని, మరో కిలోమీటరు దూరంలోని తులగాం సమీపంలో మట్టి అవసరమని చెప్పారు. త్వరలోనే అవసరమైన చోట పొలాల్లో మట్టి తవ్వుతామని, రైతులెవరూ అక్కడ వరి నాట్లు వేయవద్దని ఆర్డీవో సూచించారు. ఈ విషయమై నిర్వాసిత గ్రామాల్లో దండోరా వేయించామన్నారు. కాగా తులగాం సమీపంలో మట్టి సేకరించేందుకు అధికారులు ప్రయత్నించగా కొంతమంది నిర్వాసితులు అడ్డుకున్నారు. ఖాళీగా ఉన్న పొలాల్లో ముందు మట్టి తవ్వండని అధికారలకు చెప్పారు. అవసరమైనప్పుడు తమ పొలాల్లో మట్టి తవ్వకానికి అంగీకరిస్తామన్నారు. ఈ పరిశీలనతో తహసీల్దార్ ఎం.కాళీ ప్రసాదరావు, డీఈ శీనివాసరావు పాల్గొన్నారు.


మట్టి సేకరించేందుకు చిన్నకొల్లివలస సమీపంలో భూములను పరిశీలిస్తున్న అధికారులు

వేధిస్తున్న కూలీల కొరత

మెళియాపుట్టి: ప్రస్తుత వ్యవసాయ రంగాన్ని కూలీల కొరత వేధిస్తోంది. దీంతో రైతులే అంతాతామై ఆరుగాలం వ్యవసాయ పనుల కోసం శ్రమిస్తున్నారు. ప్రస్తుతం ఖరీఫ్‌లో ఉభాలు ఊపందుకోవడంతో మండలంలో కూలీలు కొరత తీవ్రంగా ఉంది. వ్యవసాయ యాంత్రీకరణ పెద్దగా మండలంలో లేకపోవడంతో కూలీలపైన రైతులు ఎక్కువగా ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. అయితే అవసరం మేరకు కూలీలు దొరక్కపోవడంతో చాలామంది సన్న, చిన్నకారు రైతులు రాత్రింబవళ్లు పొలాల్లోనే గడుపుతున్నారు. పొలం దుక్కి, దమ్ము మొదలుకొని ఆకుతీయడంతో పాటు ఆడవాళ్లు చేసే వరి నాట్లు కార్యక్రమాన్ని కూడా మగవారే చేస్తున్నారు. మండలంలోని జంతూరు గ్రామానికి చెందిన రైతు సవరగవిరేసు తన పొలంలో వరినారు తీసి ఉడిచేందుకు సిద్ధమయ్యాడు. అయితే ఉడిచేందుకు మహిళా కూలీలు దొరక్కపోవడంతో చేసేదిలేక అంతాతానై వరినాట్లు ఉడుపు చేపట్టాడు.


వరినాట్లు వేస్తున్న రైతు

గ్రామాల్లో 'బెల్ట్' జోరు

మెళియాపుట్టి: ఎక్సైజ్ శాఖ మంత్రి, ఉన్నతాధికారులు ఎన్ని హెచ్చరికలు చేస్తున్నా గ్రామాల్లో బెల్ట్ షాపుల జోరు తగ్గడం లేదు. గతంలో గ్రామానికి ఒకటో, రెండో బెల్టుషాపులు ఉండేవి. ఇప్పుడు ఏకంగా మద్యం వ్యాపారులు బంధువులతో పంచాయతీకి ఒకటి, రెండు బెల్టుషాపులు ఏర్పాటుచేసి విక్రయాలు సాగిస్తున్నారు. షాపుల్లో ఎంఆర్‌పీకే, అదీ ఉదయం 10 నుంచి రాత్రి 11 గంటల వరకు అమ్మాలన్న నిబంధనలు ఉన్నాయి. అదే బెల్టుషాపులు అయితే పగలు, రాత్రి తేడాలేకుండా అమ్మడానికి వీలుండడంతో మద్యం షాపు పక్కనే గొలుసు దుకాణం ఏర్పాటుచేసుకొని బహిరంగంగా అమ్మకాలు జరుగుతున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. మండలంలో మద్యం దుకాణ యజమానులు కొన్ని పంచాయతీలను తమ గుప్పెట్లో పెట్టుకొని బెల్టుదుకాణాలు ఏర్పాటుచేయించి మద్యం అమ్మకాలు జరిపిస్తున్నారు. అయితే ఒక దుకాణదారుడుకు చెందిన ప్రాంతంలో మరో దుకాణదారుడు వెళ్లి మద్యం విక్రయించాలంటే రూ.4 లక్షలు వసూలు చేస్తున్నట్లు తెలిసింది. ఇటీవల జాడుపల్లి బెల్టుషాపు వ్యవహారంలో పెద్ద పంచాయితీ జరిగింది. జాడుపల్లికి చాపర మద్యం దుకాణం దగ్గర్లో ఉన్నప్పటికీ మెళియాపుట్టి నుంచే సరుకు తీసుకువెళ్లాలని ఎక్సైజ్‌శాఖ అధికారులే చెప్పినట్లు తెలుస్తోంది. అలాకాకుండా చాపరలో మద్యం కొనుగోలుచేసి జాడుపల్లిలో విక్రయాలు జరిపితే వెంటనే ఎక్సైజ్ అధికారులు దాడులుజరిపి కేసులు నమోదుచేస్తున్నట్లు సమాచారం. దీంతో గత్యంతరం లేక ఎక్సైజ్‌శాఖ అధికారులు ఎక్కడ కొనుగోలు చేయమంటే అక్కడే కొనుగోలు చేస్తున్నట్లు బహిరంగంగానే బెల్టు దుకాణదారులు తెలుపుతున్నారు.

పాతపట్నంలో సినిమాలు

ఉమామహల్: నేనే రాజు నేనే మంత్రి

హిరమండలంలో..

వరలక్ష్మి : లై

కొత్తూరులో..

గౌరీశంకర : జయ జానకి నాయక

ఉమాశంకర: లై

చినుకు పడితే చిత్తడే..

నిమ్మతొర్లాడ (ఆమదాలవలస రూరల్): ఆమదాలవలస నుంచి జీకేవలస వరకు నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే ప్రధాన రహదారి చినుకు పడితే చిత్తడిగా మారుతోంది. నిమ్మతొర్లాడ వద్ద ప్రధాన రహదారి పైనే చెత్తా చెదారం వేయడం వల్ల వాహనాలు ప్రయాణించలేని పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుపై నీటి నిల్వలు తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



అధ్వానంగా మారిన రోడ్డు

శిథిలావస్థలో ఆరోగ్య ఉప కేంద్రాలు

● గ్రామీణ ప్రాంతాల్లో అందని ద్రాక్షలా ప్రభుత్వ వైద్య సేవలు
● ప్రజల్లో కొరవడిన అవగాహన ● ప్రైవేటు వైద్యులను ఆశ్రయిస్తున్న వైనం

బూర్జ: గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వ ఉచిత వైద్య సేవలను అందించాలని కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ వైద్యసేవలు మాత్రం అంతంతమాత్రంగానే అందుతున్నాయి. ప్రభుత్వం అందిస్తున్న వైద్యసేవలపై గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సరైన అవగాహన లేకపోవడంతో వారికి ప్రభుత్వ వైద్యం అందని ద్రాక్షగానే మిగులుతోంది. అత్యవసర సమయాల్లో వారు ప్రైవేటు వైద్యులను, సంచి డాక్టర్లను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంటుంది.

ఉన్నతాధికారుల ఒత్తిడి మేరకే...

ఉన్నతాధికారుల నుంచి వస్తున్న ఒత్తిడిల మేరకు సిబ్బంది అప్పుడప్పుడూ గ్రామీణ ప్రాంతాల్లో తారసపడుతున్నారే తప్ప పూర్తిస్థాయిలో వైద్యసేవలు అందించిన దాఖలాలు కానరావడం లేదు. ఏఎన్ఎంలు ఆయా ప్రాంతాల్లో ఉన్న సబ్ సెంటర్లలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నిత్యం వైద్యసేవలు అందించాల్సి ఉంది. అయితే సబ్ సెంటర్లు శిథిలావస్థకు చేరుకున్నాయనే నెపంతో వారంతా ఇతర ప్రాంతాల నుంచి షటిల్ సర్వీస్‌లు చేస్తున్నారు. దీంతో ప్రజలు అందుబాటులో ఉన్న ప్రైవేటు వైద్యులను ఆశ్రయించి చేతి చమురు వదిలించుకుంటున్నారు. దీంతో ప్రభుత్వం వినియోగిస్తున్న కోట్లాది రూపాయల ప్రజాధనం వృథాగా పోతుందే తప్ప ప్రజలకు ఒరిగిందేమి లేదని అంతా పెదవి విరుస్తున్నారు.

భవన సదుపాయం లేదాయే..

మండలంలోని బూర్జ, గుత్తావిల్లి పీహెచ్‌సీ ల పరిధి ఏడు సబ్ సెంటర్‌లున్నాయి. వీటిలో అన్నంపేట గ్రామంలోగల సబ్ సెంటర్‌కు మాత్రమే పూర్తిస్థాయిలో భవన సదుపాయం ఉంది. మిగిలిన కొల్లివలస, ఓవీపేట, బూర్జ, మామిడివలస, నీలంపేట, అల్లెన గ్రామాల్లో సబ్ సెంటర్లు కొన్ని శిథిలావస్థకు చేరుకోవడంతోపాటు మరికొన్ని అద్దె భవనాల్లో నెట్టుకొస్తున్నారు.



శిథిలావస్థలో కొల్లివలస పీహెచ్‌సీ సబ్‌సెంటర్

సబ్ సెంటర్‌లో అవసరమైన మౌలిక వసతులు లేకపోవడం కారణంగా తాము సబ్ సెంటర్‌ల పరిధిలో నివాసం ఉండలేకపోతున్నామని ఏఎన్ఎంలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా వైద్యశాఖ అధికారులతోపాటు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని సబ్ సెంటర్‌లలో మౌలిక వసతులు కల్పించి వాటి పరిధిలో గల రోగులకు అవసరమైన చికిత్సలు అందించాలని అంతా కోరుతున్నారు.

సబ్ సెంటర్ తెరిచేలా చర్యలు తీసుకోండి



కొల్లివలస సబ్ సెంటర్‌ను తెరిచి వైద్య సేవలు అందించేలా చర్యలు చేపట్టాలి. ఈసబ్ సెంటర్ తెరిస్తే సుమారు 20 గ్రామాల ప్రజలకు వైద్యసేవలు అందే అవకాశం ఉంది. సీఎస్‌పీ రహదారిని ఆనుకొని ఉన్న ఈ సబ్ సెంటర్‌కు మరమ్మతులు చేపట్టండి.

- సవిరిగాపు సిమ్మన్న, సర్పంచ్, కొల్లివలస

ఏఎన్ఎంలు అందుబాటులో ఉండాలి



సబ్ సెంటర్‌ల పరిధిలో ఏఎన్ఎంలు నిత్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. ఏఎన్ఎంలు స్థానికంగా నివాసం ఉండటం ద్వారా సబ్ సెంటర్‌లను ఆశ్రయించే రోగులకు అవసరమైన వైద్యసేవలు అందుతాయి.

- గేదెల శ్రీదేవి, లచ్చయ్యపేట

వైద్యసేవలు అందడం లేదు



సబ్ సెంటర్‌ల ద్వారా వైద్యసేవలు అందడం లేదు. చిన్నపాటి వైద్యసేవలకు సైతం ప్రైవేటు ఆసుపత్రులను, ఆర్ఎంపీలను ఆశ్రయించాల్సి వస్తోంది. ప్రభుత్వం వైద్యసేవలు అందేలా అధికారులు చర్యలు తీసుకోండి.

- గాలాల లక్ష్మీకాంతమ్మ, మదనాపురం

నకిలీ పాస్ పుస్తకాలకు అడ్డుకట్ట



డిజిటల్ పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ రామారావు

నరసన్నపేట: నకిలీ పాస్ పుస్తకాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం యూనిక్ కోడ్‌తో నూతన పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తోందని తహసీల్దార్ జల్లేపల్లి రామారావు అన్నారు. డిజిటల్ పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమం శనివారం చేపట్టారు. మీసేవ కేంద్రాల్లో నేరుగా పాస్‌పుస్తకాలను తీసుకోవచ్చునని అయితే ఎటువంటి అక్రమాలకు తావులేకుండా యూనిక్ నెంబర్‌ను ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈనెంబర్ ఆధారంగా బ్యాంకర్లు రైతులకు ఎంత భూమి ఉందో తెలుసుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో ఆర్ఐలు వెంకునాయుడు, కోటేశ్వరరావు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విజయ గణపతి విగ్రహ ప్రతిష్ఠ



ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు

తలసముద్రం(పోలాకి): తలసముద్రం గ్రామంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న విజయగణపతి ఆలయ శిఖర విగ్రహ ప్రతిష్ఠ శనివారంతో ఘనంగా ముగిసింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, మాజీ ఎమ్మెల్యే కృష్ణదాస్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్, డీసీసీబీ ఛైర్మన్ దోల జగన్, ఏఎంసీ ఛైర్మన్ బైరి భాస్కరరావు, వంశధార ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షుడు ఎంవీ నాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు కిల్లి వేణు తదితరులు పాల్గొన్నారు. అనంతరం భారీఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నీటిలోనే అంగన్‌వాడీ కేంద్రం

● వారం రోజులుగా ఇదే దుస్థితి ● లబ్ధిదారుల ఇబ్బందులు

లచ్చయ్యపేట (బూర్జ): లచ్చయ్యపేట గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం గత వారం రోజులుగా నీటిలోనే దర్శనమిస్తోంది. చిన్నపాటి వర్షం కురిసినా కేంద్రంలోకి నీరు వచ్చి నిల్వ ఉండటంతో గర్భిణులు, చిన్నారులు, బాలింతలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి కంటే దిగువ ప్రాంతంలో అంగన్‌వాడీ కేంద్రం ఉండటంతో వర్షం కురిస్తే ఆనీరంతా కేంద్రంలోకి చేరి నిల్వ ఉండిపోతుంది. ఈకారణంగా కేంద్రంలో ఉన్న పౌష్టికాహారం తడిచిపోతుందని కార్యకర్త, లబ్ధిదారులు పేర్కొంటున్నారు. దీంతో కేంద్రాన్ని వేరే చోట నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంటుంది. భవన పరిస్థితిపై పలుమార్లు అధికారులకు విన్నవించినప్పటికీ భవన మరమ్మతులు చేయలేదని గ్రామస్థులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అంగన్‌వాడీ భవనాన్ని వేరే ప్రాంతానికి తరలించేలా చర్యలు తీసుకోవాలని అంతా కోరుతున్నారు.



నీటిలోనే ఉన్న లచ్చయ్యపేట అంగన్‌వాడీ కేంద్రం

పారిశుధ్య పనులకు ప్రత్యేక డ్రైవ్



మంచినీటి పథకానికి మరమ్మతు పనులు చేపడుతున్న దృశ్యం

పొందూరు: మండల కేంద్రంలో పారిశుధ్య పనులకు ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నారు. ప్రస్తుతం వర్షాలు పడుతుండడంతో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున గ్రామాల్లో ఉండే చెత్తా చెదారాలను తొలగించారు. కొన్ని ప్రాంతాల్లో కొబ్బరిబొండాలు వేయడంతో దోమలు పెరిగి ఈ ప్రాంతవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా ప్రత్యేక శ్రద్ధ చూపించి పారిశుధ్య పనులు నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యుడు కె.సాయికుమార్, ఈవో మోహన్‌బాబు కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక ఎస్సీ కాలనీలో రూ.3.50 లక్షల పంచాయతీ సాధారణ నిధులతో మరమ్మతులు చేపడుతున్న మంచినీటి పథకాన్ని వారు పరిశీలించారు.

మొక్కల పెంపకంతో గ్రామాలు ఆరోగ్యవంతం



మొక్కలు నాటుతున్న అధికారులు

పొందూరు: మొక్కలు నాటడం ద్వారా గ్రామాలను ఆరోగ్యవంతంగా చేయవచ్చని ఎంపీడీవో ఎంవీబీ సుబ్రహ్మణ్యం, ఏపీవో శోభాదేవి చెప్పారు. వనం-మనం కార్యక్రమంలో భాగంగా లైదాం గ్రామంలోని పంచాయతీ స్థలాల్లో ఆదివారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. సర్పంచ్ అనంతరామకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటడానికి ముందుకు రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

యానిమేషన్ రంగంలో
ఉపాధి అవకాశాలు

● 'హలో వరల్డ్' సీఈవో ఉదయ్‌కుమార్



విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న దృశ్యం

నరసన్నపేట: యానిమేషన్ రంగంలో నైపుణ్యంగల యవతకు భవిష్యత్ ఉంటుందని హలో వరల్డ్ యాని మేషన్ సీఈవో ఉదయ్‌కుమార్ అన్నారు. స్థానిక పద్మా వతి డిగ్రీ కళాశాలలో శనివారం వర్కుషాప్ నిర్వహిం చారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఊహలను బొమ్మలుగా చిత్రీకరించి వాటికి ప్రాణం పోయడమే యానిమేషన్ అన్నారు. సృజనాత్మకత, ఊహాశక్తి, పరిశీలన లక్షణాలు ఉన్నవారు యానిమేటర్లుగా రాణి స్తారన్నారు. కళాశాల డైరెక్టర్ సీహెచ్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ చదువుతో పాటు ఏదో ఒకరంగంలో నిష్ణాతులుగా తయారు కావాలని చెప్పారు. యానిమే షన్ రంగంలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు జయకృష్ణ పాల్గొన్నారు. అనంతరం వర్క్‌షా పులో పాల్గొన్న విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు.

సబ్‌జైలులో జ్ఞానబోధ సభ

పాలకొండ రూరల్: స్థానిక సబ్ జైలులో ఖైదీల్లో పరివర్తన కోసం సత్యసాయి సేవాసమితి సభ్యుడు ఎన్వీ రమణ ఆధ్వర్యంలో శనివారం జ్ఞానబోధ సభ నిర్వహించారు. ఖైదీలంతా జైలు జీవితాన్ని విడిచి మంచి మార్గంలో నడవాలన్నారు. సత్య, ధర్మ, శాంతి, ప్రేమ, అహింస మార్గంలో ప్రయాణిస్తే ఈ నాలుగుగోడల మధ్య ఉండాల్సిన అవసరం లేదన్నారు. అందరూ సమానమనే విషయాన్ని గుర్తించాలన్నారు. కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ వీవీరమణ, జైలు సిబ్బంది, సత్యసాయి భక్తులు పాల్గొన్నారు.

శివారు ప్రాంతాలకు సాగు నీరందించండి

● నీటిపారుదలశాఖ ఈఈ రవీంద్ర

పాలకొండ టౌన్: తోటపల్లి శివారు ప్రాంతాల ఆయకట్టు రైతుల పొలాలకు తక్షణం సాగునీరందించేందుకు చర్యలు చేపట్టాలని నీటిపారుదలశాఖ ఈఈ బి.రవీంద్ర ఆదేశించారు. శనివారం తోటపల్లి ఎడమ ప్రధాన కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎడమ కాలువ పరిధిలో 4, 5, 6 బ్రాంచ్‌ల పరిధిలో వరి నాట్లు పూర్తయ్యాయని, 7, 8 బ్రాంచ్‌లలో వరి నాట్లు వేసేందుకు వీలుగా సాగునీటిని విడుదల చేయాలన్నారు. వరి నాట్లు వేసిన బ్రాంచ్‌లను పూర్తిస్థాయిలో నీటిని నిలుపుదల చేసి శివారు ప్రాంతాలకు తక్షణం సాగునీరు అందించాలని సూచించారు. ఎవరైనా రైతులు సాగు నీటిని వనరులను అడ్డుకునేందుకు పూనులు వేస్తే వాటిని తొలగించాలన్నారు. అవసరమైతే పోలీసుల సహకారం తీసుకోవాలని డీఈఈ గన్నిరాజును ఆదేశించారు. సాగునీరు వృథా కాకుండా నీటి పారుదలశాఖ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. అన్ని ప్రాంతాల్లో ఉబాలు పూర్తయిన తరువాత అవసరమైతే చెరువులు, కోనేరుల్లోకి సాగునీటిని నింపి పంట పొలాలకు అందించేలా కృషి చేయాలన్నారు. ఈసందర్భంగా బుడ్డిడి సైఫన్, వీరఘట్టం మండలం హుస్సేనుపురం వద్ద తోటపల్లి ఎడమ కాలువ నీటి మట్టాన్ని పరిశీలించారు.

తంపటా పల్లి, తుమరాడ తదితర ప్రాంతాలను పరిశీలించి శివారు ప్రాంత భూములకు ఈ ఏడాది పూర్తిస్థాయిలో సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఆయన తోపాటు ఏఈ కె.రాజేష్, చంద్రశేఖర్, తోటపల్లి సాధన సమితి అధ్యక్ష, కార్యదర్శులు, చేబోదుల లక్ష్మీనారాయణ, బుడితి అప్పలనాయుడు తదితరులున్నారు.



బుడ్డిడి వద్ద సైఫన్‌ను పరిశీలిస్తున్న ఈఈ రవీంద్ర

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు

పాలకొండ టౌన్: రవీంద్రభారతి పాఠశాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాలబాలికలు కృష్ణుడు, గోపికల వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు భగవంతుని గొప్పదనాన్ని ఉపాధ్యాయులు వివరించారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి.గోపి, డివిజనల్ ఇన్‌చార్జి చుక్కా శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా!



ఉత్సాహంగా కబడ్డీ పోటీ

భామిని: ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో రెండు రోజులుగా వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహిస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ పాఠశాలల్లో విద్యార్థులు ఉల్లాసంగా, ఉత్సాహంగా పోటీల్లో పాల్గొంటున్నారు. కబడ్డీ, ఖోఖో, పరుగుపందెం, మ్యూజికల్ చైర్స్ తదితర పోటీలను నిర్వహిస్తున్నారు. విజేతలకు స్వాతంత్ర్య దినోత్సవాన బహుమతులు అందించనున్నట్టు ఉపాధ్యాయులు తెలిపారు. భామిని సాంఘిక గురుకులంలో ఎండను సైతం లెక్క చేయకుండా విద్యార్థులు కబడ్డీ ఆటను ఆడారు.

నేడు విద్యుత్ సరఫరాకు ఆటంకం

వీరఘట్టం: సబ్‌స్టేషన్‌లో మరమ్మతు పనుల కారణంగా ఆదివారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ట్రాన్స్‌కో ఏఈ హరికృష్ణ తెలిపారు. ఈ విషయాన్ని వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

క్రమం తప్పకుండా నమాజ్



కార్యక్రమంలో మాట్లాడుతున్న సలీం

పాలకొండ రూరల్: ముస్లిం సోదరులు ప్రతిరోజు ఐదుసార్లు క్రమం తప్పకుండా నమాజ్ చేయడం అవసమని మతగురువు రణస్థలం సలీం అన్నారు. శనివారం స్థానిక జామియా మసీదులో మహా నమసూద్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ముస్లింలంతా ఐక్యతగా ఉండి మసీదు అభివృద్ధికి పాటుపడాలన్నారు. జామియా మసీదు అధ్యక్షుడు మహమ్మద్ సలీమ్ ఖాన్ మాట్లాడుతూ.. మసీదు లోపల సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామన్నారు. ముస్లిం సోదరులకు అన్ని వసతులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎస్కే కరీం సాహెబ్, ఎస్కే మస్తాన్, రిజ్విన్, హుస్సేన్ పాల్గొన్నారు.

ఎస్‌హెచ్‌జీల బలోపేతానికి చర్యలు

సీతంపేట: మహిళా సంఘాల పనితీరు మెరుగు పరిచి, బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని వెలుగు ఏపీడీ విజయ్‌కుమార్ అన్నారు. మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో శనివారం ఏడు మండలాల గిరిజన మహిళా సమాఖ్య సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంఘాల కార్య కలాపాలన్నింటినీ రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. స్త్రీనిధి నుంచి పొందిన రుణాలను శతశాతం రికవరీకి సహకరించాలని కోరారు. పేదరిక నిర్మూలనా పథకాలను అర్హులకు చేరేలా సమాఖ్య సభ్యులు పనిచేయాలని సూచించారు. బ్యాంకుల నుంచి తీసుకున్న లింకేజీ కూడా సకాలంలో వసూలుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. వెలుగు ఆధ్వర్యంలో ఆర్థిక చేయూతనందించే దిశగా మదర్ పౌల్ట్రీ ఫారాల నిర్వహణకు రుణ సహాయం అందించామని, ఆ యూనిట్లు సక్రమంగా పనిచేసేలా సూచనలు, సలహాలు అందించాలని కోరారు. సమావేశంలో డీపీఎం నారాయణరావు, ఏపీఎం ఉషశ్రీ, గిరిజన మహిళా సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు, ఏపీఎంలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వెలుగు ఏపీడీ

ఉద్యమంలా మొక్కల పెంపకం





భామిని, వీరఘట్టం మండలాల్లో మొక్కలు నాటుతున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

పెద్ద దిమిలి (భామిని): ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలను ఉద్యమంలా నాటి, వాటిని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సర్పంచ్ అలజంగి రామినాయుడు అన్నారు. శనివారం పెద్దదిమిలి ఊర చెరువు గట్టుపై 90 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ మొక్కలను సంరక్షించేందుకు వేతనదారులను నియమించి వారికి బాధ్యత అప్పగించాలని సూచించారు. రహదారులు, ప్రభుత్వ స్థలాల్లో మొక్కలు నాటి పరిరక్షిస్తే వాటి ద్వారా వచ్చే ఫలసాయం వారికే చెందుతుందన్న విషయంపై అవగాహన కలిగించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధి ఏపీవో ఆర్.బాబూరావు, బీట్ అధికారి శివప్రసాద్, సీఏ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు..

రేగులపాడు (వీరఘట్టం): పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి సంరక్షించాలని ఉపాధి ఏపీవో జి.సత్యంనాయుడు అన్నారు. శనివారం రేగులపాడు, హుస్సేనుపురం, పీవీఆర్ పురం గ్రామాల్లో మొక్కలు నాటారు. పండ్ల మొక్కలు నాటి వాటిని సంరక్షించడంతో వాతావరణ కాలుష్యం నివారించడంతోపాటు ఫలసాయం కూడా లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో వై.శివప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ ఎం.షణ్ముఖరావు, వీఆర్వో దొర, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన శివశంకర్

సీతంపేట: స్థానిక ప్రభుత్వ ఐటీఐ వద్ద శనివారం ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకవ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. సోమగండికి చెందిన లిమ్మక శివశంకర్ ద్విచక్ర వాహనంపై వస్తున్న సమయంలో ఎదురుగా వస్తున్న వాహనం ఢీకొని ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. హుటాహుటిన స్థానిక సామాజిక ఆసుపత్రికి తరలించగా డిప్యూటీ డీఎంహెచ్‌వో నరేష్‌కుమార్ చికిత్స నిర్వహించారు. శివశంకర్ తలకు తీవ్ర గాయాలు కావడంతో శస్త్రచికిత్స చేసి ప్రాణాపాయం నుంచి కాపాడారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సినిమాలు

పాలకొండ

శ్రీరామ కళామందిర్: లై

వెంకటగౌరి: ఫిదా

వీరఘట్టం

బీఎంఆర్ థియేటర్: నేనే రాజు.. నేనే మంత్రి

గారలో ప్రత్యేక పారిశుధ్య పనులు

గార: ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల్లో భాగంగా శనివారం మండలకేంద్రం గారలో పరిసరాలను పరిశుభ్రం చేశారు. పంచాయతీ సర్పంచ్ బడగల వెంకటప్పారావు, పంచాయతీ కార్యదర్శి వెంకటరావు, గార పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ ఎం.యుగంధర్ పర్యవేక్షణలో సంతమైదానం, మెయిన్‌రోడ్డు ఇతరచోట్ల చెత్తాచెదారాలను తొలగించారు. బ్లీచింగ్ చల్లారు. తాగునీటి వనరుల వద్ద క్లోరినేషన్ చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటప్పారావు మాట్లాడుతూ పారిశుధ్య మెరుగుకు ప్రజలు సహకరించాలని కోరారు.

చురుగ్గా సీసీ రోడ్డు నిర్మాణ పనులు

ఆరంగిపేట (గార): గార పంచాయతీ ఆరంగిపేట సీసీ రోడ్డు నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. పనుల్లో భాగంగా కల్వర్టుల శ్లాబ్ నిరాణంం చేపడుతున్నారు. పంచాయతీరాజ్ ఈఈ, డీఈఈ, ఏఈ కేసీహెచ్ మహంతి పర్యవేక్షణలో పనులు జరుగుతున్నాయి. ప్రస్తుతం పొలాల్లో దమ్ములు జరుగుతుండడంతో సాగునీటికి అటంకం లేకుండా కల్వర్టు పనులు పూర్తిచేసేందుకు ఇంజనీరింగ్ అధికారులు చర్యలు చేపడుతున్నారు. వీలైనంత త్వరగా మూడు కల్వర్టు పనులు పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని మండలవాసులు కోరుతున్నారు.

చంద్రన్న బీమా పంపిణీ

తండ్యాలపేట (గార): శ్రీకూర్మం పంచాయతీ తండ్యాలపేటకు చెందిన గౌతు రాము చనిపోగా అతని వారసులు రాజారావు... రజక వీధికి చెందిన కూర్మాపు నీలమ్మ చనిపోగా ఆమె వారసులు కూర్మాపు పెంటయ్యలకు చంద్రన్న బీమా పరిహారాన్ని శనివారం సర్పంచ్ బరాటం రామశేషు, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ మైగాపు ప్రభాకరరావు అందజేశారు. నిరుపేదలకు బీమా పథకం కొండంత అండగా ఉంటుందన్నారు. పేదవారికి ఆర్థిక భరోసా ఇస్తుందన్నారు. ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు వీఎస్ గిరి, గోర సురేష్, కోరాడ వెంకటరావు,బీమామిత్ర లావణ్యపాల్గొన్నారు.

లబ్ధిదారులకు నగదు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు



మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేయండి

● రాజాం ఏఎంసీ ప్రమాణ స్వీకారోత్సవంలో మంత్రి 'కళా'

రాజాంరూరల్: రాజాం వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధితో పాటు రైతులకు సేవలందించాలని రాష్ట్ర ఇంధర శాఖమంత్రి కిమిడి కళావెంకటరావు నూతన పాలకవర్గానికి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నియమించిన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లా డుతూ.. తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. గతంలో ఛైర్మన్‌గా వ్యవహరించిన దివంగత హరిబాబు మార్కెట్ కమిటీ అభివృద్ధికి ఎంతగానో కృషిచేశారని, ఆయనను ఆదర్శంగా తీసు కొని పనిచేయాలన్నారు. మూడేళ్ల పాలనలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా రైతుల ముంగిటకే విత్తనాలు, ఎరువులు అందించేందుకు తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో విత్తనాలు, ఎరువుల కోసం రైతులు పడిగాపులు కాసేవారని ప్రస్తుతం అటువంటి పరిస్థితులు లేవన్నారు. తోటపల్లి కుడి కాలువ పనులు కొన్నేళ్లుగా చేపట్టకపోవడంతో వంగర మండలంలోని పంట పొలాలకు సాగునీరు అందక పంటలు నాశనమవుతున్నాయని పలువురు రైతులు, నాయకులు ఆయన దృష్టికి తీసుకురాగా తోటపల్లి కాలువ ఆధునికీకరణ పనులకు నిధులు మంజూరుకు తనవంతు కృషిచేస్తానన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి రోజుకు 16 గంటలు పనిచేస్తున్నారని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నారని చెప్పారు. రాజాం పట్టణాన్ని రాజమహేంద్రవరంలా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత 24 గంటలు విద్యుత్ సరఫరా అందించి దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని, దేశంలో 57 అవార్డుల్లో 37 మన రాష్ట్రానికి దక్కడం ముఖ్యమంత్రి పనితీరుకు నిదర్శనమన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు గ్రామాల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కావలి ప్రతిభాభారతి మాట్లాడుతూ.. రాష్ట్ర మంత్రి కళావెంకటరావు కృషితోనే మార్కెట్ కమిటీ నియామకం జరిగిందన్నారు. రైతులకు సేవలు అందించడంలో కమిటీ సభ్యులు పాటుపడాలన్నారు.




మాట్లాడుతున్న మంత్రి కళావెంకటరావు, మంత్రిని సత్కరిస్తున్న చైర్మన్ తదితరులు

కార్యక్రమంలో మంత్రి కుమారుడు కిమిడి రామ్‌మల్లిక్‌నాయుడు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్‌పర్సన్ కావలి గ్రీష్మాప్రసాద్, ఎంపీపీ జడ్డు ఉషారాణి, రేగిడి వైస్ ఎంపీపీ కిమిడి రామకృష్ణంనాయుడు, జడ్పీటీసీ సభ్యులు బొత్స వాసుదేవరావునాయుడు, మంతిన ఉషారాణి, సుప్రీంకోర్టు న్యాయవాది ఎలకల రాజగోపాలనాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు బి.త్రినాథరావు, నాయకులు గార గున్నంనాయుడు, చిగురకోట రంగారావు, లావేటి సత్యం, వంగా వెంకటరావు, శాసపు రాజేష్, టంకాల కన్నంనాయుడు, తెర్లి నర్సింహులు, మార్కెట్ కమిటీ కార్యదర్శి వైసీహెచ్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సేవలందిస్తా...

కమిటీ ఛైర్మన్‌గా పైల వెంకటరమణ ప్రమాణ స్వీకారం చేశారు. మార్కెట్ కమిటీ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని, మార్కెట్ కమిటీపై పూర్తిగా అవగాహన పొంది రైతులకు ఏ విధమైన సేవలు అందించాలో ప్రణాళికాబద్ధంగా పాటుపడతామన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షుడు, 14 మంది డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ 'పైల' బావమరిది సాదెం శ్రీరామ్మూర్తి, అల్లుడు, కుమార్తెలు కళా వెంకటరావును గజమాలతో సత్కరించారు.



తొలి సంతకం చేస్తున్న ఏఎంసీ చైర్మన్ 'పైల'

గార మండల అధికారుల ఫోన్ నంబర్లు

ఎ.సింహాచలం	తహసీల్దారు	8499886055
పక్కి కాంతారావు	ఎంపీడీవో	8790007906
బి.గణేష్	సబ్ ఇన్‌స్పెక్టర్	9440795821
పైల నవీన్	వ్యవసాయాధికారి	8886612700
రామ్మోహనరావు	ఈవోపీఆర్డీ	8978914770
జి.శ్రీధర్	వెలుగు ఏపీఎం	8008803885
సీహెచ్ నారాయణరావు	ఏపీవో	8790007882
ఎం.భాస్కరరావు	ఎంఈవో	9502599890
ఫణీంద్రకుమార్	ట్రాన్స్‌కో ఏఈ	9440812431
శంకరరావు	హౌసింగ్ ఏఈ	7093930244
పి.గోవిందరావు	మండల ఇంజనీర్	9441478870
సీహెచ్ గోవిందరావు	ఆర్అండ్‌బీ ఏఈ	9440416921
కె.నారాయణమూర్తి	పశు వైద్యాధికారి	9985109363
డాక్టర్ పి.జగదీష్	ఆయుష్ వైద్యులు	9493764553

ఆర్టీసీ కార్మిక సమస్యలపై పోరాటం ఉధృతం

శ్రీకాకుళం సిటీ: కార్మిక సమస్యలు పరిష్కరించడంలో యాజమాన్యానికి చిత్తశుద్ధి లేదని, సమస్యలు పరిష్కారంకాకపోతే పోరాటాలు ఉధృతం చేస్తామని ఎంప్లాయిస్ యూనియన్ శ్రీకాకుళం డివిజన్ కార్యదర్శి కె.సుమన్ స్పష్టం చేశారు. ఈయూ ఆధ్వర్యంలో శ్రీకాకుళం ఆర్టీసీ ప్రాంగణంలో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ మెకానికల్ ఫోర్‌మెన్ వైఖరికి నిరసనగా ఎటువంటి ఆందోళనకైనా సిద్ధంగా ఉన్నామని డివిజన్ అధ్యక్షుడు పి.రమేష్ హెచ్చరించారు. యూనియన్‌పై పక్షపాత వైఖరితో కార్మికులను వేధింపులకు గురిచేస్తున్నారని, ఎంఎఫ్ వైఖరికి నిరసనగా జిల్లాలోని 5డిపోల్లో ఆందోళన చేపడుతున్నామన్నారు. ఈయూ నెక్‌రీజియన్ గౌరవాధ్యక్షులు ఎస్ఎస్ఆర్ శర్మ, సీనియర్ నాయకులు కొర్లాం గణేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ గ్యారేజ్‌లో సీనియారిటీ ప్రకారం చార్టులు వేయాలని, దూరపు సర్వీసులకు వెళ్లేవారికి 8 గంటల విశ్రాంతి కల్పించాలని కోరారు. విధి నిర్వహణలో గాయపడినవారికి ఐవోడీ చెల్లించడం లేదన్నారు. ఈ ధర్నాలో ఒకటో డిపో అధ్యక్ష, కార్యదర్శులు జి.త్రినాథ్, ఎస్.ధనుంజయరావు, రెండో డిపో అధ్యక్ష, కార్యదర్శులు బీఎన్‌రావు, కె.బాబూరావు, ఎస్‌పీ రమణజయదేవ్ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న ఈయూ నేతలు

● ఎన్ఎంయూ నేతల తీరు సరికాదు

ఎన్ఎంయూలో కొత్తగా చేరిన నాయకులు ఎంప్లాయిస్ యూనియన్ కార్మికుల సమస్యలు పరిష్కరించలేదని చెబుతుండడం మానుకోవాలని జోనల్ చీఫ్ అడ్వైజర్ ఎన్.అప్పారావు హితవు పలికారు. శనివారం శ్రీకాకుళం ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. ఈయూలో 30ఏళ్లు పనిచేసి తాజాగా ఎన్ఎంయూలో చేరిన నాయకులు గత పరిస్థితిని విస్మరించడం సరికాదన్నారు. గుర్తింపుసంఘంగా ఉన్న ఎన్ఎంయూ కార్మిక సమస్యలు పరిష్కరించడంలో వైఫల్యం చెందిందని ఆరోపించారు. కార్మికులకు ఏప్రిల్ 1 నుంచి అందాల్సిన పేస్కేల్స్‌పై నేటివరకు ఎన్ఎంయూ యాజమాన్యం రాష్ట్రప్రభుత్వంలో సంప్రదింపులు జరిపిన దాఖలాలు లేవన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు క్రమబద్ధీకరిస్తామని, చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఉద్యోగాలు ఇస్తామని, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఆర్టీసీ ఉద్యోగులకు 43శాతం వేతనం పెంచుతామని ఇచ్చినహామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఎన్ఎంయూ నాయకులు ఈయూపై బురదజల్లే చర్యలు మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో నెక్ గౌరవాధ్యక్షుడు ఎస్ఎస్ఆర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో 'బెల్ట్' జోరు

మెళియాపుట్టి: గ్రామాల్లో బెల్ట్ షాపుల జోరు తగ్గడం లేదు. గతంలో గ్రామానికి ఒకటో, రెండో బెల్టుషాపులు ఉండేవి. ఇప్పుడు ఏకంగా మద్యం వ్యాపారులు బంధువులతో పంచాయతీకి ఒకటి, రెండు బెల్టు షాపులు ఏర్పాటుచేసి విక్రయాలు సాగిస్తున్నారు. షాపు ల్లో ఎంఆర్‌పీకే, అదీ ఉదయం 10 నుంచి రాత్రి 11 గంటల వరకు అమ్మాలన్న నిబంధనలు ఉన్నాయి. అదే బెల్టుషాపులు అయితే పగలు, రాత్రి తేడా లేకుండా అమ్మడానికి వీలుండడంతో మద్యం షాపు పక్క నే గొలుసు దుకాణం ఏర్పాటుచేసుకొని బహిరంగంగా అమ్మకాలు జరుగుతున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. మండలంలో మద్యం దుకాణ యజమానులు కొన్ని పంచాయతీలను తమ గుప్పెట్లో పెట్టుకొని బెల్టుదుకాణాలు ఏర్పాటుచేయించి మద్యం అమ్మకాలు జరిపిస్తున్నారు. అయితే ఒక దుకాణదారుడుకు చెందిన ప్రాంతంలో మరో దు కాణదారుడు వెళ్లి మద్యం విక్రయించాలం టే రూ.4 లక్షలు వసూలు చేస్తున్నట్లు తె లిసింది. ఇటీవల జాడుపల్లి బెల్టుషాపు వ్య వహారంలో పెద్ద పంచాయితీ జరిగింది. జాడుపల్లికి చాపర మద్యం దుకాణం దగ్గ ర్లో ఉన్నప్పటికీ మెళియాపుట్టి నుంచే సరు కు తీసుకువెళ్లాలని ఎక్సైజ్‌శాఖ అధికారులే చెప్పినట్లు తెలుస్తోంది. అలాకాకుండా చాపరలో మద్యం కొనుగోలుచేసి జాడుపల్లిలో విక్రయాలు జరిపితే వెంటనే ఎక్సైజ్ అధికారులు దాడులుజరిపి కేసులు నమోదుచేస్తున్నట్లు సమాచారం.

6ఆర్ కాలువకు గండి పూడ్చివేత

జలుమూరు: తాళ్లవలస గ్రామంవద్ద 6ఆర్ వంశధార కాలువకు గండిపడింది. దిగువనగల 100 ఎకరాల వరినాట్లు నీటమునిగాయి. దీంతో అప్రమత్తమైన వంశధార అధికారులు నీటి సంఘం సభ్యుడు దుప్పల రాజేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం గండిని పూడ్చారు. దీంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు.


గండి పూడుస్తున్న దృశ్యం

మురికి నీటిలో సరస్వతీ నిలయాలు

- రోగాలబారిన పడుతున్న విద్యార్థులు
- పట్టించుకోని అధికారులు, పాలకులు


వర్షపు నీటితో నిండిన పాఠశాల ఆవరణ

నరసన్నపేట: పాఠాలు నేర్చుకుందామని బడికి వచ్చే విద్యార్థులు రోగాల బారిన పడుతున్నారు. మండలంలోని పలు పాఠశాలల ఆవరణలో వర్షపునీరు నిల్వ ఉండటంతో విద్యార్థులు నానా అవస్థలకు గురవుతున్నారు. పట్టణంలో గల బోర్డు ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, న్యూస్కూల్, మాకివలస ఉన్నత, ప్రాథమిక పాఠశాలలు, దేవాది తదితర పాఠశాలల ఆవరణలో వర్షపునీరు నిల్వ ఉండటంతో విద్యార్థులు, ఉపాధ్యాయుల పరిస్థితి దయనీయ స్థితిలో ఉంది. విద్యార్థులు నిత్యం ఆ మురికి నీటి గుండా తరగతి గదులకు వెళ్తుండడంతో చిన్న చిన్న కురుపులు, పుండ్లతో సతమతమవుతున్నారు. జూలై నెల నుంచి పాఠశాలలను వర్షపునీరు ముంచెత్తడంతో దాన్ని నుంచి వచ్చే దుర్వాసనల మధ్య పాఠాలు బోధిస్తున్నామని ఉపాధ్యాయులు చెప్తున్నారు. పాఠశాల సమస్యలపై పలుమార్లు అధికారులకు ప్రజా ప్రతినిధులకు తెలియజేసినా ఎవరూ పట్టించుకొనే పాపాన పోలేదని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి


మడపాంలో వైద్యశిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

మడపాం(నరసన్నపేట): సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆయుష్ వైద్యులు ఝాన్సీరాణి అన్నారు. మడపాంలో ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో శనివారం వైద్యశిబిరం నిర్వహించారు. నీరు కలుషితమయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ వేడి చేసిన నీటినే తాగాలన్నారు. 381 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చింతు రాజన్న, ఎంపీటీసీ సభ్యుడు గొద్దు సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ పాస్ పుస్తకాలకు అడ్డుకట్ట


డిజిటల్ పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ రామారావు

నరసన్నపేట: నకిలీ పాస్ పుస్తకాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం యూనిక్ కోడ్‌తో నూతన పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తోందని తహసీల్దార్ జల్లేపల్లి రామారావు అన్నారు. డిజిటల్ పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమం శనివారం చేపట్టారు. మీసేవ కేంద్రాల్లో నేరుగా పాస్‌పుస్తకాలను తీసుకోవవచ్చునని అయితే ఎటువంటి అక్రమాలకు తావులేకుండా యూనిక్ నెంబర్‌ను ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈనెంబర్ ఆధారంగా బ్యాంకర్లు రైతులకు ఎంత భూమి ఉందో తెలుసుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో ఆర్ఐలు వెంకునాయుడు, కోటేశ్వరరావు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

పంద్రాగస్టు వేడుకలకు పాఠశాలలు సిద్ధం


స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమాలకు రిహార్సల్ చేస్తున్న విద్యార్థులు

నరసన్నపేట: పాఠశాలల్లో స్వాతంత్ర దినోత్సవాన్ని నిర్వహించుకునేందుకు విద్యార్థులు తరగతి గదులను సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. శనివారం జరిగే వేడుకలకు మండలంలోగల పాఠశాలల్లో రంగురంగుల జెండాలు అలంకరించారు. విద్యార్థినులు పాఠశాల ఆవరణల్లో రంగవళ్లులు వేశారు. అలాగే సెయింట్ క్లారెట్ పాఠశాల విద్యార్థులు రిహార్సల్ పేరేడ్ చేపట్టారు.

సామాజికాంశాలపై
అవగాహన అవసరం

పాతశ్రీకాకుళం: యువతకు సామాజిక అంశాలపై అవగాహన అవసరమని అంబేద్కర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శివనాగేశ్వరరావు అన్నారు. నగరంలోని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వ విద్యాలయంలో లైఫ్‌స్కిల్స్ ఎడ్యుకేషన్ క్యాంపు కార్యక్రమంలో భాగంగా శనివారం శివనాగేశ్వరరావు ప్రసంగించారు. యువత నైతిక విలువలు కలిగి ఉండాలని.... వారి సంభాషణ కూడా ఆరోగ్యకరంగా ఉండాలన్నారు. మధ్యాహ్నం ప్రవర్తనా తీరుపై శ్రీనివాస్ మాట్లాడుతూ పలు అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా జి.త్రినాధరావు టీమ్‌వర్క్, సహచరుల సహకారంతో విజయం ఎలా సాధించవచ్చో వివరించారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారిలు జ్యోతి, సాయిలక్ష్మి, యువత అధికసంఖ్యలో పాల్గొన్నారు.

యానిమేషన్ రంగంలో ఉపాధి అవకాశాలు


విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న దృశ్యం

నరసన్నపేట: యానిమేషన్ రంగంలో నైపుణ్యంగల యవతకు భవిష్యత్ ఉంటుందని హలో వరల్డ్ యానిమేషన్ సీఈవో ఉదయ్‌కుమార్ అన్నారు. స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాలలో శనివారం వర్క్‌షాప్ నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఊహలను బొమ్మలుగా చిత్రీకరించి వాటికి ప్రాణం పోయడమే యానిమేషన్ అన్నారు. సృజనాత్మకత, ఊహాశక్తి, పరిశీలన లక్షణాలు ఉన్నవారు యానిమేటర్లుగా రాణిస్తారన్నారు. కళాశాల డైరెక్టర్ సీహెచ్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ చదువుతో పాటు ఏదో ఒకరంగంలో నిష్ణాతులుగా తయారు కావాలని చెప్పారు. యానిమేషన్ రంగంలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు జయకృష్ణ పాల్గొన్నారు. అనంతరం వర్క్‌షా పులో పాల్గొన్న విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు.

ఘనంగా విజయ గణపతి విగ్రహ ప్రతిష్ఠ


ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు

తలసముద్రం(పోలాకి): తలసముద్రం గ్రామంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న విజయగణపతి ఆలయ శిఖర విగ్రహ ప్రతిష్ఠ శనివారంతో ఘనంగా ముగిసింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే బగ్గు రమణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే కృష్ణదాస్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్, డీసీసీబీ చైర్మన్ డోల జగన్, ఏఎంసీ చైర్మన్ బైరి భాస్కరరావు, వంశధార ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షుడు ఎంవీ నాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు కిల్లి వేణు తదితరులు పాల్గొన్నారు. అనంతరం భారీఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ముంచెత్తిన వాన

- ఈదురు గాలులకు నేలకొరిగిన చెట్లు
- జలమయమైన లోతట్టు ప్రాంతాలు


ఇందిరాగన్ కాలనీలో నేలకొరిగిన చెట్టు

నరసన్నపేట: మండలం లో శనివారం సమారు గంట సేపు ఏడతెరపిలేకుండా వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతా లన్నీ జలమయం అయ్యాయి. ఆర్టీసీ కాంప్లాక్స్, పలు పాఠ శాలలు, పట్టణంలో రోడ్లంతా వరదనీరు ముంచింది. కంబ కాయ జంక్షన్ నుంచి డ్రైనేజీ కాలువలు సక్రమంగా లేకపో వడంతో ఉమా మహేశ్వర స్వామి దేవస్థానంలో వరదనీ రు చేరింది. జాతీయ రహదారిపై జమ్ము జంక్షన్ వద్ద భారీ వృక్షం నేలకు ఒరిగింది. అలాగే ఇందిరా నగర్ కాలనీలో, జమ్ము, తామారాపల్లి వద్ద వృక్షాలు నేలకొర గడంతో విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయి. దీంతో విద్యుత్ లేక ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

చెట్టుపడి కూలిన పురిపాక

జలుమూరు: మండలం అంధవరం పంచాయతీ దిబ్బలపేట గ్రామానికి చెందిన వాడాన బోగెమ్మ పురిపాకపై శనివారం సాయంత్రం చెట్టుకూలి పడడంతో పురిపాక ధ్వంసమైంది. సాయంత్రం బలమైన గాలులు వీయడంతో పురిపాక దగ్గరలోగల చెట్టు విరిగి పడింది. చెట్టుపడిన సమయంలో పురిపాకలో ఎవరు లేకపోవడంతో పెద్దప్రమాదం తప్పింది.

మొక్కల పెంపకంతో గ్రామాలు ఆరోగ్యవంతం

పొందూరు: మొక్కలు నాటడం ద్వారా గ్రామాలను ఆరోగ్యవంతంగా చేయవచ్చని ఎంపీడీవో ఎంవీబీ సుబ్రహ్మణ్యం, ఏపీవో శోభాదేవి చెప్పారు. వనం-మనం కార్యక్రమంలో భాగంగా లైదాం గ్రామంలోని పంచాయతీ స్థలాల్లో ఆదివారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. సర్పంచ్ అనంతరామకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటడానికి ముందుకు రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులకు
ప్రత్యేక డ్రైవ్


మంచినీటి పథకానికి మరమ్మతు పనులు చేపడుతున్న దృశ్యం

పొందూరు: మండల కేంద్రంలో పారిశుధ్య పనులకు ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నారు. ప్రస్తుతం వర్షాలు పడుతుండడంతో అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున గ్రామాల్లో ఉండే చెత్తా చెదారాలను తొలగించారు. కొన్ని ప్రాంతాల్లో కొబ్బరిబొండాలు వేయడంతో దోమలు పెరిగి ఈ ప్రాంతవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా ప్రత్యేక శ్రద్ధ చూపించి పారిశుధ్య పనులు నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యుడు కె.సాయికుమార్, ఈవో మోహన్‌బాబు కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక ఎస్సీ కాలనీలో రూ.3.50 లక్షల పంచాయతీ సాధారణ నిధులతో మరమ్మతులు చేపడుతున్న మంచినీటి పథకాన్ని వారు పరిశీలించారు.

ప్రసీదకు బాలరత్న అవార్డ్

పాత శ్రీకాకుళం: శ్రీఅభినయ నృత్యనికేతన్ నృత్యదర్శకురాలు డాక్టర్ నీరజాసుబ్రహ్మణ్యం శిష్యురాలు ప్రసీదకు బాలరత్న అవార్డు లభించింది. జాతీయస్థాయిలో శాస్త్రీయ, జానపద నృత్యాల్లో నైపుణ్యత ప్రదర్శించినందుకుగాను పురస్కారం వరించింది. తిరుపతిలో రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ ప్రిన్సిపాల్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ప్రషీదాను నగర ప్రముఖులు అభినందనలు తెలిపారు.

గ్యాస్ సమాచారం

నరసన్నపేట: స్థానిక హెచ్‌పీ గ్యాస్ వినియోగదారులు ఈనెల 6న బుక్‌చేసిన వారికి, ఈనెల 5న బుక్ చేసిన ఇండియన్ గ్యాస్ వినియోగదారులకు మంగళవారం గ్యాస్ పంపిణీ చేయనున్నారు.

నరసన్నపేటలో సినిమాలు

శ్రీదేవి - నేనే రాజు.. నేనే మంత్రి
రాజేశ్వరి - ఫిదా
శ్రీవెంకటేశ్వర - జయ జానకీ నాయక